www.ninadam.co.in

# నినాదం

నిఖార్శైన జర్నలిజం

గురువారం
11-1-2024
సంపుటి : 20 సంచిక : 123
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## సిఎం రేవంత్‌తో అమెజాన్ ప్రతినిధుల భేటీ



హైదరాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్) :డా.బీఆర్ఎస్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అమెజాన్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఉన్నతా ధికారులు హాజరయ్యారు. ఈ భేటీలో తెలంగాణలో పెట్టుబడులపై అమెజాన్ ప్రతినిధులు సిఎం రేవంత్ రెడ్డికి వివరించారు.

### పెట్టుబడులే లక్ష్యంగా

## దావోస్ పర్యటన

- తెలంగాణకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానం
- తొలిసారి అధికారికంగా రేవంత్ పర్యటన



హైదరాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్) : తెలంగాణలో అధికారం చేపట్టాక పాలనలో దూకుడు మొదలు పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి పారిశ్రామిక విధానంలోనూ కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహం ఉంటుందని ప్రకటించారు. అలాగే పెట్టుబడులపై దృష్టి సారించారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. పారిశ్రామిక, ఐటీ విధానాలపై కసరత్తు చేస్తున్నారు. ➤ 2వ పేజీలో..

### అయోధ్య ప్రతిష్టాపనకు

## మేము రాం

- బిజెపి రాజకీయం చేయడం మాకు ఇష్టం లేదు
- విస్పష్టంగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ



న్యూఢిల్లీ, జనవరి 10 (నినాదం న్యూస్) : అయోధ్యలో రామ మందిర్ ప్రారంభోత్సవానికి దూరంగా ఉండాలని కాంగ్రెస్ నిర్ణయిం చుకుంది. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, అదిర్ రంజన్ చౌదరి హాజరు కావడం లేదని కాంగ్రెస్ ప్రకటించింది. నిర్మాణాలు పూర్తికాకుండానే రాజకీయ లబ్ధి కోసమే రామ్ మందిర్ ప్రారంభిస్తున్నారని విమర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజకీయ లబ్ధి కోసమే కార్యక్రమం నిర్వహిస్తున్నారని ➤ 2వ పేజీలో..



### తెలంగాణలో కొత్త

# విద్యుత్ పాలసీ

- వివిధ రాష్ట్రాల విద్యుత్తు విధానాలపై అధ్యయనం
- పక్కాగా విద్యుత్ సరఫరాకు ప్రణాళికలు
- నిరతంర విద్యుత్... గృహజ్యోతిపై సిఎం రేవంత్ సమిక్ష

**సచివాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో బుధవారం సుదీర్ఘంగా సమిక్షించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, డి.శ్రీధర్ బాబులతో కలిసి నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో విద్యుత్తు వినియోగం, 24 గంటలపాటు నిరంతర విద్యుత్తు సరఫరా, విద్యుత్తు సంస్థల ఉత్పత్తి, కొత్తగా ఉత్పత్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల్లో ఇచ్చిన గృహజ్యోతి పథకానికి 2వందల యూనిట్లను అందించడానికి తీసుకోవాల్సిన చర్యలు వంటివాటిపై సుదీర్ఘంగా చర్చించారు.**

హైదరాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్): తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ తేవాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. విద్యుత్తు రంగ నిపుణులు, వివిధ రాష్ట్రాల విద్యుత్తు విధానాలను సమగ్రంగా అధ్య యనం చేసి, శాసనసభలో చర్చించి తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర విద్యుత్తు విధానాన్ని అమలు చేయాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో బుధవారం సుదీర్ఘంగా సమీక్షించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, డి.శ్రీధర్ బాబులతో కలిసి నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో విద్యుత్తు వినియోగం, 24 గంటలపాటు నిరంతర విద్యుత్తు సరఫరా, విద్యుత్తు సంస్థల ఉత్పత్తి, కొత్తగా ఉత్పత్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల్లో ఇచ్చిన గృహజ్యోతి పథకానికి 2వందల యూనిట్లను అందించడానికి తీసుకోవాల్సిన చర్యలు వంటివాటిపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, వివిధ విద్యుత్ కంపెనీల నుంచి విద్యుత్ కొనుగోళ్లు, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం, డిస్కమ్ల పనితీరు, ఆర్థిక పరిస్థితి పైనా వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2014 నుంచి ఇప్పటిదాకా విద్యుత్ కంపెనీలకు, విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) మధ్య జరిగిన ఒప్పందాలు, ➤ 2వ పేజీలో..

### తృతీయ ఆర్థిక వ్యవస్థగా

# భారత్



### గుజరాత్ అంతర్జాతీయ సదస్సులో మోడీ

గాంధీనగర్:భవిష్యత్తులో ప్రపంచంలోనే తృతీయ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ ఏజెన్సీల అధ్యయనంలో ఈ విషయం వెల్లడైందని తెలిపారు. బుధవారం గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో జరిగిన 'గుజరాత్ అంతర్జాతీయ సదస్సు 2024'లో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జయెద్ అల్ నహ్యాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ➤ మిగతా 2వ పేజీలో..

# లైన్ క్లియర్

- టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల రాజీనామాలు
- ఆమోదించిన గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్




హైదరాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్) : టీఎస్‌పీఎస్సీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల రాజీనామాలకు గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడ్డాక కొన్ని రోజులకు ఛైర్మన్ పదవికి జనార్థన్ రెడ్డి రాజీనామా చేశారు. అనంతరం ఒక్కొక్కరిగా సభ్యుల రాజీనామా చేస్తూ వచ్చారు. తమ రాజీనామా లేఖలను గవర్నర్‌కు పంపించారు. అప్పటి నుంచి ఈ రాజీనామాలు గవర్నర్ వద్దే పెండింగ్ లో ఉన్నాయి. తాజాగా వాటిని గవర్నర్ ఆమోదించారు. దీంతో టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల నియమాకానికి లైన్ క్లియర్ అయింది. కొత్త సభ్యుల నియమాకం తరువాత జాబ్ నోటిఫికేషన్లపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఛైర్మన్, ఐదుగురు సభ్యుల రాజీనామాలను గవర్నర్ తమిళిసై బుధవారం ఆమోదించారు. ➤ 2వ పేజీలో..

### లోటుపాట్లు సవరించుకుంటే

# భవిష్యత్తు బీఆర్ఎస్‌దే

- ఢిల్లీ గుప్పిట నుంచి తెలంగాణను దక్కించుకోవాలి
- కాంగ్రెస్ హామీలను నెరవేర్చడం కష్టమే
- కష్టపడితేనే ఎంపి సీట్లను సాధించుకోగలం
- పార్టీ నిలవాలంటే మనమంతా గట్టిగా పనిచేయాలి
- వరంగల్ సమీక్షలో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్




హైదరాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్) :ఢిల్లీ చేతుల్లోకి వెళ్లిన తెలంగాణను మళ్లీ మన గుప్పిట్లోకి తెచ్చు కోవాల్సి ఉందని, అందుకు పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడమే మార్గమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందుకు మనమంతా కలసికట్టుగా కృషి చేయాల్సి ఉందన్నారు.

## జమిలి ఎన్నికలపై 5వేల సూచనలు

### మాజీ రాష్ట్రపతి కోవింద్ కమిటీకి పలు సలహాలు



న్యూఢిల్లీ, జనవరి 10 (నినాదం న్యూస్) :మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'పై ఏర్పాటైన కమిటీకి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తోంది. ఇప్పటికే 5,000కు పైగా సూచనలు అందాయి. దేశంలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రస్తుతం ఉన్న చట్టపరమైన పరిపాలనా విధానంలో మార్పులు ➤ 2వ పేజీలో..

## ఆధ్యాత్మిక నగరిగా

# అయోధ్య



- దీపావళి వెలుగుల్లా ప్రతిష్టాపన
- భారీగా భద్రతా ఏర్పాట్లు చేపట్టిన పోలీసులు
- ఏటా ప్రతిష్టాపన చేపడతామన్న సిఎం యోగి


**అంతారామమయం.. ఈ జగమంతా రామమయం అన్నట్లుగా అయోధ్య సర్వాంగ సుందరంగా... ఆధ్యాత్మిక నగరంగా రూపుదిద్దుకుంటోంది. ఎక్కడ చూసినా రామాయణం తాండవిస్తోంది. 22న ఆలయ ప్రతిష్టాపనకు చురుకుగా ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయి. అయోధ్యలో అడుగుపెట్టగానే ఆధ్మాత్మిక వాసనలు కనిపిస్తున్నాయి. అయోధ్యలో ఈనెల 22న నూతన రామాలయంలో బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. ఈ నేపధ్యంలో ముున్ముందు అయోధ్యలో అనేక అభివృద్ధి పనులు జరగనున్నాయి.**



అయోధ్య:తాజాగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ విలేకరుల సమక్షంలో అయోధ్యలో అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అయోధ్యలో సెవెన్ స్టార్ హోటల్ నిర్మిస్తామని, దానిలో శాకాహారం అందిస్తామని యూపీ సీఎం యోగి తెలిపారు. అలాగే ప్రతీయేటా అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ ఉత్సవం నిర్వహిస్తామని అన్నారు. ఎప్పుడో పదేళ్ల క్రితమే జరగాల్సిన ఉత్సవం ఇప్పుడు జరుగుతోందని అన్నారు. ఈ నెల 22న అయోధ్యలో జరిగే ఉత్సవం వెలుగుల పండుగ దీపావళిలా ఉంటుందని అన్నారు. అయోధ్యలో హోటళ్ల ఏర్పాటుకు సంబంధించి 25కు పైగా ప్రతిపాదనలు వచ్చాయన్నారు. వాటిలో ఒకటి కేవలం శాకాహారం అందించే సెవెన్ స్టార్ హోటల్ అని తెలిపారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక అధికారులతో చర్చించామని అన్నారు. అయోధ్యకు దేశంలోని నలుమూలల నుంచి రోడ్డు, విమాన, రైలు కనెక్టివిటీ ఏర్పడిందన్నారు. వీధి వ్యాపారుల వ్యాపార నిర్వహణ కు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. అయోధ్యలో గ్రీన్ కారిడార్ నిర్మిస్తామని, రామభక్తులకు ➤ మిగతా 2వ పేజీలో..

## పిసిసి చీఫ్ కోసం జగ్గారెడ్డి యత్నాలు

### ఢిల్లీ పర్యటన అందుకే అన్న అనుమానాలు



హైదరాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్) : ఇప్పటికిప్పుడు తెలంగాణ పిసిసి పదవిని మార్చే యోచన అధిష్టానికి లేదు. ఇక్కడ అధికారంలోకి వచ్చిన తరవాత వస్తున్న పార్లమెంట్ ఎన్నికలు కావడంతో పిసిసి చీఫ్ పదవిని కొత్తవారికి అప్పగించే యోచనలో కాంగ్రెస్ లేదు. అయినా కొందరు పైరవీలు మొదలు పెట్టారు. ఎపిలో మాత్రం అధికారంలోకి వచ్చేందుకు వ్యూహాలు పన్నుతోంది. ఈ క్రమంలో అక్కడ షర్మిలను పిసిసి చీఫ్‌ను చేస్తారని అనుకుంటున్నారు. ➤ మిగతా 2వ పేజీలో..

## రాహుల్ గాంధీకి మణిపూర్ ప్రభుత్వం షాక్

### న్యాయ యాత్రకు అనుమతి ఇవ్వలేమని వెల్లడి



న్యూఢిల్లీ, జనవరి 10 (నినాదం న్యూస్) :మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో జనవరి14 నుంచి ప్రారంభమయ్యే భారత్ జోడో న్యాయ్ యాత్రపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఉన్నాయని, యాత్రకు అనుమతి ఇవ్వలేమని మణిపూర్ ప్రభుత్వం స్పష్టం చేసింది. మణిపూర్ సర్కార్ నిర్ణయంపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. అయితే షెడ్యూల్ ప్రకారమే రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ➤ మిగతా 2వ పేజీలో..

# జగన్ చెప్పేవన్నీ అసత్యాలే



- అన్ని రంగాలను రివర్స్‌లో పెట్టిన జగన్
- సంక్రాంతి కూడా జరుపుకోలేని దుస్థితిలో జనం
- మద్యపాన నిషేధం పేరుతో దోపిడీకి తెర
- జగన్ అప్పల అప్పారావు..ఆయన సినిమా అయిపోయింది
- బొబ్బిలి రా కదలిరా సభలో టిడిపి అధినేత చంద్రబాబు

బొబ్బిలి, జనవరి 10 (నినాదం న్యూస్) : రాష్ట్రంలో అన్ని రంగాలను సీఎం జగన్ రివర్స్ గేర్‌లో పెట్టారని.. ఆయన మాత్రం దేశంలోనే అత్యంత ధనవంతుడిగా ఎదిగారని తెదేపా అధినేత చంద్ర బాబు దుయ్యబట్టారు. వైకాపా ప్రభుత్వ పాలనలో పేదలు సంక్రాంతి పండగను కూడా చేసుకోలేని పరిస్థితి తలెత్తిందని విమర్శించారు. తెదేపా అధికారంలో ఉన్నప్పుడు పండగ సమయంలో ఉచితంగా సరకులిచ్చామని గుర్తు చేశారు. తమ హయాంలో పేదల కోసం అన్న క్యాంటీన్‌లను తీసుకొచ్చి రూ.5కే పేదల కడుపు నింపామని చెప్పారు. ➤ మిగతా 2వ పేజీలో..

# లోటుపాట్లు సవరించుకుంటే భవిష్యత్తు బీఆర్ఎస్‌దే

కొన్ని తప్పిదాల వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో మనం ఓటమి పాలయ్యాం. ఇప్పుడు ఢిల్లీ చేతుల్లోకి తెలంగాణ వెళ్ళింది. మన తెలంగాణ మన చేతుల్లోకి తెచ్చుకునే సమయం ఆసన్నమైంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోండి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. తెలంగాణ గళం, బలం ఢిల్లీలో వినిపించాలంటే మనం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఉందని కెటిఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశం 8వ రోజు తిరిగి ప్రారంభమైంది. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీటీసీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, కడియం శ్రీహరి,పోచారం శ్రీనివాస రెడ్డి, మధు సుధనాచారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, పొన్నాల లక్ష్మయ్య, రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.సమావేశానికి లేటుగా మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ వచ్చారు. ఈ క్రమంలోనే వినయ్ భాస్కర్‌కు కేటీఆర్ చురకలు అంటించారు. అసెంబ్లీకీ లేటే, మీటింగ్‌కు లేటేనా అని ప్రశ్నించారు. ఇక ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ..రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాలు నిర్వహిస్తున్నాము. తల్లడిల్లి ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్ల పాటు చల్లగా కాపాడుకున్నాం. ఇప్పుడు మళ్లీ మనం పట్టు సాధిస్తేనే మనగలుగుతామని అన్నారు. స్వల్పకాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆ పార్టీ గత చరిత్రను పరిశీలిస్తే అర్థమయ్యేది అదేనని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి గల కారణాలను లోతుగా విశ్లేషించారు. లోటుపాట్లు సవరించుకుంటే భవిష్యత్తు అంతా బీఆర్ఎస్‌దేనని చెప్పారు. వాగ్దానాలను నిలుపుకునే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు ఉండదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నెలదాటింది. అధికారంలోకి వచ్చిన తెల్లారినుంచే హామీలను అమలు చేస్తామని ప్రకటించిన ఆ పార్టీ.. ఇప్పుడు ఉద్దేశపూర్వకంగా కాలాయపన చేస్తున్నది. కాంగ్రెస్ నెల రోజుల పాలనా పోకడలే అందుకు సాక్ష్యం. ప్రభుత్వ తీరుతో ప్రజల్లో అప్పుడే అసహనం ప్రారంభమైంది. హామీల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ మీద ఒత్తిడి తెస్తూ రాష్ట్ర ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది. ఆ దిశగా బీఆర్ఎస్ శ్రేణులు కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉంటేనే మరింత పోరాట పటిమ చూపగలమని కేటీఆర్ అన్నారు. ఉద్యమంలో గట్టిగా పోరాడిన చరిత్రను గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధికారంలో ఉండటం కన్నా ప్రతిపక్షంలో ఉండటమే కాంగ్రెస్ పార్టీకి ప్రమాదకరమని చెప్పారు. రెండుమూడు నెలలకోసారి అన్ని స్థాయిల కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు రాజకీయ అస్థిత్వంగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను గెలిపించిందని కేటీఆర్ పేర్కొన్నారు. పదేండ్ల అనతికాలం లోనే తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. 'తెలంగాణ గళం బీఆర్ఎస్. తెలంగాణ బలమూ బీఆర్ఎస్సే. బీఆర్ఎస్ వేయబోయే ప్రతి అడుగులో కేసీఆర్ దళంగా ఐకమత్యంగా ముందుకు సాగుదాం. తెలంగాణ సాధించిన ఘనతకు, వెలుగొందుతున్న ప్రభకు ఏమాత్రం భంగం కలిగించకుండా చూసుకోవాల్సిన బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులపై ఉన్నది. ఉద్యమ స్ఫూర్తిని, నిన్నటిదాకా సాధించిన ప్రగతిని తిరిగి నిలబెట్టుకుందాం. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందాం' అని పిలుపునిచ్చారు.

# లైన్ క్లియర్

గత సంవత్సరం డిసెంబర్‌లో టీఎస్‌పీఎస్ చైర్మన్ బి.జనార్ధన్‌రెడ్డి రాజీనామా చేశారు. కాగా, టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల రాజీనామాలను వెంటనే ఆమోదించాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. ఆ మేరకు గవర్నర్ తమిళిసైకి ఆయన లేఖ రాశారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల రాజీనామాలు చేసి నెల రోజులు గడుస్తున్నా.. గవర్నర్ వాటిని ఇంత వరకు ఆమోదించడం లేదని అన్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ లేకపోవడంతో ఉద్యోగాల భర్తీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపో తున్నామని లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గవర్నర్ బుధవారం టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల రాజీనామాలకు ఆమోదం తెలిపింది.

## పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ పర్యటన

పెట్టుబడులను ఆకర్షించే క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి... దావోస్ పర్యటనకు వెళ్తున్నారు. దావోస్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరుకానున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ కూడా సిఎంవో విడుదల చేసింది. ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఆయన పర్యటిస్తారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సుకు ఆయన హాజరుకానున్నారు. దావోస్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు ప్రముఖ గ్లోబల్ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో రేవంత్ సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే అవకాశాలు, ప్రయోజనాల గురించి వారికి వివరించ నున్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. దావోస్‌లో ప్రతి ఏడాది ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుంది. వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు, మల్టీ నేషనల్ కంపెనీల అధినేతలు, పెట్టుబడిదారులు హాజరవుతుంటారు. భారత్ నుంచి ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్ర, కుమార మంగళం బిర్లా, గౌతమ్ అదాని.. వంటి పారిశ్రామికవేత్తలు ఈ సదస్సుకు క్రమం తప్పకుండా హాజరవుతుంటారు. కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ సదస్సులో పాల్గొంటుంటారు. తమ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకుని రావడానికి ప్రయత్నాలు సాగిస్తుంటారు. ఈ ఏడాది తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో దావోస్‌లో జరగనున్న సదస్సుకు రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. దావోస్ పర్యటనకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెళ్లనున్నారు. వాళ్లతోపాటు ముఖ్యమంత్రి కార్యదర్శి వి.శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, పెట్టుబడుల వ్యవహారాల విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, మీడియా ప్రతినిధి కర్రి శ్రీరామ్, ముఖ్య భద్రతాధికారి తస్ఫీర్ ఇక్బాల్, ఉదయ సింహ, గుమ్మి చక్రవర్తి వెళుతున్నారు. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే చర్చల్లో తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడంపై అంతర్జాతీయ వ్యాపార సంస్థల ప్రతినిధులతో మాట్లాడనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. గత ఏడాది జనవరి మూడో వారంలో చివరి డబ్ల్యూఈఎఫ్ పర్యటన జరగగా... అప్పటి ఐటీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలోని బృందం హాజరైంది. ఆ సమయంలో..కేటీఆర్ సుమారు రూ.21వేల కోట్ల పెట్టుబడులను పొందినట్లు సమాచారం. ఈ ఏడాది తెలంగాణలో విదేశీ కంపెనీలు పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేసేందుకు రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం చర్చలు జరపనుంది. విదేశీ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, సౌకర్యాలను ఈ బృందం వివిధ కంపెనీల ప్రతినిధులకు వివరించనుంది. ఐటీ, ఫార్మా, బయో, ఏరోస్పేస్, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్ రంగాల్లో అవలంబిస్తున్న విధానాలు, విదేశీ పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యత వంటి అంశాల గురించి వివరించనున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

# అయోధ్య ప్రతిష్టాపనకు మేము రాం

ధ్వజమెత్తారు. కోట్లాది మంది సెంటిమెంట్‌ను తాము గౌరవిస్తాం.. అయోధ్యపై రాజకీయాన్ని మాత్రమే తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రాముడిని దేశంలో లక్షలాది మంది పూజిస్తారు. కానీ మతం అనేది వ్యక్తిగత విషయం. కానీ ఆర్ఎస్ఎస్ , బీజేపీ చాలాకాలంగా అయోధ్యలోని ఆలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా తయారు చేశారని ఆరోపించారు. అసంపూర్తిగా నిర్మించిన అయోధ్యను బీజేపీ,ఆర్ఎస్ఎస్ ప్రారంభించడం ఎన్నికల లబ్ధికోసమే ముందు ప్రారంభిస్తున్నారని స్పష్టమవుతోంది. అయితే తాము 2019 సుప్రీంకోర్టుకు కట్టుబడి ఉంటామని కాంగ్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది. జనవరి 22న ప్రారంభం కానున్న అయోధ్య రామ మందిర్ ప్రారంభానికి హాజరుకావాల్సిందిగా మల్లికార్జున ఖర్గే, సోనియ గాంధీ, అధిర్ రంజన్ చౌదరికి ఆహ్వానం అందింది. ఈ క్రమంలో హాజరుకావడం లేదని ప్రకటించింది. అది భాజపా, ఆర్ఎస్ఎస్‌కు చెందిన పొలిటికల్ ప్రాజెక్ట్ అని వ్యాఖ్యానించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, సీనియర్ నేత అధీర్ రంజన్ చౌధరికి ఆహ్వానం అందిన సంగతి తెలిసిందే. ఈ ఆహ్వానాన్ని వారు తిరస్కరించారని కాంగ్రెస్ తెలిపింది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఈవెంట్ అని, ఇది ముమ్మాటికి ఎన్నికల మైలేజీ కోసం చేపట్టిన స్టంట్ అని విమర్శించింది. దీనిపై పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలోని లక్షలాది మంది రాముని ఆరాధిస్తారని, మతం అనేది వ్యక్తిగత అంశమని ఆయన పేర్కొన్నారు. అయితే చిరకాలంగా అయోధ్యలోని రామాలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా బీజేపీ మార్చిందని ఆరోపించారు. అసంపూర్తిగా ఉన్న రామాలయ ప్రారంభోత్సవాన్ని ఎన్నికల ప్రయోజనాల కోసమే బీజేపీ, ఆర్ఎస్ఎస్ తెరపైకి తెచ్చిందన్నారు. 2019 సుప్రీంకోర్టు తీర్పును, రాముని ఆరాధించే కోట్లాది మంది భక్తుల మనోభావాలను కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అయితే ఇది స్పష్టంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యక్రమంగా మార్చినందున మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, అధీర్ రంజన్ చౌదరి మర్యాద పూర్వకంగా ఆహ్వానాన్ని తిరస్కరిస్తున్నట్టు జైరామ్ రమేష్ ఆ ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉండగా.. 2024 జనవరి 22న జరిగే ప్రారంభోత్సవం కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రాముడి విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా గర్భగుడిలోకి తీసుకురానున్నారు. కాశీకి చెందిన పండిట్ లక్ష్మీకాంత్ దీక్షిత్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఇక ప్రారంభోత్సవానికి తాము దూరంగా ఉంటామని సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ వెల్లడించిన నిర్ణయం.. భాజపా, హస్తం పార్టీ మధ్య మాటల యుద్ధానికి దారితీయనుందనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరోపక్క విపక్ష 'ఇండియా' కూటమిలోని తృణమూల్ కాంగ్రెస్ కూడా తాము హాజరుకావడం లేదని చెప్పింది. ఇవన్నీ భాజపాకు సానుకూలంగా మారనున్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# పిసిసి చీఫ్ కోసం జగ్గారెడ్డి యత్నాలు

అక్కడ ప్రస్తుతు పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజును మార్చడం ఖాయంగ కనిపిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఢిల్లీ టూర్ ఆసక్తి కలిగిస్తోంది. ఆయన ఎప్పటినుంచో పిసిసి చీఫ్ పదవిపై కన్నేశారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి నెలరోజులు గడిచాయి. పాలనపరంగా అన్ని విభాగాలపై క్రమంగా పట్టు సాధిస్తున్నారు. సీఎం పదవీతోపాటు టీపీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి ఉన్నారు. 2, 3 నెలల్లో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఆ లోపు టీ పీసీసీ చీఫ్‌ను నియమించాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తుందని విశ్వసనీయ సమాచారం. టీపీసీసీ చీఫ్ పోస్ట్ కోసం సీనియర్ నేతలు లాబీయింగ్ చేస్తున్నారు. టీ పీసీసీ చీఫ్ పోస్ట్ రేసులో ముందు వరసలో జగ్గారెడ్డి ఉన్నారు. ప్రస్తుతం ఆయన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవీలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ సీటు సంగారెడ్డి నుంచి ఓడిపోయారు. లేదంటే మంత్రి పదవీ వరించేదని అతని సన్నిహితులు చెబుతుంటారు. పీసీసీ అధ్యక్ష పదవీ కోసం జగ్గారెడ్డి ఢిల్లీ వెళ్లి లాబీయింగ్ చేస్తున్నారు. అధ్యక్ష పదవీ కావాలని అడుగుతున్నారు. పదవీ ఇచ్చేందుకు వెనకాడితే తనకు ఎమ్మెల్సీ పదవీ ఇవ్వాలని జగ్గారెడ్డి అడిగే అవకాశం ఉంది. ఎమ్మెల్సీ అయిన తర్వాత మంత్రి అవడం ఈజీ అనే సంగతి తెలిసిందే. రేవంత్ ప్రభుత్వంలో మరో ఏడు మంత్రి పదవులకు ఛాన్స్ ఉంది. అందులో ఒక పోస్ట్‌పై జగ్గారెడ్డి కన్నేసినట్టు తెలుస్తోంది. మెదక్ లోక్ సభ నుంచి కూతురు జయారెడ్డి లేదంటే సతీమణి నిర్మలకు సీటు ఇవ్వాలని కోరుతున్నారని తెలిసింది.

జగ్గారెడ్డి తర్వాత రేసులో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉంటారు. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోవడంతో మంత్రి పదవీ మిస్సయ్యింది. తప్పకుండా బెర్త్ దక్కేదని విశ్లేషకులు చెబుతున్నారు. ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ మంత్రిగా సీఎం రేవంత్ అవకాశం ఇవ్వలేదు. మంత్రివర్గ విస్తరణలో తీసుకుంటారనే గ్యారంటీ లేదు. టీ పీసీసీ చీఫ్ పదవీ వైపు జీవన్ రెడ్డి చూస్తున్నారు. వీరిద్దరితోపాటు గడ్డం వివేకానంద, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్లు కూడా టీ పీసీసీ చీఫ్ పోస్ట్ కోసం వినిపిస్తున్నాయి.

# జగన్ చెప్పేవన్నీ అసత్యాలే

విజయనగరం జిల్లా బొబ్బిలిలో నిర్వహించిన 'రా.. కదలి రా' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పేదల బలహీనతను ఆసరా చేసుకుని వైకాపా ప్రభుత్వం దోచుకుంటోంది. అధికారంలోకి రాగానే మద్యపాన నిషేధమని జగన్ చెప్పారు. నిషేధం చేయకపోతే ఓట్లు అడగనన్నారు. ఇవాళ అనేక రకాల మద్యం తీసుకొచ్చి పేదలను దోచుకుంటున్నారు. జగన్ అప్పుల పాపారావు.. విపరీతంగా అప్పులు చేశారు. రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారు. పిల్లలకు దాన్ని అలవాటు చేశారు. గంజాయి నిర్మూలనపై ఒక్క రోజైనా సీఎం సమీక్ష నిర్వహించారా అని నిలదీసారు. వైకాపా అధికారంలోకి వచ్చాక 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఇప్పుడు కరెంటు రాదు.. ధరలు మాత్రం పెరుగుతూనే ఉంటాయి. తెదేపా తప్పకుండా అధికారంలోకి వస్తుంది.. ఛార్జీలు తగ్గిస్తాం. సౌర, పవన విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకొస్తాం. వినూత్న ఆలోచనలు, పద్ధతులతో ఖర్చులు తగ్గించే ప్రయత్నం చేస్తాం. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా యువతను మోసం చేశారు. తెదేపా అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇస్తాం. నిరుద్యోగులకు రూ.3వేల భృతి చెల్లిస్తాం. జగన్ చెప్పేవన్నీ అసత్యాలే. అధికారంలోకి వచ్చాక పింఛన్ రూ.3వేల ఇస్తామని.. జగన్ మాట తప్పారు. 2019లో తెదేపా అధికారంలోకి వచ్చి ఉంటే మొదటి నుంచే రూ.3వేలు ఇచ్చేవాళ్లం. వైకాపాకు ఓటేస్తే మళ్లీ అందరినీ బానిసలుగా మారుస్తారని చంద్రబాబు ప్రజలను హెచ్చరించారు. రా.. కదలిరా నినాదం ఐదు కోట్ల మంది ఆంధ్రుల కోసం అని చెప్పారు. తెలుగు ప్రజలు ఐటీలో తలెత్తుకొని తిరిగేలా చేసిన ఘనత టీడీపీది అని అన్నారు. తనకు కష్టం వస్తే 90 దేశాలు స్పందించాయన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రమంతా అన్నా క్యాంటిన్లు పునః ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన చెత్త ప్రభుత్వం వైసీపీ అంటూ మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ ఛార్జీలు పెరగవన్నారు. జగన్ అంటే అప్పుల అప్పారావంటూ వ్యాఖ్యలు చేశారు. గంజాయి అమ్మేస్తున్నారని, మట్టి మింగేస్తున్నారని మండిపడ్డారు. జగన్‌కు పోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. పరిశ్రమలు పెడతామనే వారి నుంచి వైసీపీ నేతలు వాటాలడగటంతో పారిశ్రామిక వేత్తలు పారిపోయారన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేని ఏ చట్టాన్నైనా ఆమోదించ మన్నారు. వైసీపీ ఓడిపోతే రాష్ట్రం గెలుస్తుందన్నారు. అందితే జుత్తు, అందకపోతే కాలు పట్టుకునే సిద్ధాంతం జగన్ ది అంటూ విరుచుకుపడ్డారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే దెబ్బకి సాక్షి విలేకరి ఆత్మహత్య చేసుకుంటే కేసు కూడా పెట్టలేదు సైకో అంటూ విరుచుకుపడ్డారు. తాను వచ్చిన తరువాతే రోడ్లకు మహర్ధశ వస్తుందని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## అత్యంత వేగవంతంగా విస్తరిస్తున్న సంస్థ 'సెల్ బే'

**హైదరాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్) :** తెలంగాణలో అత్యంత వేగవంతంగా విస్తరిస్తున్న సంస్థ 'సెల్ బే' ఈతమ గచ్చిబౌలి షో రూమ్ లో షావోమీ బ్రాండ్ సరికొత్త 5జీ హ్యాండ్ సెట్ 'రెడ్ మీ నోట్' 13 5జీ సీరీస్‌ను టాలీవుడ్ నటి హిమజ చేతులమీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి హిమజ మాట్లాడుతూ (తెలంగాణ లో మొబైల్ ఫోన్ కొనుగోలుకు అత్యంత నమ్మకమైన సంస్థ 'సెల్ బే' అని, వారి షోరూమ్ లో 'రెడ్ మీ నోట్ 13 5జీ' సీరిస్ మొబైల్ ఫోన్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఉత్తమమైన ప్రొడక్ట్ లను మరియు సర్వీస్ లను అందిస్తున్న 'సెల్ బే' యాజమాన్యానికి శుభాకాంక్షలు , అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 'సెల్ బే' వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ ఐన సోమా నాగరాజు మాట్లాడుతూ , తమ సంస్థ ఎల్లప్పుడూ తమ కస్టమర్స్ కు సరికొత్త ప్రొడక్ట్స్ ను అందిస్తుందని అందులో భాగంగా రెడ్ మి నోట్ 13 5జీ సీరీస్ లాంచ్ చేశామన్నారు . తమ కస్టమర్స్ అందరికి అడ్వాన్స్‌గా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ చేశారు. కార్యక్రమం లో పాల్గొన్న షావోమీ ఇండియా జోనల్ హెడ్ (ఎంపీ అండ్ తెలంగాణ) సయ్యద్ అన్వర్, నేషనల్ రిటైల్ మార్కెటింగ్ మేనేజర్, మొహమ్మద్ ఇఫ్తెకార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సెల్ బే డైరెక్టర్ స్ట్రాటజీ అండ్ ప్లానింగ్, సుహాస్ నల్లచెరు మాట్లాడుతూ, రెడ్ మి నోట్ 13 5జి సీరీస్ అత్యుత్తమమైన ఫీచర్స్ కలిగి అందుబాటు ధరల్లో లభిస్తుందన్నారు. వరల్డ్ ఫస్ట్ మీడియా డెమ్సెష్టీ 7200 –అల్ట్రా 5జి ప్రాసెసర్, అల్ట్రా హై రెసుల్యూషన్ 200 మెగాపిక్సెల్ మెయిన్ కెమేరా మరియు 5000ఎంఎహెచ్ బాటరీ కలిగి, కేవలం రు. 29,999/–




(8o256) మరియు రు. 31,999/– (12o256) మరియు రు. 33999/– (12o512) ధరలలో ఫైనాన్స్ ఆప్షన్స్‌తో కూడా ఉన్నాయని చెప్పారు. మార్కెటింగ్ డైరెక్టర్ సుదీప్ నల్లచెరు మాట్లాడుతూ నిరంతరం మారుతున్న కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా తమ మార్కెటింగ్ స్ట్రాటజీ లను మలుచుకుంటూ వారికి సరికొత్త షాపింగ్ అనుభూతులు అందిస్తున్నామన్నారు. రెడ్ మీ నోట్13 5జీ సీరీస్ హ్యాండ్ సెట్ తమ సెల్ బే అన్ని స్టోర్ లలో లభిస్తుందని,ఈ సరికొత్త ఫోన్ వేగన్ లెదర్ కవర్ తో పాటు ఐపీ68 ప్రొటెక్షన్ ఉన్నాయని చెప్పారు, తమ వినియోగదారులందరు దగ్గర్లోని తమ సెల్ బే స్టోర్ కు విచ్చేసి ఈ హ్యాండ్సెట్‌ను కొనుగోలు చేసుకొని అద్భుతమైన ఆఫర్లు సొంతం చేసుకోవాలని అని కోరారు. ఈ కార్యక్రమం లో సెల్ బే సిబ్బంది పాల్గొన్నారు. ఈ లాంచ్‌ను విజయవంతం చేసినందుకు ఎం. డీ. సోమా నాగరాజు తమ కస్టమర్‌లకు, మీడియా మిత్రులకు, సిబ్బంది కి కృత జ్ఞతలు తెలిపారు.

# తృతీయ ఆర్థిక వ్యవస్థగా భారత్

ఆయన రాక భారత్–యూఏఈ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోదీ అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో స్థిరత్వానికి మూల స్తంభంగా, విశ్వమిత్రగా, సమస్యలకు పరిష్కారాలు కనుగొనగలిగే సాంకేతిక కేంద్రంగా, ప్రతిభావంతులైన యువత కలిగిన శక్తివంతమైన కేంద్రంగా భారత్‌ను అంతర్జాతీయ సమాజం చూస్తోంది. ఉమ్మడి లక్ష్యాలను నిర్దేశిరచుకుని వాటిని సాధించగలమనే భావనను ప్రపంచ దేశాలకు భారత్ కలిగించిందని అన్నారు. ఇటీవలే భారత్ 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను చేసుకుంది. రాబోయే 25 ఏళ్లు భారత్‌కు అమృత కాలం. ఈ 25 ఏళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రపంచంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందనేందుకు నాది భరోసా అని ప్రధాని మోదీ తెలిపారు. భారత చరిత్రలో నరేంద్ర మోదీ అత్యంత విజయవంతమైన ప్రధాని అని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ అన్నారు. గుజరాత్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రధాని నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు. 'భారతీయులు ఎక్కువగా 'మోదీ హైతో ముమ్‌కిన్ హై'అని ఎందుకు అంటున్నారని విదేశాల్లోని మిత్రులు నన్ను అడుగుతారు. దానికి నేను చెప్పే సమాధానం.. భారత ప్రధాని తన సంకల్పంతో సవాళ్లను అధిగమించి అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేశారు. అందుకే భారతీయులు మోదీ హైతో ముమ్‌కిన్ హై అంటారని చెప్పానని తెలిపారు.

# ఆధ్యాత్మిక నగరిగా అయోధ్య

అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గత రామనవమికి ఐదు లక్షల మంది భక్తులు అయోధ్య కు వస్తారని అంచనా వేయగా, ఆ సంఖ్య 35 లక్షలు దాటిందని ముఖ్యమంత్రి తెలిపారు. అయోధ్యకు వచ్చే రామ భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ క్రమంలో ఈ నెల 22న జరగనున్న అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా.. అయోధ్య విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం భారీగా భద్రత పెంచింది. 150 మందికి పైగా సిబ్బందిని సీఐఎస్ఎఫ్ యాంటీ టెర్రరిస్ట్ కవర్‌ను మంజూరు చేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీంతో మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలో 68 వ విమానాశ్రయ టెర్మినల్‌గా మారింది. 2023 డిసెంబర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన అయోధ్య విమానాశ్రయా నికి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) భద్రత అందించనుంది. ప్రయాణికులు రాకపోకలు సాగించే ఎయిర్ గేట్‌వే సదుపాయానికి ముప్పు ఉన్న నేపథ్యంలో ఎయిర్ పోర్టుకు భద్రత కల్పిస్తున్నట్లు సీఐఎస్ఎఫ్ వెల్లడించింది. ప్రారంభోత్సవం సందర్భంగా దేశ విదేశాల నుంచి పలువురు రానున్నందున అయోధ్యలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎయిర్ పోర్టు కు సెక్యూరిటీ కల్పించినట్లు అధికారులు వెల్లడించారు. అవసరమైతే ఈ సంఖ్యను మరింత పెంచుతామన్నారు. మొదటి దశలో, విమానాశ్రయం 65,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంటుంది. గంటకు రెండు నుంచి మూడు విమానాలు రాకపోకలు సాగించేలా నిర్మించారు. బోయింగ్ 737, ఎయిర్‌బస్ 319, 320 ఈ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యేలా ఏర్పాట్లు చేశారు. రెండో దశలో రన్‌వే పొడవు 2,200 మీటర్ల నుంచి 3,700 మీటర్లకు పెరుగుతుంది. తద్వారా బోయింగ్ 787, బోయింగ్ 777 వంటి అంతర్జాతీయ విమానాలు అయోధ్యలో ల్యాండ్ అవుతాయి. 50,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఎయిర్ పోర్టు విస్తరించి ఉంటుంది.

# జమిలి ఎన్నికలపై 5వేల సూచనలు

చేసేందుకు ఈ ఉన్నత స్థాయి కమిటీ గత వారం ప్రజల నుంచి సూచనలు కోరింది. ఇప్పటివరకు 5,000కు పైగా ఇమెయిల్‌లు వచ్చాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. జనవరి 15 వరకు అందిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని ఉన్నత స్థాయి కమిటీ బహిరంగ నోటీసులో తెలిపింది. గతేడాది సెప్టెంబర్‌లో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి రెండు సమావేశాలు జరిగాయి. ఈ కమిటీ ఇటీవల రాజకీయ పార్టీలకు లేఖలు రాసి 'పరస్పరం అంగీకరించిన తేదీ'లో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనపై వారి అభిప్రాయాలను కూడా కోరింది. తర్వాత పార్టీలకు రిమైండర్ పంపింది. ఆరు జాతీయ పార్టీలు, 33 రాష్ట్ర స్థాయి పార్టీలు, ఏడు నమోదైన గుర్తింపు లేని పార్టీలకు లేఖలు పంపారు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడంపై లా కమిషన్ అభిప్రాయాలను కూడా కమిటీ స్వీకరించింది. నిబంధనల ప్రకారం రాజ్యాంగం, ఇతర చట్టబద్ధంగా ఉన్న అంశాలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల సభలు రాష్ట్ర అసెంబ్లీలు, మునిసిపాలిటీలు, పంచా యతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం కోసం ఈ కమిటీపరిశీలించి సిఫార్సులు చేస్తుంది.

# రాహుల్ గాంధీకి మణిపూర్ ప్రభుత్వం షాక్

ఇప్పటికే యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇంఫాల్ లోని మరో ప్రాంతం నుంచి యాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు. భారత్ జోడో యాత్ర విజయవంతం కావడంతో మణిపూర్‌లో ప్రారంభమై ముంబైలో ముగియనున్న 'భారత్ జోడో న్యాయ యాత్ర' చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అయితే ఈ యాత్ర ప్రారంభం కాకముందే కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వాస్తవానికి, యాత్ర ఎక్కడ నుండి ప్రారంభించాలో మణిపూర్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడానికి నిరాకరించింది. ఈ యాత్ర జనవరి 14 నుంచి ప్రారంభం కానుంది. కానీ ఇప్పటికీ అనుమతి లేకపోవడంతో ప్రయాణం ప్రమాదంలో పడింది. మణిపూర్ ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందించారు. ఇది రాజకీయ ప్రయత్నం కాదని, యాత్రను రాజకీయం చేయవద్దని ఆయన అన్నారు. మణిపూర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కె మేఘచంద్ర, పార్టీ నేతల బృందంతో కలిసి బుధవారం ఉదయం ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్‌ను కలిశారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని సాకుగా చూపుతూ భేటీ సందర్భంగా సీఎం అనుమతి నిరాకరించారని అన్నారు. ఇదిలావుంటే మణిపూర్ నుంచి ముంబై వరకు 6,500 కిలోమీటర్ల మేర సాగే ఈ చారిత్రాత్మక యాత్ర యువత, మహిళలు, రైతులు, పేదలకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో మణిపూర్‌లోని ఇంఫాల్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర దేశంలోని 15 రాష్ట్రాల గుండా ముంబయిలో ముగుస్తుంది. ఇప్పుడు ఈ యాత్ర మార్గంలో అరుణాచల్ ప్రదేశ్ కూడా చేర్చారు.

# తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ




ఆ ఒప్పందాల్లోని అంశాలు, విద్యుత్తుకు చెల్లించిన ధరలు వంటివాటిపై సమగ్రంగా అధ్యయనం చేసి, పూర్తి వివరాలను అందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్థిక సంవత్సరాల వారీగా జరిగిన ఒప్పందాలను, వాటిలోని అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కువ ధర చెల్లించే విధంగా జరిగిన ఒప్పందాలకు కారణాలేమిటో కూడా నివేదించాలని ఆదేశించారు. బహిరంగ మార్కెట్లో ఎక్కడ తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుందో, ఆ కంపెనీల నుంచే విద్యుత్ కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటిదాకా సరైన విద్యుత్ పాలసీని రూపొందిం చడకపోవడంతో వివిధరకాల ఇబ్బందులు, సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విద్యుత్తు విధానాలను అధ్యయనం చేయాలని, ఆ రాష్ట్రాల్లోని విద్యుత్తు పరిస్థితులు, మెరుగైన విధానం ఏ రాష్ట్రంలో ఉందో అధ్యయనం చేసి, నివేదికలను ఇవ్వాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని రాష్ట్రాలకంటే మెరుగైన విద్యుత్తు విధానాన్ని తెలంగాణలో అమలు చేయడానికి నిపుణులతో చర్చించి, అసెంబ్లీలోనూ అన్ని రాజకీయపార్టీల ప్రజా ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించి, సరికొత్త విద్యుత్ పాలసీని తీసుకు వస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరాలని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలలో ఒకటైన గృహజ్యోతి పథకం ద్వారా ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ పరంగా విద్యుత్తు ఉత్పత్తిని పెంచడానికి, మరిన్ని విద్యుత్ సంస్థలను ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ దుర్వినియోగాన్ని అరికట్టాలని, నాణ్యతను పెంచాలని సూచించారు. విద్యుత్తును నిరంతరం సరఫరా చేయడంలో ఎలాంటి అవాంతరాలు రాకుండా పటిష్టంగా, ముందస్తు చర్యలను చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 10(నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలంలో మల్లెమడుగు, ఏదులాపురం, కొండాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజలకు చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాపాలన కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకున్నాం న్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ఇచ్చామని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీ లు అమలుచేసామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజల దగ్గరకు వచ్చి వారి కష్టాలు తెలుసుకున్నారన్నారు. హామీల అమలుకు కార్యాచరణకు అధికార యంత్రాంగం ప్రజల గుమ్మం వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరించార న్నారు. దరఖాస్తుల్లో ఇచ్చిన ప్రజల కోరికలను పేదవారిలో అతి పేదవారి నుంచి మొదలుకుని అర్హులైన వారందరికీ అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను చూపి, ఇచ్చిన హామీల నుండి తప్పించుకునే ప్రభుత్వం కాదు ఇందిరమ్మ ప్రభుత్వమని అన్నారు. ఎన్ని అవాంతరాలు, కష్టాలు ఎదురైన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తీర్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 56 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో భవనానికి రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టామన్నారు. పేద ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, వైద్యాధికారులు డా. సైదులు, డా. శ్రీదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్పొరేషన్‌లో డిజిల్ కుంభకోణంపై విచారణ జరిపించాలి

- బాధ్యులైన ప్రజాప్రతినిధులు,
- అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు డిమాండ్



**కరీంనగర్, జనవరి 10 (నినాదం న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ డిజిల్ వినియోగంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్నిబుధవారం కోరారు.నగరపాలక సంస్థలో అవినీతి రాజ్యమేలుతుందని వాడకంలో లేని వాహనాలకు సైతం డీజిల్ బిల్లులను పెట్టడం ఆ బిల్లులను పరిశీలించే ఆడిట్ అధికారి మౌనంగా ఉండడం చూస్తుంటే పలు అనుమానాలు వస్తున్నాయని దీంట్లో ఆడిట్ అధికారి పాత్ర కూడా ఉందా? అనే ప్రశ్న వస్తుందని ఆరోపించారు.నగరపాలక సంస్థలో ప్రజా ప్రతినిధులు,అదికారులు కుమ్మక్కై కోట్ల రూపాయలు దండుకుంటున్నారని దండించే వారే దండుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇంత జరుగుతున్న మేయర్, డిప్యూటీ మేయర్ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. దీంట్లో ఇంత అవినీతి జరుగుతున్న వారు ప్రశ్నించకపోవడం చూస్తుంటే వారి భాగస్వామ్యం కూడా ఉందా అనేప్రశ్న తలెత్తుతుందన్నారు.నగర పాలక సంస్థలో ఉన్న వాహనాలు ఎన్ని అవి కాకుండా వాటికి ప్రతిరోజు వినియోగించే డీజిల్ ఎంత అనేది అంచనా లేకుండానే ప్రజాధనం అంతా కొంతమంది జేబుల్లోకి పోతుందని దీనిపై కనీసమైన జవాబు ఎవరి దగ్గర లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.డీజిల్ పోసిన పెట్రోల్ బంక్ యజమాన్యానికి చెక్కు జారీ చేయడం చూస్తుంటే పాలకులు అధికారులు అక్రమాలు ఎంత జరుగుతున్నాయో అవుతుందని పేర్కొన్నారు.వాడని వాహనాలకు సైతం డీజిల్ వినియోగిస్తున్నట్లు బిల్లులు వారి డొల్లతనానికి నిదర్శనం అన్నారు. అసలు నడుస్తున్న వాహనాలు ఎన్ని అద్దే వాహనాలు ఎన్ని వాటిలో నడవకుండా పనిచేయని వాహనాలకు కూడా బిల్లులు ఎలా తీసుకుంటున్నారని విషయం బయటికి తెలవకుండా లో లోపట ప్రజాప్రతినిధులు అధికారులు కోట్ల రూపాయల ప్రజల సొమ్మును సర్వ నాశనం చేశారని ఆక్రోషం వ్యక్తం చేశారు.ఇంత అవినీతి జరుగుతున్న ఏ సమావేశంలో కూడా ఈ అంశాన్ని మాట్లాడేందుకు ఏ యొక్క ప్రజాప్రతినిధి సాహసించడం లేదంటే ఇది ఎంత దౌర్భాగ్య పరిస్థితి అని విమర్శించారు .దాదాపు ఒక నెలకు 20 లక్షల నుండి 40 లక్షల వరకు అక్రమ బిల్లులు పెట్టి లబ్ధి పొంది అవినీతిపరులు ఎంతటి వారైనా శిక్షించాలనిఆయన ప్రభుత్వాన్నివిజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో నగర పాలక సంస్థ మేయర్, ప్రజాప్రతినిధుల, మున్సిపల్ అధికారుల అవినీతి నీ బయటకు తీసి ఆందోళన చేస్తామని పైడిపల్లి రాజు హెచ్చరించారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

**అందజేసిన తంబూరు దయాకర్ రెడ్డి**



**పాలేరు జనవరి 10 (నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు వనిత భక్త రామదాసు నేలకొండపల్లి, అధ్యక్షులు వల్లభు పరిమళ, కన్యకా పరమేశ్వరి, రాజేశ్వరపురం అధ్యక్షులు అత్తులూరి నాగలక్ష్మి, సంయుక్త ఆధ్వర్యంలో సంతూర్ వారి సౌజన్యంతో ఉదయ సాయి ఏజెన్సీ ప్రోపరేటర్ మాటూరు సుబ్రహ్మణ్యం సంక్రాంతి ముగ్గుల పోటీలు నేలకొండపల్లి మండలం లో ఆదిత్య రైస్ మిల్లులో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదగా ప్రథమ బహుమతి కొమ్మినేని శ్రీదేవికి అందజేశారు. ద్వితీయ, తృతీయ బహుమతులు రీజియన్ ఇన్చార్జి ఐఈ సి ఆఫీసర్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ ( ఎం) యర్రం సుజాత, ఎంపీటీసీ దోసపాటి కల్పన, సంతూర్ కంపెనీ ఏ ఎస్ ఎం సంపత్ కుమార్ గార్ల చేతుల మీదగా అందజేయడం జరిగినది. పది కన్సోలేషన్స్ బహుమతులు పాటి సిపేషన్ చేసిన ప్రతి ఒక్కరికి క్లబ్ అధ్యక్షులు ఆఫీసర్స్ సంతూర్ ఏజెన్సీ వారు అందజేశారు. 80 మంది మహిళలు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రీజన్ చైర్ పర్సన్ గేల్లా కృష్ణారావు , రీజన్ సెక్రెటరీ కొత్త కరుణ, జోన్ చైర్మన్ కొత్త రాణి డిస్టిక్ ఆఫీసర్స్ దోసపాటి, చంద్రశేఖర్, షరాబు పవన్, దోసపాటి ఉషారాణి, సుధాకర్, ఫ్యాన్సీ సుధాకర్, పసుమర్తి శ్రీనివాస్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని అంతర్జాతీయ ఉపాధ్యక్షులు (ఎం) రేగూరి హనుమంతరావు అభినందనలు తెలియజేశారు

## ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి





### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సదాశివపేట జనవరి 10(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు. సదాశివపేట పట్టణంలోని స్థానిక ఐబీలో పట్టణ మరియు మండలానికి చెందిన 124 మంది లబ్ధిదారులకు బుధవారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు ఆర్థిక భారం తగ్గించేందుకు గత ప్రభుత్వం ఈ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఎన్నో ఆశలతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని లేదంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, జడ్పిటిసి గడీల శ్రీదేవి రామ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు ,మున్సిపల్ కౌన్సిలర్ లు,అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థలో అభివృద్ధి పనులను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తాం

**అభివృద్ధి పనుల వేగవంతం పై అధికారులు కాంట్రాక్టర్లకు ఆదేశాలు.**

**35 వ డివిజన్ లో పర్యటించిన మేయర్ యాదగిరి సునీల్ రావు.**



**కరీంనగర్, జనవరి 10(నినాదం న్యూస్ ):** నగరంలో ఎక్కడ వివాధాలకు తావు లేకుండ... ప్రజల మనోభావాలు దెబ్బతీయకుండా, నగర అభివృద్ధే ద్యేయంగా మా పాలకవర్గం పారదర్శకంగా పని చేస్తుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా బుదవారం రోజు మేయర్ యాదగిరి సునీల్ రావు 35 వ డివిజన్ లో పర్యటించారు. సప్తగిరి కాలనీ ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కార్పోరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 32 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి ప్రారంభం చేశారు. అభివృద్ధి పనుల వేగవంతం పై అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మేయర్ యాదగిరి సునీల్ రావు కు పాఠశాలలో గౌరవ సత్కారం చేశారు. పాఠశాలలో ప్రత్యేత సన్మాన సభను ఏర్పాటు చేసి డివిజన్ కార్పోరేటర్, కాలనీ వాసులు, పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో గౌరవంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ,కరీంనగర్ నగరం గత నాలుగు సంవత్సరాల మా పాలకవర్గం లో మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. నగరాన్ని గతం కంటే చాలా బిన్నంగా అభివృద్ధి చేసి పరిసరాలను పరిశుభ్రంగా మార్చామన్నారు. నగర వ్యాప్తంగా ఎక్కడ చూసిన సీసీ రోడ్లు, చక్కటి డ్రైనేజీలను ఏర్పాటు చేసి లైటింగ్ వ్యవస్థను అమర్చి ప్రజలకు కావల్సిన వసతులు సౌకర్యాలు కల్పించామని తెలిపారు. నగరంలో ప్రధాన రహదారులను అందంగా తీర్చిదిద్ది అన్ని జంక్షన్ హైలాండ్ లను సుంధరీంచామని తెలిపారు. రాబోయే రోజుల్లో నగరంలో మిగిలి పోయిన పెండింగ్ రోడ్లు, డ్రైనేజీలు, జంక్షన్లను కూడ పూర్తి చేసి... కరీంనగర్ నగరాన్ని మరింత సుంధర నగరంగా మార్చుతామని తెలిపారు. వన్ టౌన్ సమీపంలోని హైలాండ్ జంక్షన్ కూడ సుంధరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహం హైలాండ్, చొక్కరావు హైలాండ్ ను వేరు వేరుగా అభివృద్ధి చేసి విగ్రహాలను యధా విధిగా ఏర్పాటు చేస్తామన్నారు. గతం నుండి శిథిలావస్థలో ఉన్న రోడ్లన్నిటీని పునర్నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ఇటీవ కాలంలోనే సిరిసిల్ల బైపాస్ రోడ్డు నుండి ధోబిఘాట్ వరకు సిరిసిల్ల బైపాస్ రోడ్డు కు ఉన్న అన్ని కనెక్టివిటీ కలిగిన రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. రాబోయే రోజుల్లో మిగితా పెండింగ్ రోడ్లను అభివృద్ధి చేయడంతోపాటు మంచి నీటి వ్యవస్థను మరింత మెరుగు పరుస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి అవార్డులు ప్రకటించినా కరీంనగర్ నగరపాలక సంస్థ వచ్చేలా మా పాలకవర్గం నగరాన్ని అభివృద్ధి చేసి పరిశుభ్రంగా మార్చిందన్నారు. గతంలో సఫాయి మిత్రా చాలెంజ్‌లో నగరపాలక సంస్థకు 4 కోట్ల నగదు బహుమతి రాగా ఇటీవల వాటర్ం హొదాను కూడ దక్కించుకుందని స్పష్టం చేశారు. ఇవన్ని కూడ నగర ప్రజలకు సౌకర్యంగా ఉండాలనే గొప్ప సంకల్పంతో మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. అంతే కాకుండా 35 వ డివిజన్ సప్తగిరికాలనీ, శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో కూడ కార్పోరేటర్ బుచ్చిరెడ్డి కోరిక ప్రకారం చాలా అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు.

# ఆలూర్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**కేంద్ర ప్రభుత్వ పథకాల పై అధికారుల ప్రచారం.. పాల్గొన్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి**





**ఆర్మూర్,ఆలూర్,జనవరి 10 (నినాదం న్యూస్):** ఆర్మూర్, ఆలూర్ మండలం లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికాసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో గ్రామ సర్పంచ్,కళ్లెంమోహన్ రెడ్డి,అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,పాల్గొని ఈ విధంగామాట్లాడారు. ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి పేదల జీవితాలు మారాలని అన్నారు. ప్రశ్నించినప్పుడే మీ జీవితాలు బాగుపడతాయని ఆయన హితవు పలికారు. ఐదు సంవత్సరాలలో పేదవానికి ఇల్లుకట్టిస్తానని అదే నా కోరిక అని అన్నారు.వికాసిత్ భారత్ లో భాగంగా ప్రభుత్వ యంత్రాంగం పాల్గొని కేంద్ర ప్రభుత్వం ద్వారా పథకాలు గ్రామాలలో ప్రజలకు అందే విధంగా ఆ పథకాల గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మహిళలకు భరోసా ప్రధానమంత్రి ఉజ్వల యోజన, పీఎం ముద్ర యోజన, సుకన్య సమృద్ధి యోజన, ఆరోగ్యలక్ష్మి సరియైన పౌష్టి కథతో పోషక ఆహారం, ఆయుష్మాన్ భారత్ ఏట కుటుంబానికి 5లక్షల ఆరోగ్య భీమా పీఎం జన ఆరోగ్య భీమా ద్వారా ఉచిత సార్వత్రిక ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుబాటులో నాణ్యమైనమందులు తక్కువ ధరలు జన ఔషధ దుకాణాలు అలాగే అణగారిన వర్గాలకు సామాజిక భద్రత పీఎం జన్ ధన్ యోజన పీఎం సురక్ష బీమా యోజన పీఎం జీవనజ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన పీఎం స్వానిది యోజన అలాగే పేదల కోసం కనీస మౌలిక సదుపాయాల కల్పన మహిళలకు పొగ నుంచి విముక్తి పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ పీఎం ఆవాస్ యోజన గ్రామపంచాయతీ నుండి ప్రజలకు సురక్షిత తాగునీటి సదుపాయం ఆహార భద్రతకు భరోసా పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ఉచితంగా ఆహార ధాన్యాల పంపిణీ,పీఎం కిసాన్ ద్వారా రైతులకు ప్రతి ఏటా 6000 రూపాయలు సహాయం పీఎం సమృద్ధి కిసాన్ కేంద్రాల ఏర్పాటు అలాగే పశువులకు షెడ్లు గొర్లకు షెడ్లు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో రైతులకుఇవ్వడం జరుగుతుంది, మహిళలుఆర్థికంగాఎదగడానికి కుటీర పరిశ్రమల కోసంఆర్థిక సాయం అందించబడుతుందనిఅధికారులుతెలిపారు. వికాసత్ భారత్ సంకల్పయాత్రలోభాగంగా అధికారులు పాల్గొని వారి వారి డిపార్ట్మెంట్ల వారిగా గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాల విశిష్టతను తెలిపారు.అనంతరం ప్రధానమంత్రి క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,మండల నోడల్ అధికారిని సూపర్డెంట్ లక్ష్మి,,ఐకెపి ఎపిఎం గంగారాం,ఏపీవో సురేష్, ఎంఈఓ రాజ గంగారం,వ్యవసాయ అధికారి హరికృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ తంబూరి శ్రీనివాస్, వెటర్నరీ అధికారి ప్రభాకర్,పిఆర్ఏఈ నితీష్, వైద్యాధికారి,ఐసిడిఎస్ సూపర్వైజర్, పోస్టుమాస్టర్,పంచాయతీ సెక్రెటరీ రాజలింగం,గ్రామపంచాయతీ సిబ్బంది సంతోష్, గ్రామ విడిసిఅధ్యక్షులు అంగన్వాడి టీచర్లు, ఐకెపి సీసీలు,సిఏలు,ఆశావర్కర్లు, ఈజీఎస్ ఫీల్డ్అసిస్టెంట్, గ్రామ ప్రజలు మహిళలు రైతులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT HYDERABAD**

O.S.NO. 5991 OF 2023

**BETWEEN:**
Smt Yenugu Madhavy & others ….Plaintiffs
**AND**
The Tahsildar, Himayathnagar Mandal and another …Defendants

To
All Concerned

Please take summon that the plaintiffs herein has filed the above suit for declaring the plaintiffs No.1 tone as legal heirs of the deceased forenugu Prakash Reddy the same is now posted on 25-01-2024 for your appearance and objections either persons having any objections may make it convenient to court at 10.30 in person or through your sumay before the above Hon'ble Court at 10.30 am on 25-01-2024.

Take notice that in default of your appearance on the aforesaid date, the matter will be heard and determined in your absence.

**(BY ORDER OF THE COURT)**
Malipeddi Yadi Reddy
K Sudhakar
Advocates,
Rao17-1-388/P/35/A,
Poornodaya Colny, Saidabad,
Hyderabad. 500059.
Mobile No. 9391031369

**FORM NO.2**
**SUMMONS FOR SETTLEMENT OF ISSUES (Order V Rules 3 & 5)**
**IN THE COURT OF HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD**

O.S.NO. 6134 OF 2023

**BETWEEN:**
Shantan Kumar Lingala and another ….Plaintiffs
**AND**
The Tahsildar, Himayathnagar Mandal and another …Defendants

To
All Concerned

Whereas plaintiffs have instituted a suit against you for declaration, praying this Hon'ble court to declaring that the plaintiffs are the legal heirs of Late Sri Lingala Banda Reddy died on 02.01.2020 and Smt. Lingala Indira died on 11.03.2023 being they are only one son and daughter of the deceased, you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such question on this the 31 day of January,2024 at 10-30 clock

Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence.

**(BY ORDER OF THE COURT)**
A. Ramakrishna Reddy
V.Srikanth
Advocates
Plot No. 223, Road No.10,
B.N.Reddy Nagar Colony,
Vanstalipuram, Hyd-70

**IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI**

O.S.No. 811 of 2021

Between:-
Sri G.Kumaran ... Plaintiff
And
B.Chandrasekhar and another ...Defendants

To
D-1.
B.Chandrasekhar S/o. Mallikarjun, Aged about 33 years, Occ:Business, R/o. H.No: 5-114, Vidya Nagar, Gajwel Medak District, Telangana-500278.

D-2,
K.Ramesh S/o. Venkateshwara Rao, Aged about 40 years, Occ: Business R/o. H.No: 5-63/15, Plot No.63, Vazra Enclave, Old Alwal, Secunderabad Telangana-500010 ....Defendants

Take notice that the above named Plaintiff filed the above Suit for Mandatory Injuinction in respect of the suit scheduled property against both of youand the said suit is stands posted to 23/01/2024for your appearance and written statement. Hence you are hereby directed to appear before the above Hon'ble court on 23/01/2024at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

**(BY ORDER OF COURT)**
Sd/-
(M.E.CHANDRASEKHAR)
K.MADHAVI
Advocates,Hyd.
Counsel for the Plaintiff

## సంపాదకీయం

### క్షేత్రస్థాయి అధ్యయనంతోనే

# భూ సమస్యలకు చెక్ !

రోగం ఏమిటో తెలిస్తే...మందు వేయడం సులభం. అందుకే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మెల్లగా సమస్యలను గుర్తించి..పరిష్కరించే ప్రయత్నాలను మొదలు పెట్టింది. ధరణిలో భూ సమస్యల పరిష్కారం దిశగా ముందడుగు వేసింది. ధరణి పోర్టల్‌లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా... ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పేరుతో భూముల రిజిస్ట్రేషన్ల లో జరిగిన అవక తవకలను కూడా ప్రభుత్వం వెలికితీయనుంది. అయితే ఇందులో పట్టా బూములు, అసైన్డ్ భూములు, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములను కూడా గుర్తించాల్సి ఉంది. అలాగే బక్కరైతుల భూములను బలవంతంగా లక్కొని రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను కూడా కమిటీ గుర్తించాలి. ఇందు కోసం కొత్తగా ఏర్పడ్డ కమిటీ గ్రామాల వారీగా వివరాలు నమోదు చేయాలి. అన్యాయం అయిందన్న వారు దరఖాస్తులు చేసుకునే వెసులబాటు ఉండాలి. ధరణిలో ఎక్కినంత మాత్రాన తమకు ధోకా లేదన్న భావన లేకుండా చేయాలి. ధరణి స్థానంలో భూమాతను తీసుకొస్తామని కూడా ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించింది. ఈ క్రమంలో ముందుగా ధరణిలో సమస్యలను గుర్తించేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో పేరుకు పోయన భూ సమస్యలకు కారణమైన పోర్టల్‌లో మార్పులు చేర్పులు చేస్తే తప్ప పరిష్కారం సాధ్యంకాదని, రెవెన్యూ అకారులు కూడా ప్రభుత్వానికి ఇప్పటికే సూచించారు. పోర్టల్‌లో సాంకేతికంగా అనేక సమస్యలు ఉన్నాయని నివేదించారు. దీంతో ధరణి పోర్టల్‌లో సమస్యలను తొలగించి సరికొత్తగా రూపొందించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించడం ఓ మంచి అడుగుగా భావించాలి. చిత్తశుద్ధితో సమస్యలను అధ్యయనం చేసి పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించాలి. ఈ దిశగా ఐదుగురు సభ్యుల కమిటీ పనిచేయగలగాలి. సమాచారం తెప్పించు కుంటే.. అధ్యయనం చేయడం సులువు కాగలదు. కమిటీ ఇచ్చే నివేదిక ప్రకారం... తెలంగాణ ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది కనుక సమగ్ర అధ్యయనంతో ముందుకు సాగాలి. ధరణిపై వేసిన కమిటీలో కన్వీనర్‌తోపాటు నలుగురు సభ్యులను నియమించింది. భూ పరిపాలన ప్రధాన కమిషనర్... నవీన్ మిత్తల్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. రైతుల సమస్యలపై పట్టున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌గా పని చేసిన రేమండ్ పీటర్‌ను ఈ కమిటీలో సభ్యులుగా స్థానం కల్పించింది. భూ చట్టాల నిపుణుడు, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం అనుబంధ ఆచార్యుడు సునీల్, రెవెన్యూ చట్టాలపై అవగాహన ఉన్న రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి.మధుసూదన్‌ను కూడా ఈ కమిటీలో నియమించారు. ఈ కమిటీ... ధరణి పోర్టల్లోని సమస్యలను గుర్తించి.. వారికి పరిష్కారాలను కనుగొని ప్రభుత్వానికి నివేదిక అందించాల్సి ఉంది. వీలైనంత త్వరగా ఈ నివేదిక ఇవ్వాలని.. కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని భూ సమస్యలకు పరిష్కారం చూపేలా ఈ కమిటీ పనిచేయనుందని పేర్కొన్న దరిమిలా సమస్యలపై ఫిర్యాదులను కూడా స్వీకరించాలి. ఏ భూములు ఎలా అక్రమాలకు గురయ్యాయో సమాచారం కూడా తెప్పించుకోవాలి. అలాగే గత బిఆర్ఎస్ పెద్దలు అక్రమంగా ఆక్రమించుకున్న భూములపైనా విచారణ జరగాలి. చెరువుల శిఖాలను ఆక్రమించుకుని బహుళ అంతస్థులు కట్టుకున్న వారి చిట్టాలను కూడా తీయాలి. ప్రధానంగా హైదరాబాద్ లాంటి నగరంలో చెరువులు మాయం అయ్యాయి. చెరువు శిఖాలను మాయం చేశారు. ఇవన్నీ కూడా బయటపడాలి. అప్పుడే ధరణి సంస్కరణలకు అర్థం ఉంటుంది. ధరణి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు దోచుకుందని కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేసింది. అధికారంలోకి వస్తే... ధరణిని బంగాళాఖాతం వేస్తామని పదేపదే ప్రకటించింది. ధరణి పోర్టల్లో భూముల ఖాతాలు ఉన్న వారికే పట్టా పాసు పుస్తకాల జారీ చేస్తున్నారు. ధరణి వెలుపల 18 లక్షల మంది వరకు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ధరణి పోర్టల్‌తో లక్షల్లో పెండింగ్ సమస్యలు ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. వీటన్నింటిపై సమగ్రంగా అధ్యయనం చేసి పోర్టల్‌ను పునర్నిర్మించే బాధ్యతను కమిటీకి అప్పగించింది. కొత్త సమస్యలు తలెత్తకుండా... ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుకోవడంలో ఈ కమిటీ సమగ్రంగా పనిచేయాలి. ఇప్పటికే ధరణి పోర్టల్‌లో 33 మాడ్యూళ్లను అమల్లోకి తీసుకొచ్చినా... భూముల సమస్యలు పరిష్కారం కాలేదు. అందుకే భూమాత పోర్టల్ తీసుకురావడానికి ముందే... ఉన్న సమస్యలకు పరిష్కరించి.. అవి మళ్లీ తలెత్తకుండా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. పట్టా భూములతో పాటు అన్ని రకాల భూముల సమస్యలను పరిష్కరించ గలిగేలా చూడాలి. ఈ ఐదుగురు సభ్యుల కమిటీ జిల్లాల్లో పర్యటించి.. భూ సమస్యలపై అధ్యయనం చేయాలి. కమిటీకి కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని ప్రభుత్వం సూచించింది. భూ సమస్యల మూలాలను కనుగొని... వాటి పరిష్కారాలపై అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇకపోతే ప్రధానంగా దేవాదాయ, వక్ఫ్ భూములను కాజేశారు. అలాగే అర్చక సంఘాలు, బ్రాహ్మణ సంఘాలు కూడా క్షేత్రస్థాయి వివరాలను ప్రభుత్వానికి నివేదించినా పట్టించుకోలేదు. ఆలయ భూములు అన్యాక్రాంతం అయినా,ఆలయాల్లో ధూపదీప నైవేద్యం కరువైనా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. గ్రామస్థాయిలో సర్పంచ్‌లు కూడా దేవాదాయ భూముల గురించి తెలిసినా పెద్దగా పట్టించుకోవడం లేదు. జిల్లా ఎండోమెంట్ అధికారులు కూడా ఇలాంటి వాటి జోలికి వెళ్లడం లేదు. అసిస్టెంట్ కమిషనర్లు ఉత్సవ విగ్రహాల్లో ఆలయ భూముల అన్యాక్రాంతాన్ని పట్టించుకోవడం లేదు. కోట్లాది రూపాయల విలువైన భూములను కాపాడే క్రమంలో తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వెనక..కబ్జాల మోసం దాగివుంది. పదేళ్ల కెసిఆర్ పాలనలో కనీసం ఒక్క ఎకరా కూడా స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేవు. గ్రామాల్లో మాన్యాలను మింగేసిన ఘనుల భరతం పట్టాలి. గుళ్ల పేరుతో ఉన్న ఆస్తులను కొందరు అక్రమార్కులు కబ్జా చేసుకున్నారు. ధరణిలో తమపేరుతో ఎక్కించే సుకున్నారు. ఇలా వేల ఎకరాల వరకు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి విలువ ఇప్పుడు వేలకోట్లల్లో ఉంటుందని అంచనా. కనీసం ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి కౌలు చెల్లించే విధంగా వేలం కూడా నిర్వహించలేని దుస్థితి నెలకొంది. ఇలాంటి భూములను కూడా గుర్తించి స్వాధీనం చేసుకుని కబ్జాచెరకు విముక్తి కలిగించాలి.

# ఆహారాన్ని శక్తిగా మార్చే హార్మోన్ ఇన్సులిన్

### మొదటిసారి చక్కెర వ్యాధి రోగులకు ఇన్సులిన్ని ఇచ్చిన దినం



మధుమేహం, చక్కెర వ్యాధి...డయాబెటిస్ అని కూడా అనబడే ఈ వ్యాధి, ఇన్సులిన్ హార్మోన్ స్థాయి తగ్గడం వల్ల కలిగే అనియంత్రిత మెటబాలిజం, రక్తంలో అధిక గ్లూకోజ్ స్థాయి వంటి లక్షణాలతో కూడిన ఒక రుగ్మత. కణాలు మరియు కణజాలాలు శక్తిని ఎలా గ్రహిస్తాయో అలాగే కొవ్వులు, ప్రోటీన్ల విచ్ఛిన్నతను నియంత్రించే కీలకమైన హార్మోన్ ఇన్సులిన్. ఇన్సులిన్ అనేది క్లోమం యొక్క బీటా కణాల ద్వారా స్రవించే హార్మోన్, ఇది రక్తం నుండి గ్లూకోజ్‌ను శక్తి కోసం శరీర కణాలలోకి తరలించడానికి సహాయ పడుతుంది. 20 వ శతాబ్దం ఆరంభం నుండి, వైద్యులు ఇన్సులిన్‌ను వేరుచేసి ఇంజెక్షన్ రూపంలో అందించ గలిగారు. దీనిని డయాబెటిస్‌కు విజయ వంతంగా చికిత్స చేయడానికి ఉపయోగించ వచ్చని కనుగొన్నారు. అప్పటి నుండి, డయాబెటిస్ ఉన్నవారి వివిధ అవసరాలను తీర్చడానికి అనేక రకాల ఇన్సులిన్లను అభివృద్ధి చేశారు. జనవరి 11, 1922 న , టొరంటో జనరల్ హాస్పిటల్‌లో చనిపోతున్న 14 ఏళ్ల డయాబెటిస్ రోగి లియోనార్డ్ థాంప్సన్‌కు మొదటి సారి ఇన్సులిన్ ఇంజెక్షన్ ఇచ్చారు. వేదకాలంలో మధుమేహ ప్రస్తావన ఉంది. ఆ కాలంలో మధుమేహాన్ని అశ్రవ అనే పేరుతో గుర్తించారు. ఈ వ్యాధి ఎలా వస్తుంది వ్యాధి లక్షణాలు ఏమిటి అని చరక సంహిత , శుశ్రవసంహిత , నాగబట్ట గ్రంధాలలో వర్ణించ బడింది. క్రీస్తుశకానికి వెయ్యి సంవత్సరాల క్రిందట ఈ వ్యాధి వర్ణన ఉంది. యజ్ఞాలలో సమయాలలో దేవతలకు సమర్పించబడే హవిస్సును భుజించడం వలన ఈవ్యాధి వచ్చినట్లు వర్ణించ బడింది. దక్షప్రజాపతి చేసిన యజ్ఞంలో హవిస్సు భుజించడం వలన ఈ వ్యాధి వచ్చినట్లు ప్రస్తావన ఉంది. క్రీస్తు శకం ఆరవ శతాబ్దంలో అష్టాంగ హృదయ అనే గ్రంథంలో మధుమేహం అనే పదం వాడబడింది. తేనెను మధువు అని అంటారు కనుక ఈ వ్యాధిగ్రస్థుల మూత్రం తేనెరంగు ఉంటుందని దీనికి ఈ పేరు వచ్చిందని భావన. 1400 సంవత్సరాల క్రితమే ఈ వ్యాధికి పథ్యం, ఔషధం, వ్యాయామంతో క్రమపరచ వచ్చని పేర్కొన్నారు. దాదాపు ఇప్పటికీ అనుసరిస్తున్న విధానం అదే కావడం గమనార్హం. మధుమేహం యొక్క లక్షణాలలో సాంప్రదాయిక త్రయంగా అతిగా మూత్రం రావడం, దాహం వేయడం, అతిగా ఆకలి వేయడం అను వాటిని చెప్పుతారు. వంశపారంపర్యంగా మధుమేహం వచ్చే అవకాశం ఉంది. శారీరక శ్రమ పూర్తిగా లోపించడం, గంటల తరబడి కూర్చోని ఉండటం, పోషకపదార్థాలు సరిగా లేని ఆహారం, వేపుడు కూరలు, అధికంగా కొవ్వు ఉండే పదార్థాలు, మాంసాహారం, బేకరీ పదార్థాలు, నిల్వ ఉండే పచ్చళ్లు, తీపి పదార్థాలు, కొన్ని రకాల మందుల దుష్పరిణామాలు ఈ వ్యాధికి కారణం. అతిగా పాలుత్రాగడం, పాల ఉత్పత్తులు భుజించడం, అతిగా చక్కెర ఉపయోగించడం, చక్కెర రసాలు త్రాగడం, క్రొత్తగా పండిన ధాన్యాలను వంటలలో వాడడం, తాజాగా చేసిన సురను (మధువును) సేవించడం, అతిగా నిద్ర పోవడం, శరీర శ్రమ కావలసి నంత చేయక పోవడం, మానసిక ఆందోళన, భారీ కాయం, అహారపు అలవాట్లు, ముందుగా తిన్నది జీర్ణంకాక ముందే తిరిగి భుజించడం, ఆకలి లేకున్నా ఆహారం తీసుకోవడం, అతిగా ఆహారం తీసుకోవడం లాంటి కారణాలతో మధుమేహం వచ్చే అవకాశం ఉంటుంది. ప్రధానంగా తీపి పదార్థాలు, ఐస్‌క్రీములు మానుకోవాలి. రోజు మామూలుగా తీసుకునే ఆహార పదార్థాల మోతాదును, నూనె పదార్థాలు కూడా బాగా తగ్గించాలి. పాదరక్షలు లేకుండా నడవ కూడదు. పొగతాగడం పూర్తిగా మానుకోవాలి. మానసిక ఒత్తిళ్లను తగ్గించుకోవాలి. కొలెస్ట్రాల్ అధికంగా ఉండే కొవ్వు ఉన్న మాంసం, గుడ్లు తినడం మానుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. తద్వారా శరీరం బరువు పెరగకుండా చూసుకోవాలి. భోజనానికి అరగంట ముందు మాత్రలు వేసుకోవాలి. ప్రతి రోజూ ఒక నిర్ణీత సమయం లోనే భోజనం చేయాలి. ఇన్సులిన్ వేసుకోవడంలోనూ కాల నియమాన్ని పాటించాలి. అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ పరీక్షలు, అలాగే కళ్లు, కిడ్నీ పరీక్షలు కూడా డాక్టర్ సలహా మేరకు చేయించుకోవాలి. గుండె నొప్పి ఉన్నా లేకపోయినా ప్రతి ఏటా ఇసిజి, ట్రెడ్‌మిల్ పరీక్షలు చేయించుకోవడం అవసరం. ఇన్స్‌లిన్...మధుమేహం 10 ఏళ్ల కంటే మించి ఉన్నా, వయసు 65 ఏళ్ల కన్నా ఎక్కువగా ఉన్నా, రక్తంలో గ్లూకోజు పరగడుపున 250 కంటే ఎక్కువ, తిన్న తర్వాత రెండు గంటలకు 500 కంటే ఎక్కువ, హెచ్‌బీఏ1సీ 10 కంటే ఎక్కువ, ట్రైగ్లిజరైడ్లు 600 కంటే ఎక్కువ ఉన్నవాళ్లు ఇన్సులిన్ తీసుకోవటం మేలు. మధుమేహం (షుగర్ వ్యాధి) వ్యాధి నియంత్రణకోసం కృత్రిమ ఇన్సులిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త ఫ్రెడరిక్ బాంటింగ్ గౌరవార్థం ఆయన పుట్టినరోజు నవంబరు 14న ప్రపంచ మధుమేహ దినోత్సవం నిర్వహించ బడుతుంది. రక్తంలో చక్కెర మరియు శక్తి శోషణను నియంత్రించడానికి ఇన్సులిన్ ఒక ముఖ్యమైన హార్మోన్. ఇన్సులిన్ సమతుల్యత రక్తంలో చక్కెర మరియు శరీరంలోని అనేక ప్రక్రియలను నియంత్రిస్తుంది. ఇన్సులిన్ అనేది జీర్ణ రసాలను తయారు చేసే క్లోమము (ప్యాంక్రియాస్) గ్రంథి చేత సృష్టించబడిన హార్మోన్. ఇది రక్త ప్రవాహంలో గ్లూకోజ్ మొత్తాన్ని ఏ క్షణంలోనైనా నియంత్రిస్తుంది. ఇది కాలేయం, కొవ్వు మరియు కండరాలలో గ్లూకోజ్ నిల్వ చేయడానికి కూడా సహాయ పడుతుంది. శరీరం యొక్క కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, ప్రోటీన్ల జీవక్రియను నియంత్రిస్తుంది. సరైన ఇన్సులిన్ పనితీరు లేకుండా, శరీరం, కండరాలలో లేదా కాలేయంలో గ్లూకోజ్‌ను నిల్వ చేయదు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# ఇంటి పేరును విక్టరీగా మార్చుకున్న వీరమాచనేని

### విక్టరీ మధుసూదన్ రావు వర్ధంతి

వి.మధుసుదనరావు (వీరమాచనేని మధుసూదనరావు) తెలుగు సినిమా ప్రముఖ దర్శకులు. తెలుగు సినీ రంగంలో అర్ధ శతాబ్ధం పాటు ఎన్నో చిత్రాలకు దర్శకునిగా పని చేసి, విజయవంతం కావడానికి కృషి సల్పి, విజయం సాధించి, "విక్టరీ" మధుసూదన్ రావు గా పేరు గాంచారు. ప్రజానాట్య మండలి నేపథ్యం నుంచి సినిమా రంగానికి వచ్చిన ఉత్తమ కళా పిపాసి ఆయన. తెలుగు చిత్ర సీమలో మకుటం లేని మహారాజులుగా చెలామణి అయిన నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు లతో ఎన్నో విజయ వంతమైన చిత్రాలు తీశారు. తరవాతి కాలంలో శోభన్ బాబు, కృష్ణం రాజు, కృష్ణ వంటి హీరోలతో ఎన్నో చిత్రాలను అందించి, సక్సెస్ఫుల్ డైరెక్టర్ గా గుర్తింపు పొందారు. 1962 లో సూపర్ స్టార్ కృష్ణని పరిచయం చేస్తూ "పదండి ముందుకు" తీశారు. హీరోలు నాగార్జునను "విక్రం" ద్వారా, జగపతి బాబును "సింహ స్వప్నం" ద్వారా,రమేష్ బాబుని "సమ్రాట్" చిత్రం ద్వారా తెలుగు వెండి తెరకు పరిచయం చేశారు. ప్రముఖ దర్శకులైన కె.రాఘవేంద్ర రావు, కోదండ రామిరెడ్డి, పి.సి.రెడ్డి, శేఖర్, బోయిన సుబ్బారవు, వంశీ, శివ నాగేశ్వరరావు, మున్నగు వారు ఈయన దగ్గర శిష్యరికం చేసినవారే. విక్టరీ" నే యింటి పేరు చేసుకొన్న వి.మధుసూదన రావు గారు 1923 జులై 27 జన్మించి లో కృష్ణా జిల్లాలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. ఆ తరువాత మద్రాసు వెళ్లి ఐ.ప్రసాద్, తాతినేని ప్రకాశరావు వంటి వారి పరిచయంతో సినీ రంగ ప్రవేశం చేశారు. అయన కె.ఎస్.ప్రకాశరావు వద్ద చలనచిత్రీకరణ పాఠాలు నేర్చుకొని, 1958 లో చదలవాడ కుటుంబరావు నిర్మించిన "సతీ తులసి" పౌరాణిక చిత్రానికి మొదటిసారిగా దర్శకత్వం వహించి, దర్శకుడయ్యారు. కమ్యూనిస్ట్ భావజాలం ఒంట పట్టించుకున్న ఆయనకు తొలి సినిమాగా 'సతీ తులసి' పౌరాణిక సినిమా దర్శకత్వ అవకాశం రావడం యాదృచ్ఛికమే అయినా, చిత్తశుద్ధితో, వృత్తి నిబద్ధతతో కృషి చేసి, విజయం సాధించడం విశేషం. ఆయన తీసిన ప్రతీ భక్తి రస ప్రధాన పౌరాణిక చిత్రాలు ఘనవిజయం సాధించడం ఆయన అంకితభావానికి నిదర్శనం. ఆ తరువాత వి.బి.రాజేంద్ర గారి "జగపతి" వారి "అన్నపూర్ణ" సినిమాకు దర్శకత్వం వహించగా అది 100 రోజులు నడిచి విజయవంత మయింది. ఒక దశలో జగపతి సంస్థకు మధుసూదనరావు గారే రెగ్యులర్ దర్శకుడు. మద్రాసు నుండి హైదరాబాద్ వచ్చి మధు ఫిలిం ఇనిస్టిట్యూట్ స్థాపించి ఎంతో మందిని నటులుగా తీర్చి దిద్దారు. 1964 లో తనతో పాటు ప్రజా నాట్య మండలిలో పనిచేసిన సరోజినిని ఆదర్శాలకు కట్టుబడి వివాహం చేసుకున్నారు. ఆమె తరువాత పూర్తిగా మహిళలతో సినిమా తీసి గిన్నిస్ రికార్డుకి ఎక్కారు. తెలుగు చలన చిత్ర సీమలో 50 సంవత్సరాలుగా కొనసాగుతూ నాలుగు భాషలలో కలిపి 71 చిత్రాలకు దర్శకత్వం వహించి "వీరమాచనేని"కి బదులు "విక్టరీ" నే ఇంటి పేరుగా చేసుకున్నారు. రక్తసంబంధం, ఆరాధన, ఆత్మబలం, గుడిగంటలు, మంచి కుటుంబం, లక్ష్మీ నివాసం, కళ్యాణ మంటపం, మంచి రోజులు వచ్చాయి, కృష్ణవేణి, జేబుదొంగ, చక్రధారి, ఎదురీత, విచిత్ర జీవితం, అంగడిబొమ్మ, మల్లెపూవు, శివమెత్తిన సత్యం, సంసారం, సంతానం, విక్రమ్, సామ్రాట్ , ప్రాణ స్నేహితులు, ఆత్మకథ, సింహస్వప్నం, పాపే మా ప్రాణం లాంటి 23 సినిమాలు రీమేక్ చేయగా, అన్ని విజయ వంతం కావడం గమనార్హం. నవలలని సినిమాలుగా మలిచి ప్రజాదరణ పొందడంలో అందెవేసిన చేయిగా ఖ్యాతిని ఆర్జించారు. సతీ తులసి (1959), వీరాభిమన్యు (1965), ట్యాక్సీ రాముడు (1961), ఆరాధన (1962), పదండి ముందుకు (1962), రక్త సంబంధం (1962), లక్షాధికారి (1963), ఆత్మ బలం (1964), అంతస్థులు (1965), గుడి గంటలు (1965), మంచి కుటుంబం (1965), ఆస్తి పాస్తులు (1966), డ్రైవర్ ఆనంద్ (1966), జమీందార్ (1966), లక్ష్మీ నివాసం (1968), అదృష్ట వంతులు (1968), ఆత్మీయులు (1969), మనుషులు మారాలి (1969), లవ్ కుశ్ (హింది), దేవి (1970), సమాజ్ కొ బదల్ డాలో (1970)),



కళ్యాణ మండపం (1971), మంచి రోజు లొస్తాయి (1972), కన్న కొడుకు (1973), భక్త తుకారాం (1973), కృష్ణవేణి (1974), ప్రేమలు పెళ్ళిళ్ళు (1974), జేబు దొంగ (1975), చక్రధారి (1977), ఎదురీత (1977), ఈ తరం మనిషి (1977), అంగడి బొమ్మ (1978), మల్లెపూవు (1978), జూదగాడు (1979), శివమెత్తిన సత్యం (1979), ఛండీ ప్రియ (1980), జీవిత రథం (1981), పులి బిడ్డ (1981), బంగారు కానుక (1982), విక్రమ్ (1986), సామ్రాట్ (1987), కృష్ణగారి అబ్బాయి (1989) తదితర చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన తన 95వ ఏట, 2012 జనవరి 11న అనారోగ్యంతో మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# పాత్రికేయ ఘనాపాఠి తుర్లపాటి

పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు (1933 ఆగస్టు 10 - జనవరి 11, 2021) ప్రముఖ పాత్రికేయుడు, రచయిత, వక్త. ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్య మంత్రి టంగుటూరి ప్రకాశం వద్ద కార్యదర్శిగా పనిచేశారు. పాత్రి కేయుడిగా, రచయితగా, వ్యాఖ్యా తగా, సభాధ్యక్షుడిగా, అనువాద ప్రాసంగికునిగా ప్రసిద్ధి కెక్కారు. 18 మంది ముఖ్య మంత్రులతో సన్నిహి తంగా మెలిగిన వారు. ఆయన రాసిన '18 మంది ముఖ్యమంత్రు లతో నా ముచ్చట్లు' అనే పుస్తకంలో అనేక ఆసక్తికర విషయాలు గ్రంథ స్థం చేశారు. వండర్ బుక్ ఆఫ్ రికా ర్డు, అష్టాదశ సహస్రసభా కేసరి బిరుదు కూడా పొందారు. 2002లో కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న తొలి తెలుగు జర్నలిస్టుగా నిలి చారు. రాజకీయ, సినీ తదితర రంగాల ప్రముఖులతో సన్నిహిత పరిచయాలు కలిగి, అక్కినేని నాగేశ్వరరావు కు " నట సామ్రాట్ " బిరుదుని " ప్రతిపాదించినది తుర్లపాటే. 1933లో విజయవాడ లో జన్మించారు. 1946లో 14 సంవత్సరాల వయసులోనే తుర్లపాటి పాత్రికేయ వృత్తిలోకి అడుగు పెట్టారు. 1947లో రచనా ప్రస్థానంలో భాగంగా మాతృభూమి పత్రికలో 'స్వరాజ్యం లో స్వాతంత్ర్యం' అనే ఆయన తొలివ్యాసం 1947 మార్చి 22న ప్రచురితమైంది. 1951లో ఆచార్య ఎన్‌జీ రంగారావు వాహిని పత్రికలో మొదటిసారిగా కుటుంబరావు ఉప సంపాదకుడిగా పనిచేశారు. తర్వాత చలసాని రామారాయ్ 'ప్రతిభ' పత్రికకు ఎడిటర్‌గా విధులు నిర్వర్తించారు. టంగుటూరి ప్రకాశం పంతులు ఆయన్ని చెన్నైకి పిలి పించి, తను నడుపుతున్న ప్రజాపత్రికలో సహాయ సంపాద కుడిగా నియమించారు. అంతే కాకుండా సహాయ సంపాదకుడితో పాటు ప్రకాశం పంతులుకు కార్య దర్శిగానూ ఏక కాలంలో పని చేశారు. అనంతర కాలంలో 1960 మే 21 నుండి 1963 జూన్ వరకు, 1965 నుండి 1991చివరి వరకు ఆంధ్రజ్యోతికి ఎడిటర్‌గా పనిచేసి తదుపరి స్వేచ్ఛా పాత్రికేయనిగా తన వ్యాసంగం కొనసాగించారు. ప్రముఖ నాయకులు అంబేద్కర్, నెహ్రూ, రాజాజీలను ఇంటర్వ్యూ చేసే అవకాశాలు వచ్చాయి. 1960 లో ప్రారంభించిన వార్తలలోని వ్యక్తి అనే శీర్షికను మొదటి నాలుగు సంవత్సరాలు రోజువారీ శీర్షికగా ఆ తరువాత వారంవారీ శీర్షికగా 1991 వరకు కొనసాగించి ఆ తరువాత వార్త పత్రికలో 2010 నాటికి 50 సంవత్సరాలు నిర్వహించిన ఘనత తుర్లపాటిదే. ఈ శీర్షికలో భాగంగా నాలుగు వేలకుపైగా వ్యక్తుల జీవిత రేఖాచిత్రాలు రచించారు. 1989లో ముట్నూరి కృష్ణారావు నుంచి ఉత్తమ ఎడిటర్ అవార్డు పొందిన కుటుంబరావు, 1990లో ఉత్తమ జీవిత చరిత్రల రచయితగా తెలుగు విశ్వవిద్యాలయం నుంచి అవార్డు అందుకున్నారు. ఉపన్యాస కేసరి బిరుదు వరించింది. ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. 1994లో కాశీనాథుని నాగేశ్వరరావు నుంచి ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందు కున్నారు. 1993లో గిన్నిస్ బుక్ అవార్డు, 1998లో అమెరికా నుంచి వరల్డ్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు పొందారు. 2002లో పద్మశ్రీ అవార్డు పొందారు. 2010 జూన్ 21 న ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. తుర్లపాటి కుటుంబరావుకు పాత్రి కేయ వృత్తిలో సుదీర్ఘ అనుభవం ఉంది. తుర్లపాటి కేవలం ప్రఖ్యాత జర్నలిస్టు మాత్రమే కాదు... మరెన్నో రంగాలలో ప్రతిభా వంతుడు" - కె.ఆర్. నారాయణన్ , భారత మాజీ రాష్ట్రపతి. "గార్డియన్ ఆఫ్ తెలుగు" - రాజాజీ, భారత మాజీ గవర్నర్ జనరల్. "పత్రికా నిర్వహణలో కుటుంబ రావు దిట్ట, సభా నిర్వహణలో దక్షుడు, జంకు గొంకూ లేకుండా మట్లాడే ఉపన్యాసకుడు"- ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. "ఆధునిక రాజకీయ జర్నలిస్టులలో అందె వేసిన చెయ్యి, యువతరానికి మార్గదర్శకుడు"- నీలం సంజీవరెడ్డి, మాజీ భారత రాష్ట్రపతి. "ప్రెస్, పిక్చర్, ప్లాట్ ఫారం - ఈ మూడు తుర్లపాటి చేతిలోని పదునైన ఆయుధాలు. ఆయన అంతగా రాణించడానికి ఇవే కార ణాలు."- వందేమాతరం రామ చంద్రరావు, అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# శాస్త్రి మృతిపై తీరని సందేహాలు

భారత దేశ మలి ప్రధాని, స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్రధారి, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు, జై జవాన్ జై కిసాన్ నినా దంతో ప్రజల అభిమానాన్ని చూరగొన్న లాల్ బహదూర్ శాస్త్రి మరణంపై సందేహాలు తీరనే లేదు. తాష్కెంట్లో అతను గుండెపో టుతో మరణించినట్లు చెప్పబడినా, అది ప్రణాళికా బద్ధమైన హత్యగా చర్చకు తెర లేపింది. 1965 ఆగస్టులో, పాకిస్తాన్ తన సేనలను ప్రయోగించి జమ్మూ కాశ్మీరులోని కచ్ ప్రాంతాన్ని ఆక్రమించుకుంది. తద్వారా జమ్ము కాశ్మీరులోని ప్రజలు ఉద్యమించి, భారతదేశం నుండి విడిపోతారని ఆశించింది. పాకిస్తాన్ ఆక్రమణ గురించి తెలుసుకున్న లాల్ బహదూర్ శాస్త్రి వెంటనే త్రివిధ దళాలకు నియంత్రణ రేఖను దాటి లాహోరును ఆక్రమించు కోవడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. భారత సైన్యం విజయానికి చేరువలో ఉండగా శాస్త్రి పై అమెరికా తీవ్ర ఒత్తిళ్లు తెచ్చింది. 1965 యుద్ధం తీవ్రస్థాయికి చేరిన సమయంలో పాకిస్థాన్- అమెరికా, భారత్- అమెరికా మధ్య జరిగిన పలు దౌత్య కార్యక్రమాలు జరిగాయి. యుద్ధంలో పాక్ ఓటమి దశకు చేరిన సమయంలో నాటి పాక్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, విదేశాంగమంత్రి జుల్ఫీకర్ అలీ భుట్టోలను పాక్‌లో అమెరికా రాయబారి వాల్టర్ ప్యాట్రిక్ మెక్‌కోటే కలిసి యుద్ధ విరమణకోసం చర్చలు జరిపారు. ఈ దశలో ఐక్యరాజ్య సమితి పాక్‌తో విరమణ ఒప్పందాన్ని ప్రతిపాదించింది. ఈ దశలో ఒప్పందానికి అంగీకరించే విధంగా శాస్త్రిపై తాష్కెంట్‌లో తీవ్ర ఒత్తిళ్లు వచ్చాయన్న ఆరోపణలు ఉన్నాయి. 1965 లో పాకిస్తాన్తో కాల్పుల విరమణ ప్రకటించిన తరువాత, శాస్త్రి, అయుబ్ ఖాన్ తాష్కెంట్ లో జరిగిన ఒక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. 1966 జనవరి 10న ఒప్పందాలపై సంతకాలు చేసిన మర్నాడే జనవరి 11న ఆయన హృద్రోగంతో అక్కడే మృతి చెందాడు. ఓ దేశాధినేత అదీ మరో దేశానికి అతిథిగా ఒప్పందాలపై సంతకాలు చేసేందుకు వెళ్ళి అక్కడే అసహజ, అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం చరిత్రలో అంతకు ముందెప్పుడూ లేదు. ఈ మరణం హృద్రోగం వల్ల సంభవించిందని సోవియట్ ప్రభుత్వం ప్రకటించింది. భారత ప్రభుత్వం దీన్నే ధ్రువీకరించింది. అనుమానాలు వ్యక్తం అయినా శాస్త్రి బౌతిక ఖాయానికి పోస్టుమార్టం నిర్వహించ లేదు. అంతకు ముందెప్పుడూ శాస్త్రికి ఎలాంటి అనారోగ్యం లేదు. విషప్రయోగం వల్లే శాస్త్రి మరణించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. శాస్త్రి ఆఖరుగా ఆయన కుమార్తె సుమన్‌తో మాట్లాడాడు. పాలుతాగి పడుకుంటానని చెప్పాడు. ఈలోగా ఫోన్‌లైన్ డిస్కనెక్ట్ అయింది. తర్వాత దాదాపు పదిహేను నిమిషాలకు పైగా సుమన్ లైన్ కోసం ప్రయత్నించింది. ఆ తర్వాత లైన్ దొరికింది కానీ శాస్త్రి ఎత్తలేదు. సోవియట్‌కు చెందిన ఓ అధికారి ఫోన్ ఎత్తాడు. మీ తండ్రిగారు ఇప్పుడే మరణించారని సుమన్‌కు చెప్పాడు. అంతవరకు ఎలాంటి అరోగ్యకర ఇబ్బందుల్లేని వ్యక్తి 15 నిమిషాల్లో మృతి చెందినట్లు చెప్పాదంపై సందేహాలు ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయి. శాస్త్రి వెంట ఆయన వ్యక్తిగత వైద్యుడు ఆర్ఎన్ చుగ్ కూడా తాష్కంట్ వెళ్ళాడు. అతనూ పక్కగదిలోనే ఉన్నా, కనీసం శాస్త్రికి గుండెపోటు వచ్చిందన్న విషయాన్ని ఆయనకు కూడా సోవియట్ అధికారులు వెల్లడించలేదు. మరణించిన తర్వాతే ఆ విషయాన్ని చెప్పారు. భారత్‌కు తెచ్చిన శాస్త్రి భౌతిక కాయం నీలంరంగులోకి మారి ఉంది. శరీరంపై కొన్ని గాట్లు కూడా గమనించినట్లు ఆయన భార్య లలితాశాస్త్రి గుర్తించారు. శాస్త్రి విష ప్రయోగం వల్ల మరణించాడని ఆయన భార్య లలితా శాస్త్రి ఆరోపించింది. 1978 లో క్రాంత్ ఎం.ఎల్.వెర్మా హిందీలో "లలితా కె ఆంసు" పేరుతో పుస్తకాన్ని రాసి ప్రచురించాడు. ఈ పుస్తకంలో శాస్త్రి మరణం గురించి విషాద కథ లలిత శాస్త్రిచే వ్యాఖ్యానించ బడింది. ఆయన మరణం చుట్టూ ఇప్పటికీ సందేహాలు ఉన్నాయి. ఆయన కుమారుడు సునీల్ శాస్త్రి, తండ్రి మరణానికి వెనుక ఉన్న మర్మాన్ని తెలియ చేయ వలసినదిగా ప్రభుత్వాన్ని కోరాడు. 1966 లో ఆయన మరణం తరువాత భారత దేశానికి తీసుకువచ్చిన భౌతిక కాయంపై నీలం రంగు మచ్చలు, కొన్ని గాట్లు ఉన్నట్లు అనుమానాలను వ్యక్త పరిచాడు. పోస్టు మార్టం చేయ బడనప్పటికీ శరీరంపై గాట్లు ఏర్పడానికి కారణాన్ని గూర్చి అడిగాడు. శాస్త్రి మనవడు సంజయ్... తమ తాతకు తాష్కెంట్‌లో హొటల్ బుక్ చేయాలనుకుని, ఆయనకు సోవియట్ ప్రభుత్వం ఒక కాటేజ్ కేటాయించిందని, అందులో టెలీప్రింటర్, టెలిఫోన్ కూడా లేవని పేర్కొన్నారు. మృతదేహం దిల్లీకి వచ్చినప్పుడు చూస్తే ఆయన నోరు, ముక్కు నుంచి రక్తం కారడం కనిపించిందని, ఆయన ఒంటిపై గాట్లు ఉన్నాయని, అమ్మమ్మ నెయ్యిలో ఆయన చేతులను ముంచిం పెదాలకు నెయ్యి పూస్తే నెయ్యి నీలిరంగులో కనిపించిందని, ఆయన వ్యక్తిగత డైరీ, ఆయన రోజువారి కార్యక్రమాలను రాసుకొనే యాక్షన్ ప్లాన్ పుస్తకం కనిపించలేదని సంజయ్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. 1977లో శాస్త్రి మరణంపై దర్యాప్తుకు ఓ కమిటీని నియమించారు. ఈ కమిటీ ముందు వాంగ్మూలం ఇచ్చేందుకు డాక్టర్ చుగ్ బయలు దేరాడు. కారులో ఢిల్లీ వైపు ప్రయాణిస్తుండగా ఎదురుగా ఓ లారీ వచ్చి ఢీ కొనగా, చుగ్ అక్కడి కక్కడే మరణించాడు. అలాగే శాస్త్రి వ్యక్తిగత సేవకుడు రామ్‌నాథ్ కూడా ఆయనతో పాటు తాష్కంట్ వెళ్ళాడు. మృతదేహం వెంటే ఆయనా తిరిగొచ్చాడు. ఆయనను కూడా కమిటీ సాక్షిగా పరిగణించింది. వాంగ్మూలం నమోదుకు పిల్చింది. మోతీలాల్ నెహ్రూ మార్గ్‌లోని తన నివాసం నుంచి ఆయన ఒక్కడుగు బయట కేయగానే ఎదురుగా ఓ వాహనం వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రామ్‌నాథ్ రెండు కాళ్ళు నుజ్జునుజ్జు అయ్యాయి. తలకు బలమైన గాయాలయ్యాయి. ఆయన గతాన్ని మర్చిపోయాడు. తాష్కెంట్ ఒప్పందం గూర్చి శాస్త్రి రష్యా వెళ్ళిన తరువాత పాకిస్థాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ నుండి పాకిస్థాన్ భవిష్యత్తులో భారత్ పై బలగాలను ఎప్పుడూ ప్రయోగించ రాదనే వాగ్దానాన్ని కోరాడు. కానీ చర్చలు కొనసాగలేదు. తరువాత రోజు శాస్త్రి మరణించాడు. భారత ప్రభుత్వం ఆయన మరణం గురించి ఎటువంటి సమాచారం అందించలేదు. భారత దేశంలో ఈ కుట్ర జరిగే సాధ్యాసాధ్యాలను "అవుట్ లుక్ మ్యాగజైన్" ప్రచురించింది. 2009లో దక్షిణాసియాపై సిఐఏ దృష్టి పేరిట అనుజ్‌ధార్ అనే రచయిత పుస్తకం రాసేందుకు ఉపక్రమించాడు. ఇందుకోసం శాస్త్రి మరణానికి సంబంధించిన పత్రాలు కావాలంటూ సమాచార హక్కు చట్టం క్రింద భారత ప్రధాని కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నాడు. వీటి జారీకి పిఎమ్ఓ నిరాకరించింది. పైగా ఈ పత్రాల జారీ భారత సార్వ భౌమత్వానికి, అంతర్గత భద్రతకు, ఆర్థిక ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. సిఐఎ ప్రమేయాన్ని కూడా తక్కువగా అంచనా వేయలేం. పైగా ఆ సమయంలో సిఐఎలో డైరెక్టర్ ఆఫ్ ప్లాన్స్‌గా ఉన్న రోబర్ట్ క్రోలీ అమెరికాకు చెందిన గ్రెగరీడగ్లస్ అనే జర్నలిస్ట్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ శాస్త్రితో పాటు భారత అణు పితామహుడు డాక్టర్ హెూమీబాబా మరణాలకు సిఐఎ ప్రణాళికలు రచించి అమలు చేసిందని వెల్లడించారు. అయితే తన మరణానంతరమే ఈ ఇంటర్వ్యూను ప్రచురించాలని ఆయన డగ్లస్‌ను కోరాడు. శాస్త్రి, హెూమీబాబా మరణాలు ఒకే నెలలో జరిగాయి. రెండింటికి మధ్య రెండు వారాల వ్యవధే ఉంది. పైగా ఈ రెండు దేశానికి వెలుపలే చోటు చేసుకున్నాయి. 60వ దశకంలో అమెరికాకు సహకరించని వివిధ దేశాల నేతల్ని హతమార్చడం సిఐఎ పనిగా పెట్టుకుంది. దీనిపై కేంద్రం రాజ్‌నారాయణ్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యయనం నివేదిక ఇప్పటివరకు వెలుగు చూడలేదు. ఆఖరికి ఇది భారత పార్లమెంట్ లైబ్రరీలో కూడా అందుబాటులో లేదు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# దేశ పురోగతి మహిళల స్వయం ఉపాధితోనే సాధ్యం

● ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



**కుత్బుల్లాపూర్, జనవరి 10 (నినాదం న్యూస్)**
భారత దేశ పురోగతి మహిళల స్వయం ఉపాధితోనే సాధ్యమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లో గల భూదేవి మహిళా పరపతి సంఘం, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం సంయుక్త అధ్వర్యంలో నిర్వహించిన టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణా తరగతుల సర్టిఫికెట్స్ ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద స్థానిక కార్పొరేటర్ కే. జగన్‌తో ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు మగవారికి ఏ మాత్రం తగ్గరు అన్నట్టుగా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం చాలా సంతోషకరమన్నారు. మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడడంలో ఇలాంటి శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఇటువంటి శిక్షణా తరగతుల ద్వారా మహిళలు స్వయం ఉపాధి చెందుతూ పది మందికి మార్గం చూపేవారుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ వేణు యాదవ్, డైరెక్టర్లు బండ అనితా మహేందర్, ఈ .వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణా గౌడ్, సయ్యద్ రషీద్, విఠల్ ముదిరాజ్, యువ నాయకులు జైహింద్, బాల క్రిష్ణ, త్రివేణి, మధు, దాసు, భూదేవి మహిళా పరపతి సంఘం అధ్యక్షురాలు త్రివేణి దేశినేని, దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రం స్కిల్ డెవలప్మెంట్ లక్ష్మి కుమారి, మోవో (మూవింగ్ ఉమెన్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ సుబ్రా, భారతీయ యువ శక్తి ఎన్జీఓ ట్రస్ట్ ప్రతినిధి లక్ష్మీకాంత్, కార్డ్ ఇంచార్జి స్కిల్ డెవలప్మెంట్ లక్ష్మణ్, హోదర్షక్ సంస్థ ప్రతినిధి సత్యవాణి, పి.ఎల్.ఎన్.సీ. ట్రస్ట్ ప్రతినిధి ప్రత్యూష, భాగ్యలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి మాణిక్య చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి జన్మదిన వేడుకలు

● వినోద్‌యాదవ్ సమక్షంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్, అన్నదాన కార్యక్రమాలు నిర్వహణ





**మల్కాజిగిరి, జనవరి10 (నినాదం న్యూస్)**
మౌలాలి డివిజన్ లోని మౌలాలి చౌరస్తా వద్ద మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్, కంటెస్టెంట్ కార్పొరేటర్ పోతుల ఉమామహేశ్వరి యాదవ్ ల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బ్లడ్ డొనేషన్ ప్రోగ్రామ్ ను ఏర్పాటు చేసి, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ప్రజా సేవలో ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ సేవ చేస్తున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని పదవులు పొంది ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు అరుణ్ గౌడ్, హమీద్ భాయ్, మాజర్ భాయ్, వెంకటేష్, ముక్తార్ భాయ్, బిసిడీ చరణ్, ప్రేమ్ కుమార్, సంపత్ గౌడ్, నర్సింగ్ రావు, సలీమ్, భీమ్ రాజ్, ఫరూఖ్ అలీ, చుంకు శ్రీనివాస్, విజయ్ గౌడ్, అజయ్, గడ్డం సత్తన్న, కృష్ణన్న, కుమార్, పరమేష్, శ్రీనివాస్(కాలనీ), అరుణ్, రమేశన్న, హరీష్, నాని, తనీష్, అశోక్, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## చాదర్‌కు ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**కాప్రా, జనవరి 10(నినాదం న్యూస్)**
ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ విభాగం, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ భద్రుద్దిన్ ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గాకు తీసుకెళ్తున్న చాదర్ కి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, మైనార్టీ నాయకులు, చర్లపల్లి డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ విషయంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం

● కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ రగడ..



**సదాశివపేట, జనవరి 10(నినాదం న్యూస్):** బుధవారం సదాశివపేటలోని స్థానిక ఐబి లో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రోటోకాల్ పాటించకుండా కాంగ్రెస్ నేతలను స్టేజ్ పైకి ఎలా పిలుస్తారని నిలదీసిన బిఆర్ఎస్ నేతలు , దీనితో వాగ్వాదం పెరిగి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం, సోనియమ్మ ఇచ్చిన హామీలను, ఆరు గ్యారంటీలను ప్రజల మధ్యకు తీసుకెళ్లాలని ప్రతి కార్యకర్తకు తెలియజేశారు . బిఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నెల రోజులు గడవకముందే అత్యుత్సాహం చూపిస్తున్నారని ఇరువర్గాలు ఘర్షణకు దిగారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం 100 రోజులలో ఆరు పథకాలను అమలు చేసి తీరుతుందని వారు సభ ముఖంగా తెలియజేశారు. బిఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చూసి నిద్ర కూడా పట్టడం లేదని వారు ధ్వజమెత్తారు. ఇందులో అధికారుల లోపం ఉందని కూడా తెలుస్తుంది. స్థానిక ఎమ్మెల్యే అయిన చింతా ప్రభాకర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లు కానీ హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలు వారికి నమ్మి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేటట్లు చేస్తే వారు కళ్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, రైతులకు రుణమాఫీ తో పాటు , వడ్ల కొనుగోలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామన్నారు. పంట పెట్టుబడి కింద 15 వేల రూపాయలు ఇస్తామన్నారు. గ్యాస్ సిలిండర్ కి 500 రూపాయలు ఇస్తామన్నారు. ఈ పథకాలు అన్నిటిని మేము స్వాగతిస్తున్నాము . వీటిని సత్వర సమయంలోనే ప్రజలకు అందుబాటులో తేవాలని కోరుతున్నాను. దళితులకు బిఆర్ఎస్ ప్రభుత్వం పది లక్షల రూపాయలు ఇస్తే, ఆ పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 12 లక్షలు ఇస్తామన్నారు, 12 లక్షలు కాదు 12 రూపాయలు కూడా ఇవ్వకుండా పథకాన్ని పూర్తిస్థాయిలో ఆపేశారు. దళితులకు దళిత బంధు పూర్తిస్థాయిలో ఇవ్వాలని కోరుతున్నాం అన్నారు. బీసీలకు బీసీ బంధు చెక్కులు రెడీ ఉన్న అవి ఓల్డ్ లో పెట్టారు అన్నారు. 100 రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇస్తామన్న పథకాలను ఇవ్వాలని , ప్రజలకు అన్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు. గతంలో ఎమ్మెల్యే ఉన్న జగ్గారెడ్డి ఏ ప్రభుత్వ కార్యక్రమానికి ప్రోటోకాల్ పరంగా హాజరు కాలేదు, కానీ నేను ఓడిపోయిన సరే కార్పొరేషన్ ఛైర్మన్ పదవి వచ్చాకే ప్రోటోకాల్ పరంగా ప్రతి కార్యక్రమాన్ని ముందుండి నడిపించాను . వారు కూడా ప్రోటోకాల్ పరంగా నడవాలని అత్యుత్సాహం చూపొద్దని ఘాటుగా చింత ప్రభాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, ఎంపీపీ తొంటా యాదమ్మ, జెడ్పీటీసీ గడిల శ్రీదేవి రాంరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ చింత గోపాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు మున్సిపల్ కౌన్సిలర్ లు,అధికారులు, బిఆర్ఎస్ ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారికి సన్మానం



**కాప్రా, జనవరి 10(నినాదం న్యూస్):** ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున ఘన విజయం సాధించిన బండారి లక్ష్మారెడ్డి ని శుభోదయ నగర్ కాలనీ అధ్యక్షులు బి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే బండారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి సాయి శక్తులకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్, డివిజన్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిట్‌లో తాటిపల్లి పాఠశాలకు బహుమతి



**మునిపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్):** ఈనెల 8 నుంచి 10 వరకు జిల్లా కేంద్రమైన సెయింట్ ఆంథోనీ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు మునిపల్లి మండలంలోని తాటిపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల బహుమతి పొందింది. జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిట్ ప్రదర్శించిన ఉపాధ్యాయురాలు సుశీల ఉత్తమ ప్రతిభ కనబరిచారు. బుధవారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ చేతుల మీదుగా ప్రశంస పత్రం షీల్డ్ పొందారు. జిల్లా స్థాయిలో ఉత్తమ పద్యం కనబరిచిన తాటిపల్లి ప్రధానోపాధ్యాయురాలు సుశీలకు టి పి టి ఎఫ్ మునిపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నీలి లక్ష్మణ్, ఫిరంగుల గోపాల్, టీం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 25 లోగా సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి , జనవరి 10 (నినాదం న్యూస్):** ఈ నెల 25 లోపు సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్ ) లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి రైస్ మిల్లర్లకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో, రైస్‌మిల్లర్లు, సంబంధిత అధికారులతో 2022-23 ఖరీఫ్ ,రబీ సీజన్ల కు సంబంధించి సిఎంఆర్ రైస్ డెలివరీపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లు వారిగా ధాన్యం ఎంత కేటాయింపు జరిగింది, ఇప్పటి వరకు అందజేసిన సి ఎం ఆర్, ఇంకనూ అంద జేయాల్సిన దానిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని త్వరిత గతిన మిల్లింగ్ చేసి ఎఫ్‌సిఐ కు బియ్యం నిల్వలు అందించేలా రైస్ మిల్లర్లు సహకరించాలన్నారు. 25 లోగా సిఎంఆర్ డెలివరి చేయాలని ఆదేశించారు. ఇట్టి విషయమై అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైస్ మిల్లుల వారీగా పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాలని అధికారులకు తెలిపారు. మిల్లర్లు పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు మిల్లింగ్ జరపాలన్నారు. ఇంకా ఇవ్వాల్సిన సి ఎం ఆర్ మేరకు రోజు వారి ప్రణాళికతో మిల్లింగ్ జరిపి డెలివరీ చేయాలని మిల్లర్ల కు సూచించారు. సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాన్ని చేరుకోని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, నిర్ణిత సమయంలోగా అందజేయని వారిపై 6 ఏ కింద కేసులు బుక్ చేస్తామని, మిల్లును బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఖరీఫ్ కు సంబంధించి మిల్లర్లు జనవరి 25 లోగా అందించేలా రోజువారి లక్ష్యాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రబీ కి సంబంధించి ఇప్పటి వరకు 34 శాతం మాత్రమే సీఎంఆర్ పూర్తయిందని, మరింత వేగవంతం చేయాలని సూచించారు. కొందరు రైస్ మిల్లర్లు మిల్లింగ్ అవుతున్నప్పటికీ సి ఎం ఆర్ ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సి ఎం ఆర్ ఇవ్వడంలో విఫల మవుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అడిగారు. డి టి సి ఎస్ లకు కేటాయించిన మిల్లులలో మిలింగ్ పూర్తి చేయించి సీఎంఆర్ పెట్టించాల్సిన బాధ్యత డిటిసిఎస్ లదేనన్నారు. ఇట్టి విషయమై ప్రత్యేక దృష్టి సారించి సీరియస్ గా పని చేయాలని ఆదేశించారు. రోజువారి నివేదిక పెట్టాలని డి టి సి ఎస్ లకు సూచించారు. ప్రైవేట్ ధాన్యం మిల్లింగ్ జరగరాదని స్పష్టం చేశారు. 2022-23 ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన కమిషన్‌ను 10 రోజుల్లోగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి ,జిల్లా పౌరసరఫరాల అధికారిణి వనజాత, సివిల్ సప్లై స్ డిఎం సుగుణ బాయ్, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,జిల్లా సహకార శాఖ అధికారులు, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు , రైస్ మిల్లర్లు, డిటిసిఎస్‌లు పాల్గొన్నారు.

## సీఎం రివ్యూ సమావేశంలో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 10 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రివ్యూ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొలను హనుమంత రెడ్డి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## జీడిమెట్ల నూతన సిఐ శ్రీనివాస్ రావుకు సన్మానం



**కుత్బుల్లాపూర్, జనవరి 10 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును సిపిఐ సిపిఎం ఏఐటియుసి సిఐటియు నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు స్వామి,శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్, సీఐటీయూ నాయకుడు దేవదానం, డివై ఎఫ్ ఐ నాయకులు అంజయ్య,సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాము,మహిళా సంఘం నాయకురాలు స్వాతి,హమాలి సంఘం నాయకులు నర్సింహారెడ్డి, కనకయ్య, సునీల్,శేఖర్ ,సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నా విజయానికి తోడ్పాటునందించిన ప్రతీ ఒక్కరికీ రుణపడి ఉంటాను

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్, జనవరి 10 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126-జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్, కూన మహాలక్ష్మి నగర్, రాజీవ్ గృహకల్ప, భూదేవి హిల్స్ నందు ఎమ్మెల్యే కేపీ వివేకానంద బుధవారం 3వ రోజు కృతజ్ఞత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట్లాది రూపాయల నిధులతో గత తొమ్మిదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి మీ ఇంటి బిడ్డగా నాకు ఇంతటి అఖండ విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. 3వ రోజు కృతజ్ఞత యాత్ర ప్రారంభం సందర్భంగా షిరిడి హిల్స్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం హ్యాట్రిక్ విజయాన్ని సాధించిన ఎమ్మెల్యే ను కాలనీవాసులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల ముఖ్య నేతలు, అసోసియేషన్ సభ్యులు, పార్టీ శ్రేణులు, కార్పొరేటర్ కే.జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఛైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కృష్ణా గౌడ్, సయ్యద్ రషీద్, విఠల్ ముదిరాజ్, యువ నాయకులు జైహింద్, బాలకృష్ణ, మధు, దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి జన్మదిన వేడుకలు



**మల్కాజిగిరి, జనవరి 10(నినాదం న్యూస్):**



మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదినోత్సవ సందర్భంగా నేరేడ్ మెట్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ, వారికి అండగా నిలుస్తున్నటువంటి మైనంపల్లి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ముందుకు సాగాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్ మహేష్, యాది, రాజు, ఇందిరా, రాఘవన్, కుట్టి శ్రీను, చాకో, సాయిబాబా, ప్రభ, రాజేష్, గోకుల్, మోహన్, అర్వరాజు, మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్ జాన్సన్, బబ్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి వ్యక్తికి తీవ్రగాయాలు



**ఆళ్లపల్లి, జనవరి 9 నినాదం న్యూస్** మూలమలుపు వద్ద బైకు అదుపుతప్పి ఓ వ్యక్తికి తీవ్ర గాయాల పాలైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే అదవిరామవరం గ్రామానికి చెందిన పాయం లక్ష్మయ్య కూరగాయల నిమిత్తం కోసం మర్కోడు వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో మూలమలుపు వద్ద బైక్ తృటి తప్పి తాటి కమ్మలు చెట్ల సందుల నుంచి గోతిలోకి దూసుకెల్లడంతో వ్యక్తి త్రీవ గాయాల పాలయ్యాడు అటువైపు వెళు తున్నటువంటి గ్రామస్తులు చూసి వెంటనే 108 సమాచారం ఇవ్వడంతో ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చేయూతనిచ్చిన సుధారాణి....

- వృద్ధులకు రగ్గుల పంపిణీ



**సత్తుపల్లి, జనవరి 10(నినాదం న్యూస్):** సత్తుపల్లి పట్టణానికి చెందిన సుధా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కొనకళ్ళ సుధారాణి ఆధ్వర్యంలో బుధవారం వేంసూరులోని ప్రగతి నగర్ లో 20 మందికి రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ ప్రస్తుతం చలిగాలులు విపరీతంగా వివరిస్తున్నా యని వీటివల్ల వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వారి కష్టాలు చూడలేక ప్రగతి నగర్ లో 20 మంది వృద్ధులకు సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ చేశామన్నారు. అనంతరం వారికి ఆరోగ్యపరంగా సలహాలు, సూచనలను సుధారాణి వారికి చెప్పారు. కోవిడ్ సమయంలోనూ వేంసూరు మండలంలో సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇతోధికంగా సేవా కార్యక్రమాలు నిర్వహించినట్టు సుధారాణి పేర్కొన్నారు.

## యువత వ్యసనాలకు బానిసలు కావద్దు

- సత్తుపల్లి సి.ఐ మోహన్ బాబు



**సత్తుపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్):** విజ్ఞానం కలిగిన నేటి యువత అజ్ఞానుల దుర అలవాట్లకు లోనై వ్యసనాలకు బానిసలు కావద్దని సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.మోహన్ బాబు ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మోహన్ బాబు మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో అపారమైన విజ్ఞానం కలిగిన ప్రజలు, యువత ఉన్నారని కొంతమంది వ్యక్తులు వారి జీవన ఉపాధి కోసం ప్రభుత్వం నిషేధించిన గంజాయిని విక్రయిస్తున్నారని క్షణికావేశానికి లోనై మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల ఆ మత్తులో కుటుంబానికి సమాజానికి ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తిస్తారని అన్నారు. కొంచెం కొంచెం గా మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవడం వలన మత్తులో ఆనందం అనిపించొచ్చు ఏమో కానీ జీవితంలో శాశ్వతంగా ఆనందాన్ని కోల్పోతారన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు ఎన్నో కొత్త విషయాలు తెలుసుకుంటున్నారన్నారు. మనకు ఉన్న మేధాశక్తి దేశానికి, రాష్ట్రానికి, సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని వ్యక్తిగతంగా, కుటుంబం, సమాజం నష్టపోయే విధంగా ఉండకూడదు అన్నారు. మనకు ఉన్న తెలివితేటల్ని వ్యాపార రంగంలో, వ్యవసాయ రంగంలో, ఉద్యోగ, విద్య రంగంలో దృష్టి పెట్టి అభివృద్ధి సాధించి, కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కోడిపందాలు పేకాట నిర్వహణ స్థావరాలపై దాడులు చేసి గత వారం రోజుల నుంచి 30 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. పేకాట కోడిపందాలు నిర్వహించే నిర్వాహకులతో పాటు పాల్గొనే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సంక్రాంతి పండుగకు కోడిపందాలు పేకాట నిర్వహణ ఎక్కువగా జరిగే అవకాశం ఉండడం వలన అలాంటి వ్యక్తులపై నిఘా ఉంచుతామన్నారు.

## సమాచారం మాకు బహుమతి మీకు

- మావోయిస్టులను నిర్మూలిద్దాం..
- ఎస్సై రతీస్



**ఆళ్లపల్లి, జనవరి 10 నినాదం న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ఆదివాసుల అభివృద్ధికి అడ్డుకట్ట వేసే మావోయిస్టులను నిర్మూలించాలని మావోయిస్టులను గుర్తించే వారి ఫోటోలను రహదారుల వెంబడి పలు గ్రామాల్లోని ప్రహరీ గోడలకు వాల్ పోస్టర్లను అంటించామని స్థానిక ఎస్సై రతీస్ ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమాన స్పందనంగా అపరిచిత వ్యక్తులు ఎవరైనా ప్రదేశంలో కనిపించినట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే పోలీస్ స్టేషన్ సమాచారం తెలపాలని సూచించారు అసాంఘిక వ్యక్తుల అభివృద్ధికి ఆటంకమే గాని ప్రయోజనం లేదని ఇట్టి విషయాన్ని తెలుసుకుని అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ...



**కారేపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యాతండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ భూక్య శివలాల్ మాతృమూర్తి భూక్యా లాలి (90) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కారేపల్లి మండల జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్,మాజీ మండల అధ్యక్షుడు భూక్యా చందు నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతురాలి కుమారులైన ఫీల్డ్ అసిస్టెంట్ భూక్యా వెంకోజీ,భికోజి లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వెంట మాజీ సర్పంచ్ భర్త బిఆర్ఎస్ నాయకుడు భగవాన్ లాల్,వార్డు సభ్యులు శోభన్ బాబు,గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్, గ్రామ బిఆర్ఎస్ యువ నాయకులు బానోత్ రవి, వెంకట్రామ్,గుగులోత్ శివ, అంగోత్ కుమార్ నాయక్,ఇస్లావత్ కృష్ణ,జర్పల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకులం కాదు సేవకులం

- ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం మాది
- బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిని బయటకు తీస్తాం
- కూసుమంచి సభలో కామెంట్స్ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**పాలేరు, జనవరి 10(నినాదం న్యూస్):** కూసుమంచిలోని పాలేరు నియోజక వర్గ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీటింగ్ లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్ చేశారు. ఎన్నికల ముందు బి ఆర్ ఎస్ పార్టీ ఖమ్మం జిల్లాలో ఏ మీటింగ్ పెట్టిన కేసీఆర్ డబ్బు అహంకారం తో ఉన్న వారిని గెలిపించొద్దనే స్లోగన్ ఇచ్చారని అవేదన తో మాట్లాడారు. మనం అధికారంలో ఉన్నామా,ముఖ్యమంత్రి గా చేసామా,ప్రజల సొమ్ము దోచుకున్నామా,తెర వెనుక వేలాది కోట్లు సంపాదించామా డబ్బు విరజిమ్మడానికి.ప్రజలు వివేకంతో పది సంవత్సరాలు పాలించి ప్రజల గోడు పట్టని ప్రభుత్వాన్ని దించి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులం ప్రజల కష్టాలు తీర్చడానికి ప్రజల సేవకులుగా పనిచేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం 6లక్షల 71 వేల కోట్ల అప్పులు చేసిందని ఆర్థిక



మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేస్తే అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులు ప్రవర్తించిన తీరు మీరు చూసారని ఈ ప్రభుత్వం నిబద్ధతతో ఉందని. ప్రజల కష్టాల్లో పాలు పంచుకునే ప్రభుత్వం తప్ప మాయమాటలు చెప్పే ప్రభుత్వం కాదన్నారు.ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పాము ఈరోజు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి సమీక్ష చేస్తున్నారు.గత ప్రభుత్వం లో చేసిన తప్పులు కనపడతాయాని ఫైళ్లను మాయం చేసే కార్యక్రమం చేపడితే ఆ ఫైళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని మీరు తప్పు చేయకపోతే ఫైళ్లను మాయం చేయాలని ఎందుకు చూసారని ప్రశ్నించారు. ఆనాటి ప్రభుత్వం



ప్రభుత్వ ఆస్తులను వారి తొత్తులకు కట్టబెట్టారు.ఇప్పటికే ఖమ్మం లో రెండు మూడు అంశాలను కలెక్టర్ బయటకు తీశారు.ప్రభుత్వ ఆస్తులను ప్రజలకు చెందే విధంగా చేయడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఉందని కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ మనోధైర్యం తో గౌరవం గా ఉండి మీ కృషితో తెచ్చుకున్న ఇందిరమ్మ రాజ్యంలో మీరందరూ భాగస్వామ్యులయి అందరం ప్రజల కోసం పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పొంగులేటి పి ఆర్ ఓ సురేష్, రైట్ చాయిస్ సెమినార్ లో ఆకెళ్ళ రాఘవేంద్ర, ప్రొఫెసర్ చింతా గణేష్, ప్రసన్న హరికృష్ణ పాల్గొన్నారు.

## మిర్చి ధర తగ్గుదలపై మంత్రి తుమ్మల ఆరా..

- సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశం
- మిర్చి మార్కెట్‌ను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ మధుసూదన్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 10(నినాదం న్యూస్) :** ఖమ్మం మిర్చి మార్కెట్ తో పాటు రాష్ట్రంలోని మిగతా మార్కెట్లలో జరిగే అమ్మకాలు,కొనుగోళ్లపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టి సారించారు. వ్యాపారస్తులు సిండికేట్ గా మారి మిర్చి ధర తగ్గుదల కు పాల్పడుతున్నారని రైతుసంఘం నాయకులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మిర్చి మార్కెట్లలో పడిపోతున్న ధరల గురించి రాష్ట్ర వ్యవసాయ, చేనేత,మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఆరా తీశారు. మార్కెట్లలో ఎలాంటి అవక తవకలు తావులేకుండా, ధరలు క్షీణించ కుండా చూడాలని , రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని అగ్రికల్చర్ మరియు మార్కెటింగ్ శాఖాధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి మిర్చి కొనుగోళ్లు పరిశీలించారు. మిర్చి రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు సరియైన తేమ, నాణ్యమైన మిర్చిని అమ్మకానికి తెచ్చి మంచి ధర పొందాలన్నారు. జిల్లాలో 2023-24 సంవత్సరంలో ఉద్యానవన శాఖ అంచనా ప్రకారం రైతులు 92,274 ఎకరాల్లో మిర్చి సాగుచేసినట్లు, 23,06,860 క్వింటాళ్ల మిర్చి దిగుబడి రానున్నట్లు తెలిపారు. ఇంతవరకు మార్కెట్ కమిటీల ద్వారా 66,840 క్వింటాళ్ల మిర్చి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి ఎంఐపి రమణ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి బజారు, అధికారులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులను పాఠశాలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులదే

- ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాషా



**ఆళ్లపల్లి, జనవరి 10 నినాదం న్యూస్** ఏజెన్సీ ప్రాంతంలో స్థానికంగా నివాసం ఉన్నా ఫలితం లేకుండా పోతుంది... ఎంపీపీఎస్ జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాషా ఓ ప్రకటనలో తెలిపారు ప్రస్తుత విద్యా సంవత్సరంలో జనవరి ,ఫిబ్రవరి, మార్చ్ మూడు నెలలు అత్యంత కీలకమని, ఈ మూడు నెలల కాలంలో విద్యార్థులను ఖచ్చితంగా పాఠశాలకు పంపించడం తల్లిదండ్రుల బాధ్యత, పాఠశాలకు రాని విద్యార్థులను ఊరిలో తిరగనివ్వకుండా పాఠశాలకు పంపించే బాధ్యత ఊరి పెద్దలదని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాష ,జాకారం గ్రామంలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారికి తెలియజేస్తూ, అభ్యర్థిస్తున్నారుఅనారోగ్య కారణాల పేరు చెప్పి, తల్లిదండ్రుల నిర్లక్ష్యం ,ఊరి పెద్దల బాధ్యతారాహిత్యం వల్ల పిల్లలు విద్యకు దూరమవుతున్నారని, చిన్న, చిన్న కారణాలతో పాఠశాలకు రాకుండా ఇళ్లల్లో, ఊరిలో ఇష్టారీతిగా తిరుగుతున్నారని, ఊరి పెద్దలు ,తల్లిదండ్రులు నిర్లప్తంగా వ్యవహరిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాషా తెలిపారు గతంలో జాకారం గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ కృష్ణయ్య వారి ప్రోద్బలంతో ఎన్ని ప్రయత్నాలు చేసినా తల్లిదండ్రుల్లో ఊరి పెద్దలలో మార్పు ఆవగింజంత కూడా లేదని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి అన్న సదుద్దేశంతో ఏజెన్సీ ప్రాంతంలో స్థానికంగా నివాసం ఉన్నా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని ఎంపీపీ ఎస్ జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాష వాపోయారు.

## రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం

- క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి
- ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, ఎస్సై రతీస్



**ఆళ్లపల్లి, జనవరి 10 నినాదం న్యూస్:** ఆళ్లపల్లి యూత్ ఆధ్వర్యంలో రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నీ క్రీడా పోటీలను స్థానిక ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, ఎస్సై రతీష్ రిబ్బన్ కటింగ్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని క్రీడలు స్నేహ సంబంధాలు పెంపొందించేందుకు దోహదపడతాయని యువత మంచి మార్గంలో నడిచేందుకు ఈ క్రీడలు శారీరక మానసిక ప్రశాంతత నిచ్చేందుకు ఎంతో దోహదం అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య,ప్రముఖ వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు, రెండో వార్డ్ సభ్యులు మొహమ్మద్ ఖయ్యూం, ఆరిఫ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన శక్తి మహిళా మండలి సభ్యులు



**మల్కాజిగిరి, జనవరి 10(నినాదం న్యూస్)** శక్తి మహిళా మండలి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా, తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కె అనురాధ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి పాటుపడు తానని, మహిళల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు రాధిక, టి కవిత, వి శేఖర్, వి కవిత, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో సంక్రాంతి సంబరాలు



**సత్తుపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్)** తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా పట్టణంలోని గుడిపాడు రోడ్ లో గల త్రివేణి పాఠశాల నందు విద్యార్థుల తల్లిదండ్రులకు బుధవారం ముగ్గుల పోటీలు, పతంగులు తయారీ పోటీలు నిర్వహించారు. దీంతో పాఠశాల ఆవరణమంతా పండగ వాతావరణం సంతరించుకుంది. కల్చరల్ డ్రెస్ కాంపిటీషన్లో భాగంగా విద్యార్థులు హరిదాసుల వేశదారణలో అలరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆర్టిస్టు, హంస అవార్డు గ్రహీత గొడ్డేటి బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయి పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ మురళీకృష్ణ లు సక్రాంతి విశిష్టత ను, ముగ్గులు యొక్క ప్రాముఖ్యతను, వాటి చక్కదనాన్ని వివరిస్తూ పోటీల్లో పాల్గొన్న వారికి ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపల్ మిరియాల వేణుగోపాల్ మాట్లాడుతూ పండుగలకు మన జీవితంలో ప్రత్యేక స్థానం ఉన్నదని ముఖ్యంగా తెలుగు వారికి సంక్రాంతి పండుగ ముఖ్యమైనదని అందరూ సంతోషంగా పండుగను జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా గెలుపొందిన వారికి షీల్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీ పద్మ, క్యాంపస్ ఇన్చార్జి వంశీ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను ప్రశంసించిన కలెక్టర్



**ఇల్లందు, జనవరి10(నినాదం న్యూస్):** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలను సమర్థ వంతంగా విధులు నిర్వహించినందుకు గాను బుధవారం ఇల్లందు తహసీల్దార్ కోట రవి కుమార్ ను జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అలా ప్రశంసించి మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 17లోగా ఆన్‌లైన్ పూర్తి చేయాలి...

- అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్...





**కారేపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్):** ఈ నెల 17వ తేదీలోగా ప్రజా పాలన దరఖాస్తుల ఆన్ లైన్ చేసే పనులు పూర్తి కావాలని అడిషనల్ కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కారేపల్లి లోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. ఆన్ లైన్ చేసే సమయంలో ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా చూడాలని అన్నారు. 41 పంచాయతీల్లో వచ్చిన దరఖాస్తుల పూర్తి వివరాలను తాహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్ లను అడిగి తెలుసుకున్నారు.

# పట్టభద్రుల ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

- ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, జనవరి 10 (నినాదం న్యూస్)**
అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటర్ నమోదు చేసుకునేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని రాబోయే ఎం ఎల్ సి ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకు పరకాల నియోజకవర్గం ప్రధాన భూమిక పోషించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గ్రాడ్యుయేట్స్ ఓటర్ల నమోదు కార్యక్రమం పై పరకాల లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తీన్మార్ మల్లన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య లతో కలిసి కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ముఖ్యనాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి



కార్యకర్త పనిచేయాలని అందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటర్ నమోదు చేసుకునేలా కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పరకాల చైతన్యవంతమైన గడ్డా అని బూత్ స్థాయి నుండి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నిబద్ధతతో పట్టభద్రుల ఓటర్ నమోదులో క్రియాశీలకంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీపై ఎంతో నమ్మకంతో తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ తల్లికి కృతజ్ఞతగా ప్రజలు గత ఎన్నికలలో ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అదే నమ్మకంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు.శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ బలమైన గొంతుక ఉండాలని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలపరుస్తూ పరకాల ఆత్మ గౌరవాన్ని నిలబడేలా లక్ష ఓట్లకు పైగా మెజార్టీ తో ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి .పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీను. నడికుడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్. మండల ఎంపీపీ తక్కలపల్లి స్వర్ణలత మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సన్నాహక సమావేశానికి హాజరైన మున్సిపల్ చైర్పర్సన్



**పరకాల, జనవరి 10 (నినాదం న్యూస్)**
పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మరెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాదులోనీ తెలంగాణ భవన్ లో జరుగుతున్న వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గ సన్నాహక సమావేశానికి పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ , వైస్ చైర్మన్ రేగూరి విజయ్ పాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు మడికొండ శ్రీను, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రమణారెడ్డి, పావుశెట్టి వెంకటేశ్వర్లు, దగ్గు విజేందర్ రావు హాజరయ్యారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి



**చింతపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్)**
మండలంలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన కనకటి సురేష్ యాదవ్, ప్రశాంతిల కుమారుడు బాలగంగాధర్ తిలక్ యాదవ్ జన్మదిన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి బుధవారం హాజరై చిరంజీవిని ఆశీర్వాదించారు.ఆయన జెల్ల యాదగిరి, గొల్లపల్లి గ్రామ ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్, పంచాయతీ కార్యదర్శి బాలు యాదవ్, గుణమోని కొండల్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సర్పంచ్ చాడ

**పరకాల, జనవరి 10 (నినాదం న్యూస్)**
నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక క్రీడాకారుడు యొక్క అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ యొక్క టోర్నమెంట్ చర్లపల్లి గ్రామంలో జరగడం సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో జిల్లా రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్స్ బొల్లారం అనిల్ కుమార్,శనిగరపు మహిపాల్,గంగారం శంకర్,మరియు 11వ వార్డు మేంబర్ నందిపాటి సాంబమూర్తి, శనిగరం మొగిలి, శనిగరం శ్రీనివాస్, శనిరపు సాంబయ్య, యూత్ సభ్యులు



శనిగరపు సాజన్, శ్రీపతి, చిరంజీవి, శనిగరపు రాజు, సిద్ధంకి రాజు,కొమ్ముల మైపాల్, బొల్లారం రమేష్, వెంకటేష్, నాగరాజ్, సాయి, ప్రశాంతు, అనిల్, మధుకర్, వినయ్, వెంకటేష్, మహేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందత

- ఇనుగుర్తి హై స్కూల్ 1993-94 పూర్వ విద్యార్థుల సహాయం



**కేసముద్రం, జనవరి 10 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలో ఉన్న జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 1993 94 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థులు ప్రస్తుత పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వి ఎస్ గైడ్స్ 64 మంది పిల్లలకు అందివ్వడం జరిగింది. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇంటర్ విద్యకు కూడా తమ తమ వంతు సహాయం అందించగలమని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తమ్మడపల్లి రజనీ కుమార్, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల చంద్రయ్య, పూర్వ విద్యార్థులు బొబ్బిలి మహేందర్ రెడ్డి,హనుమాన్ల యాకూబ్ రెడ్డి, ఎండి అమీర్,శ్యామల వెంకన్న, వద్దిరాజు శ్రీనివాస్, కొలిపాక నారాయణ, పెద్దూరి రమేష్, పోతుల ప్రేమ్ చందర్,కుంచాల రజిని, కొడకండ్ల సుజాత, ఈగల రజిత, ప్రధానోపాధ్యాయురాలు జే. రూపారని, పిఈటి కొమ్ము రాజేందర్, ఉపాధ్యాయులు ఏ యాకయ్య, బి దేవేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అన్ని దానాల్లో అన్నదానం గొప్పది



**కేసముద్రం, జనవరి 10 (నినాదం న్యూస్)**
అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక హెూదా కార్యదర్శి అమరలింగేశ్వరరావు అన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో బుధవారం హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ వోలం ప్రభుకిరణ్ దాతగా క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ ప్రత్యేక హెూదా కార్యదర్శి అమరలింగేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత పది రోజులుగా అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నెల రోజులపాటు నిర్వహించడం గొప్ప విషయం అని ప్రశంసించారు. స్వీకర్త సంతృప్తి చెంది ఇక తనకు చాలు అనేది ఒక్క అన్నదానం లోనే అని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్ కుమార్, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్, పాస్ట్ జడ్ సీ యర్నం శ్రీరాములు, చింతా కరుణాకర్, గ్రేడ్ 3 కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కొత్తకొండ ఆకాశ్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దీపా దాస్ మున్షీని కలిసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్)**
హైదరాబాద్‌లోని నాంపల్లి గాంధీభవన్‌లో ఏఐసిసి తెలంగాణ ఇంచార్జీ, ఏఐసిసి జనరల్ సెక్రెటరీ దీపా దాస్ మున్షీ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే, శాలువా తో సత్కరించిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపీఎస్ అధికారి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు, పింగిలి వెంకట్ రెడ్డి, సీనియర్ న్యాయవాది నిమ్మని శేఖర్ రావు, సీనియర్ నాయకులు కుందూరు వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి, యువ నాయకులు రుగ్వేద్, తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ స్పెషల్ అడ్మిషన్ల ప్రవేశాలకు నేడే చివరితేదీ

**కోదాడ, జనవరి 10 (నినాదం న్యూస్)**
ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు నేడు ఒక్కరోజు మాత్రమే అవకాశం ఉందని, అని కోదాడ లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ ఒక ప్రకటన లో తెలిపారు. ఒకే సంవత్సరం లో ఇంటర్ పూర్తి చేసుకోవచ్చని ,రాయడం చదవడం వచ్చిన వారు టెన్త్ చదవ వచ్చిని తెలిపారు.ఆసక్తి కలవారు జనవరి 11వ తేదీ వరకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 9542107771, 7981528312 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## శ్రీగోదా అమ్మవారికి అభిషేకం

**కేసముద్రం, జనవరి 10 (నినాదం న్యూస్)**
శ్రీ భూ నీలా సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం, గ్రా: అమీనాపూరం, కేసముద్రం(స్టే) నందు ఈ రోజు శ్రీ గోదా అమ్మవారికి అభిషేకం, అలంకరణలు, నూతన వధువుగా ముస్తాబు చేసి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనము జరిగినది అలాగే తేది: 12-01-2024 బుధవారం రోజున ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా కూడార్రై 108 గంగాళములతో శ్రీ రంగనాథ స్వామికి ప్రసాదం సమర్పించి ధనుర్మాస సేవలలో పాల్గొన్న దంపతులకు ఆ ప్రసాదాన్ని అందించడం జరుగును. తేది 14-01-2024 ఆదివారం ఉదయం 10-15 ని,, లకు శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం జరుగును కావునా భక్తులందరూ పాల్గొని శ్రీగోదా రంగనాథుల కృపకు పాత్రులు కాగలరు, అని నిర్వాహకులు వెల్లడించారు. ఉత్సవాలలో



ఆలయ అధ్యక్షులు వోలం మురళీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ధర్మకర్తలు వోలం రాజేశ్వర రావు,వద్దిరాజు దేవేందర్ , లక్కాకుల నర్సయ్య శ్రీ విష్ణు సహస్ర నామపారాయణ బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి...



**పరకాల, జనవరి 10 (నినాదం న్యూస్)**
నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం రూపొందించిన 2024 సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం పరకాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఫోటోలతో ముద్రించిన క్యాలెండర్ చూసి పాఠశాల ఉపాధ్యాయ బృందంను, అంగన్వాడీ టీచర్లను అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన కొనసాగిస్తున్నారని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను పెరిగే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరాడు. తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ప్రభుత్వ పాఠశాలల వైపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి , పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, ఉపాధ్యాయులు శ్రీదేవి, సిడిపిఓ భాగ్యలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్ రోజా రాణి, అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మీ,నందిపాటి సంధ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**చింతపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో జాతీయత యువత దినోత్సవం, స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి లింగాల రాకేష్ స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో యలమల గోపీచంద్, నగర వైస్



ప్రెసిడెంట్ అంకురి శ్రీకాంత్, నగర సోషల్ మీడియా ఇన్చార్జ్, యలమల హేమ సుందర్, అమితేజ్, నగర మహిళా ఇన్చార్జ్ కావ్య, అంజలి, భవిత, పావని, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## సమాజ సేవలో ఆర్యవైశ్యులు భాగస్వాములు కావాలి

**డోర్నకల్, జనవరి 10 (నినాదం న్యూస్)**
వాసవి క్లబ్ సమాజానికి చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ దొడ్డ మోహన్ రావు అన్నారు.మహుబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం వాసవి కాలనీలోని వాసవి



క్లబ్ లో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం అత్యంత వైభవంగా జరిగింది.ముఖ్య అతిథి ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ దొడ్డ మోహన్ రావు హాజరు కాగా,ఇన్స్టాలేషన్ అధికారి జిల్లా గవర్నర్ గంపా సాంబమూర్తి నూతన కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించారు.వాసవి క్లబ్ అధ్యక్షులుగా గర్రెపల్లి వెంకన్న,ప్రధాన కార్యదర్శిగా వుల్లి విజయ్ కుమార్,కోశాధికారిగా వంగవీటి కిరణ్,వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలుగా గర్రెపల్లి మంజుల దేవి, ప్రధాన కార్యదర్శిగా వుల్లి సునిత,కోశాధికారిగా వంగవీటి జ్యోతి,కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా విడియాల నూతన్ కుమార్,పబ్బాతి నాగభూషణం, గుమ్మడవెల్లి సత్యనారాయణ,వేమిశెట్టి కిషోర్ కుమార్, బోనగిరి సురేష్, రీజియన్ చైర్మన్ వంగవీటి భద్రయ్య,ఆత్మీయ అతిథులు ఉప్పల నాగేశ్వరరావు,దారం నాగేశ్వరరావు,వంగపల్లి భరత్ కుమార్,మరిపెడ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తల్లాడ వెంకట్రామారావు, గర్రెపల్లి జానకి రాములు,వుల్లి శ్రీనివాస్,వంగవీటి సుభద్ర,ఉప్పల రాంమ్మోహన్ రావు,గర్రెపల్లి శ్రీనివాస్,వెంపటి వెంకటేశ్వర్లు,ఆర్యవైశ్య పెద్దలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్)**
హైదరబాద్ లోని హెూటల్ ది ప్లాజా లో వర్ధన్నపేట వర్ధన్నపేట ఎస్సీ కాలనీకి చెందిన కె రాజేందర్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతనికి బుధవారం సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లెటర్ ను వారి కుటుంబీకులకు అందజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్ రెడ్డి, సీనియర్ న్యాయవాది నిమ్మని శేఖర్ రావు, సీనియర్ నాయకులు కుందూరు వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి, యువ నాయకులు రుగ్వేద్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన దొమ్మటి సాంబయ్య

**పరకాల, జనవరి 10 (నినాదం న్యూస్)**
నడికూడ మండలం వరికోల్ గ్రామంలో దొగ్గిల రాజకుమార్. దొగ్గిల రాజేష్ .రామంచ దినేష్. ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు వరంగల్ పార్లమెంట్ కంటెస్టెడ్ ఎంపీ దొమ్మటి సాంబయ్య గ్రామానికి విచ్చేసిన సాంబయ్య హాజరై క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. వారికి టోర్నమెంట్ నిర్వాహకులు శాలువా కప్పి సన్మానించారు,అనంతరం బ్యాటింగ్ చేసి క్రికెట్ క్రీడాకారులను ఆనందపరిచారు,ఈ సందర్భంగా దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ యువత,విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని,భవిష్యత్తులో ఇలా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి నడికూడ మండల ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే, ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు. గెలిచాము అని గర్వపడవద్దు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడాలి.ఓడిపోయినా ఓటమి విజయానికి నాందిగా భావించాలి అని అన్నారు .ఇప్పుడు ఉన్న పరిసితి లో సెల్ ఫోన్ తో అన్ని రంగాల్లో ముందు ఉన్న ఈ క్రీడాలను నిర్వహిచటం ఈ వరికోల్ గ్రామ యువత ఆదర్శమన్నారు,క్రీడాలకు ప్రోత్సహిస్తున్న మానేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమం లో పలువురు గ్రామ



ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## దళిత బంధు నిధులు విడుదల చేయాలని ధర్నా



**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్)**
దళిత బంధు అమలు చేయాలని కలెక్టరేట్ ముందు దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గత ప్రభుత్వంలో దళితులకు దళిత బంధు నిధులు ఇస్తామని అకౌంటు ఓపెన్ చేసుకోవడం జరిగిందని లబ్ధిదారులు తెలిపారు. గతంలో దళిత బంధు కింద మొదటి విడతగా 100 మందికి దళిత బంధు ఇచ్చారని రెండో విడతలో కూడా 1200 మంది దరఖాస్తు చేసుకున్నామని వారికి సంబంధించి బ్యాంకు వారు సూచనల ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన విధంగా దరఖాస్తు చేసుకున్నామని అవన్నీ సంబంధిత అధికారుల దగ్గర కలెక్టర్ల దగ్గర ఉన్నాయని తెలిపారు ఇప్పుడు వాటికి తగు విధమైన చర్యలు తీసుకొని 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని కలెక్టరేట్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో విన్నత్రపత్రాన్ని అందించారు కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయహస్తం పేరున 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామన్నారు అందుకు సంతోషిస్తున్నామని కానీ గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి దళిత బంధు అమలు అయ్యే విధంగా చూడాలని వనపర్తి నియోజకవర్గ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు కార్యక్రమంలో కోళ్ల వెంకటేష్ గంధం పరంజ్యోతి వెంకట్ పెబ్బేర్ గంధం శరవంద పానుగంటి సురేష్ గంధం విజయ్ కుమార్ గొర్ల ప్రేమ్ ఎం రాములు వడ్డేమాన్ రవి దాని చిరువాటి శంకర్ అఖిలేందర్ కొమ్ము లక్ష్మి ధరపోగు నాగరాజ్ మాలపల్లి మధు తదితరులు ఉన్నారు.

## ఎల్ఐసీ ఉద్యోగుల సమ్మె విజయవంతం




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్)**
భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం గంట పాటు సమ్మె నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్ట లో గల ఎల్ఐసి కార్యాలయం ఎదుట ఈ సమ్మె చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సక్కి సత్యనారాయణ, గంగోని శ్రీధర్, చంద్రశేఖర్, పవర్ లు మాట్లాడుతూ తక్షణమే ఉద్యోగులకు వేతన సవరణ చేయాలని, యాజమాన్యం కాలయాపన చేసే విధానాన్ని ఎండగడుతూ ఈ సమ్మె చేసినట్లు తెలిపారు. న్యూ పెన్షన్ స్కీం లో యాజమాన్యం వాట 14 శాతానికి పెంచాలని,పాత పెన్షన్ విధానాల వల్ల ఉద్యోగులందరికీ న్యాయం జరుగుతుందని వివరించారు. యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఎల్ఐసి లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి తక్షణమే నూతన రిక్రూట్మెంట్ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎన్పీఎస్ మాకొద్దు అంటూ ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సమ్మెలో బ్రాంచ్ అధ్యక్షులు సక్కి ఆనంద్ కుమార్ , కార్యదర్శి సక్కి సత్యనారాయణ కెపి శివశంకర్, పిఎస్ సామ్రాట్, గంగాధర్ ,క్లాస్ 1 ఆఫీసర్స్ ఫెడరేషన్ నాయకురాలు కల్పన , డెవలప్మెంట్ ఆఫీసర్ సంఘం నాయకులు గంగోని శ్రీధర్ , ఏడి శ్రీనివాస్ గోపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎం పాఠశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

- సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి
- పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి



**కోదాడ, జనవరి 10 (నినాదం న్యూస్)**
పట్టణంలోని ఎస్ఆర్ఎమ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి మాట్లాడుతూ పిల్లలకు బాల్యం నుంచి పండగల విశిష్టతను సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయాలని అన్నారు. ప్రస్తుత యాంత్రిక జీవనంలో మనం మన పండుగలను, సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోతున్నాం అని పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల భవిష్యత్ తరాలకు మన పండుగలు ప్రాధాన్యతను అందించిన వాళ్ళం అవుతాము అన్నారు. మూడు రోజులు జరుపుకునే సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ పిల్లలతో హరిదాసు, భోగి మంటలు, పాల పొంగళ్ళు, రంగోలి, సంక్రాంతి పాటల నృత్యలతో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేట మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం

- స్వపక్షంలోనే ఉంటూ పావులు కదుపు తున్న లీడర్లు
- 36 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసినట్లు సమాచారం
- కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాన నోటీసులు అందజేసిన కౌన్సిలర్లు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకున్న తర్వాత రాష్ట్రంలో రాజకీయాలు వేడెక్కాయి. రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలలో అవిశ్వాస తీర్మానాలు తెర మీదికి వస్తున్నాయి. నల్గొండ , నేరేడు చర్ల మున్సిపాలిటీల ను ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా సూర్యాపేట లోను మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మాన లేఖను బుధవారం కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ వెంకట్రావుకు అందజేశారు. కౌన్సిలర్లు క్యాంపునకు తరలి వెళ్లినట్లుగా తెలుస్తుంది. స్వపక్ష పార్టీకి చెందిన నాయకుడు ప్రధాన పోషిస్తున్నట్లు కనబడుతుంది.

**32 మంది కౌన్సిలర్ల మద్దతు ఉండాలి**

మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టాలంటే 32 మంది కౌన్సిలర్ల మద్దతు ఉండాలి . ఇప్పటికీ 35 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం నోటీసుపై సంతకాలు చేసినట్లు తెలుస్తుంది. గత మున్సిపల్ ఎన్నికలలో అధికార టిఆర్ఎస్ పార్టీ గెలుపొందగా జనరల్ స్థానంలో ఎస్సీ మహిళను మాజీమంత్రి జగదీశ్ రెడ్డి నియమించారు.

వార్డులలో పనులు జరగడం లేదు

వార్డులలో పనులు జరగడంలేదని అందుకే మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టినట్లుగా కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. వార్డు అభివృద్ధి ముఖ్యమని అందుకే అవిశ్వాసం వైపు మొగ్గు చూపామని కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు.

**చైర్‌పర్సన్‌గా కొండపల్లి నిఖిల రెడ్డి**

అవిశ్వాస తీర్మానం నెగ్గితే 31 వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల మున్సిపల్ చైర్ పర్సన్ గా అయ్యే అవకాశం ఉందని ఊహ గానాలు వినపడుతున్నాయి. ఈ మేరకు చాలామంది కౌన్సిలర్లు ఆమెకే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది.

**మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కక్కిరేణి శ్రీనివాస్**

కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్గా పార్టీలో చురుకైన పాత్ర



పోషిస్తున్న 44వ వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మున్సిపల్ వైస్ చైర్మన్ అయ్యే అవకాశం ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు .మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ప్రియ శిష్యుడిగా పేరు తెచ్చుకున్న ఆయన, పట్టణ వార్డు సమస్యలపై మున్సిపల్ సమావేశంలో అధికార పార్టీని ప్రశ్నించ డంలో సఫలం కావడంతో ఆయన వైపే ముగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది.

## నారాయణ పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఫైర్ స్టేషన్ అధికారి వినతి పత్రం అందిస్తున్న టిజివిపి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్)**
నగరంలో కంఠేశ్వర్ ప్రాంతంలో గల నారాయణ కార్పొరేట్ విద్యార్థుల భద్రత గాలికి వొదిలేసి ఫైర్ సేఫ్టీ నిబంధనలు తుంగలో తొక్కి ధనార్జనే ధ్యేయంగా పాఠశాల నిర్వహిస్తుందని టీజీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ , నగర అధ్యక్షులు అఖిల్ అధ్వర్యంలో నిజామాబాద్ డివిజన్ ఫైర్ స్టేషన్ అధికారి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు అగ్ని భద్రత ప్రమాణాలు పాటించాలని, పిల్లల జీవితాలతో చలగాటం ఆడోద్దని అని తెలంగాణ విద్యార్థి పరిషత్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకుండా ఇష్టానుసారం వ్యవరిస్తున్నారని అన్నారు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారిని వివరణ కోరగా పాఠశాల యాజమాన్యం ఫైర్ సేఫ్టీ కోసం దరఖాస్తు చేసుకుందని తెలిపారు. ఇదే విషయమై ఫైర్ స్టేషన్ అధికార్లను వివరణ కోరగా అటువంటి దరఖాస్తులు ఏమి పెండింగ్లో లేవని తెలిపారు. భద్రత ప్రమాణాలు పాటించకున్నా కార్పోరేట్ పాఠశాలలు రాజకీయ, ఆర్థిక పలుకుబడిని ఉపయోగించి ఈ విధంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యాశాఖ నుండి తప్పుదోవలో అనుమతులు తెచ్చుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి నారాయణ పాఠశాలలో కళాశాలలో ఇప్పటికే చదువు పేరుతో వొత్తిడి గురిచేసి అనేకమంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారనీ, ఇప్పుడు నిజామాబాద్ లో ఉన్న నారాయణ పాఠశాల ఫైర్ సేఫ్టీ ని పాటించకుండా మౌలిక సదుపాయాలు లేకుండా పాఠశాల నిర్వహిస్తోందని ఇటువంటి పాఠశాల పైన ఫైర్ సేఫ్టీ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు నిజామాబాద్ డివిజన్ ఫైర్ స్టేషన్ అధికారికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో కార్యకర్తలు అనిరుధ్ రాజు , షోహెల్ , మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

## అక్షర మా.. సలాం పాట ఆవిష్కరణ



**ఆర్మూర్, జనవరి 10 (నినాదం న్యూస్)**
ఆర్మూర్, ఆర్మూర్ మండల ఎంపీపీ పస్క నర్సయ్య తన జ్ఞానంతో రచించిన "అక్షరమా సలాం" పాట ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొని పాటను ఆవిష్కరించిన ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు ఖాసిం,తెలంగాణ యూనివర్సిటీ ఆచార్యులు కనకయ్య, బిఆర్ఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి రాజేశ్వర్ రెడ్డి, ఇతర విశిష్ట అతిథులు.విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాలండర్, డైరీ లను ఆవిష్కరించిన ఎన్డీసీసీబి చైర్మన్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోనీ సహకార కేంద్ర బ్యాంకులో డీసీసీబీ 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని పాలక వర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు చంద్ర శేఖర్ రెడ్డి, సాయి కుమార్, శరత్, శాంతిశ్వర్ పటేల్, భూమన్న, లింగయ్య, మోతీలాల్, శంకర్, ఆనంద్, నాబార్డ్ డీడీఎం ప్రవీణ్ కుమార్, ఉమ్మడి జిల్లాల డి సి ఎం సింహాచలం, బ్యాంకు %జజుూ% నాగభూషణం, డీజీఎంలు, ఏజీఎంలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్)**
జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం తాగునీటి సరఫరా తీరుతెన్నులపై కలెక్టర్ ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో సమీక్ష జరిపారు. రానున్న వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన జరపాలని సూచించారు. జిల్లాలోని ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి ఎద్దడి తెరపైకి రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని పరిశీలించి వారం రోజుల్లోపు సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన సభల సందర్భంగా పలు చోట్ల మిషన్ భగీరథ జలాలు ఇంటింటికీ సరఫరా కావడం లేదని ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తెచ్చారని అన్నారు. వేసవికాలం ఆరంభానికి ముందే నీటి సరఫరా వ్యవస్థను గ్రామాల వారీగా, ఒక్కో నివాస గృహం వారీగా చక్కదిద్దాలని హితవు పలికారు. గ్రామ సర్పంచ్ లు, కార్యదర్శులను సంప్రదించి వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. నివాస ప్రాంతాలతో పాటు అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు సమృద్ధిగా శుద్ధి జలాలు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ఎక్కడైనా సమస్యలు నెలకొని ఉంటే తమ దృష్టికి తేవాలని, ఎక్కడ కూడా నీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ రాజేంద్రకుమార్, ఈ.ఈలు రాకేష్, నరేష్, డీ.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మేయర్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్)**
నగరంలోని మున్సిపల్ కార్యాలయంలోని మేయర్ దండు నీతూ కిరణ్ మున్సిపల్, ఇంజినీర్ అధికారులు, పారిశ్యుద్ధ సిబ్బందితో బుధవారం ఆమె చాంబర్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మేయర్ మాట్లాడుతూ త్రాగు నీటి సరఫరా విషయంలో శ్రద్ధ వహించాలని నీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆధికారులను ఆదేశించారు. పారిశ్యుద్ధ పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, చెత్త నిర్వహణపై ప్రజలలో అవగాహన కల్పించాలని రోడ్లపై చెత్త వేయకుండా చెత్త వాహనాలను విధిగా కాలనీలలో తిప్పాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యుటివ్ ఇంజినీర్ మురళి మోహన్ రెడ్డి, ఇంజినీర్లు మురళి,శంకర్, సల్మాన్ ఖాన్, ఇంచార్జి ఎం.హెచ్.ఓ సాజిద్ అలీ, సానిటరీ ఇన్స్పెక్టర్స్ ప్రభుదాస్, సల్మాన్ రాజ్, ప్రశాంత్, శ్రీకాంత్, సునీల్, మహిపాల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు



**భీమదేవరపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో నూతనంగా తహశీసిల్దార్గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్ ను తహశీల్దార్ కార్యాలయంలో గిరిజన సంఘం స్టేట్ వైస్ చైర్మన్ బీమా సాహెబ్, యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం స్టేట్ వైస్ చైర్మన్ బీమా సాహెబ్ మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలం తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషకరమని వారు హర్షం వ్యక్తం చేశారు అలాగే మండలంలో రైతులు అనేకమంది భూ సమస్యల పట్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని తహశీల్దారును కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మంగ్య సతీష్ చిరంజీవి కిషన్ రాజు మహేష్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఐనవోలు మల్లికార్జునస్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర, ఉత్సవాలు ఈ నెల 13వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఉత్సవాల ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పరిశీలించారు.అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మల్లికార్జున స్వామి జాతరకు వచ్చే భక్తుల కు దర్శనం కోసం క్యూ లైన్ల ఏర్పాటు, టిక్కెట్ కౌంటర్లు, తాగునీరు, టాయిలెట్లు, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్, చెరువు, కుంటల వద్ద కల్పించాల్సిన ఏర్పాట్లు, పోలీస్ బందోబస్త్, వైద్య సదుపాయాల కల్పన, మీడియా సెంటర్, సీసీ కెమెరాల ఏర్పాటు, సులభ్ కాంప్లెక్స్, కంట్రోల్ రూమ్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు.ఏర్పాట్ల వివరాలను ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేశ్వర్ రావు, ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆయా శాఖల అధికారులను వారికి అప్పగించిన ఏర్పాట్లను ఎంతవరకు వచ్చాయనే వివరాలను అడిగారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ఐనవోలు మల్లికార్జునస్వామి ఉత్సవాల సందర్భంగా దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల కోసం క్యూలైన్లు సిద్ధం చేయాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో భక్తులు దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు ఉండాలన్నారు.భక్తులకు 24 గంటల పాటు వైద్య సదుపాయాల అందే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. సమీప ప్రైవేట్ ఆస్పత్రుల సహకారం తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్సును కూడా సిద్ధంగా ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తులకు వినిపించేలా అనౌన్స్మెంట్ ఉండాలన్నారు. జాతరకు వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేసేందుకు అనుకూలమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు.మహిళా పోలీస్ సిబ్బంది ఉండే విధంగా చూడాలన్నారు. సమీప చెరువులు, కుంటల వద్ద ప్రమాదాలు



జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మీడియా సెంటర్ కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ కుమార్, డీఈ సంజయ్ కుమార్, కుడా పిఓ అజిత్ రెడ్డి, ఐనవోలు తహశీల్దార్ విక్రమ్ కుమార్, ఎస్సై అనిల్ కుమార్, ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీఓ రఘుపతి రెడ్డి, స్థానిక సర్పంచ్ కుమారస్వామి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ మిలీనియం ప్లే స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

- విద్యార్థులకు విద్యతోపాటు హిందూ సాంప్రదాయాల పైన అవగాహన
- సాంప్రదాయ దుస్తులతో వచ్చిన విద్యార్థులు అధ్యాపకులు
- విద్యార్థులను సిబ్బందిని ప్రశంసించిన పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి

**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి వేడుకలను చిన్నారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు హిందూ సాంప్రదాయాలను వాటి విశిష్టతను



విద్యార్థులకు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. అనంతరం న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా ఎంత అవసరమో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా అంతే అవసరమని విద్యార్థులు హరిదాసు గోదాదేవి వేషధారణలతో అలరించారని వారి చిన్ని చిన్ని మాటలతో చూపురలను ఆకట్టుకున్నారని భోగి మంటలు వెలిగించి వివిధ రకాల పిండివంటలతో సంక్రాంతి సంబరాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ తీసుకొని వారికి అన్ని రంగాల్లో పట్టు సాధించే విధంగా వారిని తీర్చిదిద్దుతున్న మా అధ్యాపక బృందాన్ని అలాగే మాకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకను చూస్తే ఆశ్చర్యానికి లోనయ్యానని వారిలో ఇంత టాలెంట్ ఉందని ఊహించలేదని హిందూ సాంప్రదాయం ప్రకారం వారు దుస్తులు ధరించి రావడంతో సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడం సంతోషాన్ని కలిగించిందని ఆయన అన్నారు. పిల్లలతో గడిపిన ఈ క్షణాలు మర్చిపోలేనివని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పిల్లల విషయంలో ఎంతో జాగ్రత్త తీసుకుంటూ అటు చదువు ఇటు సంస్కృతిక కార్యక్రమాలలో వారిని ముందుకు తీసుకెళుతున్న మా సిబ్బందికి ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డికి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి టీచర్స్ లావణ్య శ్రీలత స్వప్న మాధవి హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి ఉత్సవాలు



**జగిత్యాల, జనవరి 10 (నినాదం న్యూస్)**
జగిత్యాల పట్టణంలోని ఆల్ఫోర్స్ లో బుధవారం నాడు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రకరకాలైన పిండి వంటలు పెద్ద ఎత్తున చేసుకొని సోదర భావం ఉట్టిపడేలా ఒకరికి ఒకరు ఇచ్చిపుచ్చుకొని పండుగ వైభవాన్ని చూపుతారన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రాంగణాన్ని రంగురంగుల రిబ్బన్లతో మావిడాకులతో పూలతో ఆకర్షణీయంగా అలంకరించి మంగళ ప్రాధామయన శ్రీ గౌరీ మాత పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంగణం మొత్తం కూడా పండుగ వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య కేరింతల మధ్య బొడ్డెమ్మ బొడ్డెమ్మ వచ్చిందమ్మా సిరి సంపదలు తెచ్చిందమ్మా అంటూ నృత్యాలు చేశారు. ప్రత్యేకంగా విద్యార్థులు చేపట్టిన సంక్రాంతి పండుగ నాటిక చాలా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థుల వివిధ రంగురంగుల సాంప్రదాయ దుస్తులలో హాజరయ్యారు. గంగిరెద్దుల ఆట పాటలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు భద్రత పథకం చెక్కు అందజేత



**జగిత్యాల, జనవరి 10 (నినాదం న్యూస్)**
కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు కుటుంబానికి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం కింద మంజూరు కాబడిన 8,00,000/-రూపాయల చెక్కును ఆంజనేయులు భార్యకు అందజేశారు. ఆంజనేయులు కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పెగడపల్లి ఎస్ఐ సతీష్

**జగిత్యాల, జనవరి 10 (నినాదం న్యూస్)**
సైబర్, గల్ఫ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పెగడపల్లి ఎస్ఐ సతీష్ తెలిపారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బతకపల్లి గ్రామంలో పోలీస్ కళా బృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహణ, సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్.ఐ సతీష్ మాట్లాడుతూ నేను సైతం అనే కార్యక్రమం ద్వారా పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులకు సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. యూత్ చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు



కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్ర..తంత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు. లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకాన్ని కొనసాగించాలి

- కలెక్టరేట్ ఎదుట బిఆర్ఎస్ నాయకుల ఆందోళన



**జగిత్యాల, జనవరి 10 (నినాదం న్యూస్)**
గత ప్రభుత్వ హాయంలో గృహలక్ష్మి పథకం అమలు చేసి ప్రొసీడింగ్ పత్రాలు ఇవ్వడం జరిగిందని వాటికి నిధులు మంజూరు చేయాలని బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ గృహ లక్ష్మి లబ్దిదారులు అదనపు కలెక్టర్ దివాకరబ్ ని కలిసి గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ ఆధారంగా కొంత మంది నూతన గృహ నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. గృహ లక్ష్మి ప్రొసీడింగ్స్ నీ యదావిధిగా కొనసాగించాలని, లేని పక్షంలో ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్యారంటీ లలో కొనసాగించాలని కోరుతూ అదనపు కలెక్టర్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గారు మాట్లాడుతూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ ఆయా గ్రామాల, వార్డుల గృహ లక్ష్మిలబ్దిదారులు, ప్రజా ప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.

## పదోన్నతి బ్యాడ్జిని ధరింపజేసిన ఎస్పీ



**జగిత్యాల, జనవరి 10 (నినాదం న్యూస్)**
జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన పి. శ్రీనివాస్ జిల్లా ఎస్పీ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని, పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, లభించిన పదోన్నతి ద్వారా ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ

**మల్యాల, జనవరి 10 (నినాదం న్యూస్)**
జగిత్యాల జిల్లా ముత్యంపేట గ్రామ శివారులో నిర్వహించనున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి వెల్మ కృష్ణారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. మల్యాల పట్టణంలోని సోనియాగాంధీ గుడి ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో వెల్మ కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తి నింపేందుకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహిస్తున్నామని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల క్రికెట్ జట్లు ఈ టోర్నీ లో పాల్గొనేందుకు ఈనెల 22వ తేదీలోగా తమ జట్టు పేరును రిజిస్టర్ చేయించుకోవాలని కోరారు. టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దారం ఆదిరెడ్డి మాజీ సర్పంచ్ లు వెల్మ లక్ష్మారెడ్డి, బత్తిని శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఇమామ్,నక్క అనిల్, వీరబత్తిని



పృథ్వీరాజ్, కటకం వినయ్, చెవులమద్ది శ్రీనివాస్, కోరేపు వెంకటేష్,కనకట్ల జలంధర్,తాళ్ల హరినాథ్,సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తోటి మిత్రులు

**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్)**
తమతోపాటు విద్యనభ్యసించిన తోటి మిత్రుడు కుక్కల మల్లేష్ ఇటీవల అకాల మరణం చెందగా ఆ కుటుంబానికి అండగా నిలిచి 30,500 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు వివరాల్లోకి వెళితే జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన కుక్కల మల్లేష్ ఇటీవల మృతి చెందాడు బుధవారం రోజున 2003 2004 కు చెందిన ఎస్ఎస్ స్సి స్నేహితులు 30,500 రూపాయలు జమ చేసి ఆ కుటుంబానికి అందించారు ఈ కార్యక్రమంలో కడవెరుగు శ్రీకాంత్ పింగిలి మహేందర్



రాగుల మహేందర్ తుమ్మల వినోద్ గరికంటి రాజేందర్ తాళ్లపల్లి రాజు మునిగాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన తుమ్మేటి



**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి హైదరాబాదులోని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ముఖ్యంగా యువత మద్యానికి బానిసై అనారోగ్యం పాలవుతున్నారని ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం పైన మంత్రి జూపల్లి కృష్ణారావు సానుకూలంగా స్పందించి గ్రామాల్లో బెల్ట్ షాపులను నిర్వీర్యం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఆర్‌టీఐ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన హుజురాబాద్ ఏసీపీ జీవన్ రెడ్డి

**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఆర్డీవో కార్యాలయం నందు ఆర్డీవో రాజు,ఎమ్మార్వో విజయ్ కుమార్ ఏసిపి జీవన్ రెడ్డి చేతులమీదుగా ఆర్టిఐ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో రాజు ఏసిపి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఐ పేదలకు అందుబాటులో ఉంటుందని, ఆర్టిఐ కార్యకర్తలకే గాని వారి సభ్యులకే గాని ఎటువంటి సమాచారం అందించడానికి అయినా మేము ముందంజలో ఉంటామని



వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం ఆర్డీవో రాజు, ఎమ్మార్వో విజయ్ కుమార్, హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి, జమ్మికుంట ఎమ్మార్వో ఎం రజిని, ఆర్టిఐ తెలంగాణ జాయింట్ సెక్రెటరీ దొడ్డే రాజేంద్రప్రసాద్, కరీంనగర్ జిల్లా కన్వీనర్ దొడ్డే శ్రీకాంత్, ఆర్ టి ఐ కార్యకర్తలు దొడ్డే రాజు, మారపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరువు నష్టం కేసులో మరై కోర్టుకు హాజరైన ఎమ్మెల్యేలు

- మాణిక్యం ఠాగూర్ పై అనుచిత వ్యాఖ్యల కేసులో ఇద్దరు ఎమ్మెల్యేలకు వారెంట్
- ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి సుధీర్ రెడ్డిలకునాన్ బెయిలబుల్ వారెంట్




**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి, జనవరి 10(నినాదం న్యూస్)**
టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి సుధీర్ రెడ్డిలు బుధవారం తమిళనాడులోని మదురై కోర్టుకు హాజరైనట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే 2021 జులై 31న అప్పటి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయన తమిళనాడులోని మధురై కోర్టులో పరువు నష్టం దావా వేసినట్లు తన ట్విట్టర్ ద్వారా తెలిపారు. టిపిసిసి పదవి కోసం రేవంత్ రెడ్డి దగ్గర 25 కోట్లు తీసుకున్నారని మీరు మాట్లాడిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చెన్నై కోర్టులో పరువు నష్టం దావా వేసినట్లు తెలిసింది. నుండి ఎన్నిసార్లు వీరిని విచారణకు హాజరుకావాలని కోర్టు నుండి నోటీసులు వచ్చిన వీరు స్పందించకపోవడంతో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ కావడంతో బుధవారం మధురైలోని కోర్టుకు హాజరయ్యారని మాణిక్యం ఠాగూర్ తన ట్విట్టర్ ద్వారా పేర్కొన్నారు. పాడి కౌశిక్ రెడ్డి సుధీర్ రెడ్డి లో మదురై కోర్టు ముందు బెంచ్ మీద కూర్చున్న ఫోటోను ఆయన ట్విట్టర్ ద్వారా పోస్ట్ చేశారు.

# ప్రశాంతంగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

- పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి
- సర్వసభ్య సమావేశంలో కోరిన సర్పంచులు
- సర్పంచులకు చివరి సమావేశం కావడంతో ఘన సన్మానం

**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్)**
గ్రామాలలో అభివృద్ధి పనుల కోసం చేసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఆగయ్య కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ హాలులో ఎంపీపీ దొడ్డె మమత అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాగంపేట సర్పంచ్ చందుపట్ల స్వాతి రెడ్డి గ్రామంలో అంగన్వాడి కేంద్ర నిర్వహణ సరిగా జరగటం లేదని, అధికారుల పర్యవేక్షణ కరువైందని, సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. కోరపల్లి గ్రామంలో స్వశక్తి



మహిళా సంఘం సీఏ గా పనిచేసిన మహిళ నాలుగు సంవత్సరాల క్రితమే రూ. 10 లక్షల స్వాహా చేసిందని ఇప్పటివరకు సొమ్మును రికవరీ చేయలేదని ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు కడవెరుగు మమత సభ దృష్టికి తీసుకువెళ్లడంతో, స్పందించిన ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ కల్పించుకొని మాట్లాడారు. సదరు సీఏ నుండి ఇప్పటివరకు రూ.6 లక్షలను రికవరీ చేశామని, మిగతా డబ్బులను రికవరీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కాగా మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని, విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పలు గ్రామాల సర్పంచులు అధికారులను కోరారు. అయితే గడిచిన రెండు సర్వసభ్య సమావేశాలకు కోరం లేకపోవడంతో వాయిదా పడింది. సర్పంచులకు ఈ సమావేశం చివరి సమావేశం కావడంతో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. ఎంపీటీసీ సభ్యులు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొడ్డె మమత సర్పంచులను ఉద్దేశించి మాట్లాడారు. సర్పంచులు వారి పదవి కాలం అయిపోయినప్పటికీ, గ్రామాలలో నెలకొన్న సమస్యల పట్ల దృష్టి సారిస్తూ, ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కల్పన, ఎంపీఓ సతీష్, మండల విద్యాధికారి శ్రీనివాస్, వ్యవసాయ అధికారి గోవర్ధన్ రెడ్డి లతోపాటు వివిధ శాఖల అధికారులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ఇన్చార్జి దీపాదాస్ మున్షీని కలిసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 10 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీని మర్యాద పూర్వకంగా బుధవారం రోజున గాంధీభవన్ లో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసారు. ఈ సందర్భంగా దీపాదాస్ మున్షీ కరీంనగర్ లో ఆరు గ్యారంటీల అమలు పై నరేందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్షీని నరేందర్ రెడ్డి సన్మానించారు.

# అసిడిటీ, గ్యాస్, పొట్ట సమస్యకు పరిష్కారం..

# చిటికెడు ఇంగువ..!



ఈ రోజుల్లో జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా చాలా సార్లు ప్రజలు ఆహారం తిన్న తర్వాత ఎసిడిటీ, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీని వెనుక చాలా కారణాలు ఉండవచ్చని మీకు తెలిసిందే. అయితే క్రమరహిత జీవనశైలి, అతిగా తినడం, మసాలా లేదా వేయించిన ఆహారం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం, అధికంగా కెఫిన్ వాడకం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయి.



ఇలాంటి పరిస్థితిలో అసిడిటీ, గ్యాస్ వంటి అన్ని కడుపు సంబంధిత సమస్యల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడంలో మీకు సహాయపడే ఒక ఇంటి నివారణ గురించి ఈ రోజు మేము మీకు చెప్పబోతున్నాం. ఈ పరిస్థితిలో మీరు కూడా కడుపు సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతుంటే మీరు దీన్ని ప్రతిరోజూ మీ ఆహారంలో కలుపుకొని తినవచ్చు.

### ప్రతి కడుపు సమస్యకు నివారణ ఇంగువలో దాగి ఉంది

మీరు అజీర్ణం, గ్యాస్, అపానవాయువు వంటి సమస్యలను నివారించాలనుకుంటే వంట చేసేటప్పుడు చిటికెడు ఇంగువ జోడించండి. నిజానికి ఇది ఆహారానికి సువాసన, రుచిని జోడించడమే కాకుండా అనేక కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం ఇస్తుంది.

సహజమైన కార్మినేటివ్‌గా కూడా పనిచేస్తుంది. అందువల్ల కడుపులో వాపు నుండి అపానవాయువు, జీర్ణక్రియ వరకు అనేక సమస్యలలో ఇది చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది.

### ఇంగువ వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఏమిటి..?



మీరు రోజువారీ ఆహారంలో ఇంగువను ఉపయోగిస్తే.. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది కాకుండా ఇంగువ పీరియడ్స్ నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇంగువలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు తలనొప్పి, వాపు వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందించడంలో సహాయపడతాయి.

### ఇంగువ ఎలా ప్రయోజనకరంగా ఉంటుంది?



నిజానికి ఇంగువ జీర్ణాశయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ-గ్యాస్ ఏజెంట్ అపానవాయువు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. తరచుగా గ్యాస్‌తో బాధపడేవారు తప్పనిసరిగా తమ ఆహారంలో ఇంగువను ఉపయోగించాలి. ఈ ప్రయోజనాలే కాకుండా కడుపులోని నులిపురుగులను తొలగించడంలో ఇంగువ కూడా పనిచేస్తుంది. ఇంగువలో ఉండే క్రిమిసంహారక లక్షణాలు అనేక విధాలుగా ప్రభావవంతంగా ఉంటాయి. ఇంగువ

---

అవని

# జామ ఆకులతో ప్రయోజనాలు ఇవే..!

మీరు ఎప్పుడైనా జామ ఆకులతో చేసిన టీ తాగారా? జామ ఆకులతో చేసిన టీ ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. జామ ఆకులలో విటమిన్-బి, విటమిన్-సి, కాల్షియం, ఐరన్, ప్రొటీన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.



### రోగనిరోధక శక్తిని బలంగా చేస్తాయి

జామ ఆకుల టీ తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఈ టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు, ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు.

### రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది

డయాబెటిక్ రోగులకు జామ ఆకుల టీ తీసుకోవడం మేలు చేస్తుంది. జీర్ణక్రియ సమయంలో కార్బోహైడ్రేట్‌లను గ్లూకోజ్‌గా మార్చే అనేక రకాల ఎంజైమ్‌లు ఇందులో ఉన్నాయి. దాని వినియోగం రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచుతుంది. ఈ పరిస్థితిలో మధుమేహంతో ప్రయోజనం పొందుతుంది.

### జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది

జామ ఆకుల టీ తీసుకోవడం కూడా జీర్ణ ఆరోగ్యానికి ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఇందులో ఉండే మూలకాలు జీర్ణక్రియ ప్రక్రియను మెరుగుపరుస్తాయి. దీని వినియోగం గ్యాస్, అజీర్ణం, అసిడిటీ వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది.

### కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది

అధిక కొలెస్ట్రాల్ సమస్యలో జామ ఆకు టీ తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. దీని వినియోగం శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.

### బరువు తగ్గడంలో సహాయపడుతుంది

మీరు బరువు పెరిగే సమస్యతో ఇబ్బంది పడుతుంటే జామ ఆకుల టీ తీసుకోవడం వల్ల మీకు మేలు జరుగుతుంది. శరీరంలో కార్బోహైడ్రేట్ల శోషణను నిరోధించడంలో సహాయపడే కొన్ని బయోయాక్టివ్ సమ్మేళనాలు ఇందులో ఉన్నాయి. దీని వినియోగం శరీరంలో చక్కెర, కేలరీల పరిమాణాన్ని పెంచదని, బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

---

## మెట్రోస్టేషన్‌లో ఎల్‌ఐసి బ్రాండింగ్ కార్యకలాపాలు



**హైదరాబాద్, జనవరి 10( నినాదం న్యూస్)** ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్‌లో ఎల్‌ఐసి బ్రాండింగ్ కార్యకలాపాలను ఎల్‌ఐసి జోనల్ మేనేజర్ ఎల్.కే. శ్యాంసుందర్ మంగళవారం రోజున ప్రారంభించారు. జిబికె రామయ్య, రాజీబ్ బిస్వాస్, జి. మధు సూధన్, కోటేశ్వర శాస్త్రి, మంజునాథ్ మరియు ఎల్‌ఐసికి చెందిన ఇతర సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఎల్ అండ్ టీ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. కాగా ఎంజీబీఎస్, పెద్దమ్మగుడి మెట్రో స్టేషన్ లలో ఎల్‌ఐసి బ్రాండింగ్ కొరకు ఎల్ అండ్ టీ నుండి హక్కులను పొందిన విషయం తెలిసిందే.

## లాభాలతో ముగింపు

అంతర్జాతీయంగా నెలకొన్ని ప్రతికూల పరిస్థితులు దేశీయస్టాక్‌మార్కెట్‌లకు కలిసివచ్చాయి. ఫలితంగా దేశీయ, విదేశీయ మదుపర్లు.. భారత్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గు చూపారు.ఫలితంగా వరుసగా మూడోరోజు దేశీయ స్టాక్ మార్కెట్‌లు భారీ లాభాలతో ముగిశాయి.బుధవారం మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 271 పాయింట్ల లాభంతో 71657 వద్ద నిఫ్టీ 73 పాయింట్ల లాభంతో 21618 వద్ద ట్రేడింగ్‌ను ముగించాయి. సిప్లా, అదానీ ఎంటర్ ప్రైజెస్, రిలయన్స్, హెచ్‌సీఎల్, అదానీ పోర్ట్స్, ఐసిఐసిఐ బ్యాంక్, టాటా మోటార్స్ షేర్లు లాభాల్లో ముగియగా.. ఓఎన్‌జీసీ, దివిస్ ల్యాబ్స్, ఎన్‌టీపీసీ, బీపీసీఎల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రా టెక్ సిమెంట్, కోల్ ఇండియా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాలతో ముగిశాయి.

## నాకు జాబ్ కంటే జీతం ముఖ్యం! మరి మీకు?

**హైదరాబాద్, జనవరి 10( నినాదం న్యూస్)**మీకు జీతం ముఖ్యమా? శాలరీ ముఖ్యమా? అంటే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో జాబ్ కంటే తీసు కునే జీతం ఎంత ఎక్కువైతే మంచిదనే అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తుంటారు మనలో చాలా మంది.అందుకు మెటాలాంటి దిగ్గజ కంపెనీల్లో పనిచేస్తూ వందల కోట్లలో వేతనం తీసుకుంటున్న ఉద్యోగులు అతీతులేం కాదు. గతంలో వాళ్లు కూడా జీతం తక్కువైందని పేరున్న కంపెనీలు పిలిచి ఉద్యోగం ఇస్తాంటే సున్నితంగా తిరస్కరిస్తున్న సందర్భాలున్నాయి. మరి మీరూ? మెటా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైంటిస్ట్ యాన్ లెకున్. ఏఐలో రంగంలో చేసిన పరిశోధనలకు గాను నోబెల్ పురస్కారంతో సమానమైన ట్యూరింగ్ అవార్డును సొంతం చేసుకున్నారు. యాన్ లెకున్ తాజాగా ఎక్స్.కామ్‌లో తనకు గూగుల్ జాబ్ ఆఫర్ ఇస్తే దాన్ని ఎందుకు వదులుకున్నారో తెలిపారు. న్యూజెర్సీలో కంటే సిలికాన్ వ్యాలీలో నివాసం ఖరీదైన వ్యవహారం" అని అన్నారు."ఆ సమ యంలో గూగుల్‌కి 600 మంది ఉద్యోగులు పనిచేస్తున్నాయి. ఆదాయం లేదు. ఆ సమయంలో గూగుల్‌లో 600 మంది ఉద్యోగులు పనిచేస్తు న్నారు.ఆసమయంలో గూగుల్ జాబ్ ఆఫర్ చేసింది. కానీ తనకు అందిస్తా మన్నా శాలరీ ప్యాకేజీ, స్టాక్ ఆప్షన్ ఎక్కువే. అలాంటి సమ యాల్లో గూగుల్‌లో చేరి కార్పొరేట్ వ్యూహం, సాంకేతికత అభివృద్ధి, ఉత్పత్తులు, నిర్వహణ మొదలైన వాటి మెషిన్ లెర్నింగ్, విజన్, రోబోటిక్స్ అండ్ కంప్యూటేషనల్ న్యూరోసైన్స్ విభాగాల్లో రీసెర్చ్ చేయాలంటే చాలా కష్టం. కాబట్టే గూగుల్ ఆఫర్‌ను తిరస్కరించా"నని యాన్ లెకున్ అన్నారు.

## ఎగ్జిబిషన్‌లో స్టాల్‌ను ప్రారంభించిన ఎల్ఐసీ







**హైదరాబాద్, జనవరి 10( నినాదం న్యూస్)** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్‌లోని నాంపల్లిలో జరుగుతున్న ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో తమ స్టాల్‌ను ప్రారంభించింది. ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఎల్‌ఐసి జోనల్ మేనేజర్ ఎల్.కె. శ్యాంసుందర్ స్టాల్ ను ప్రారంభించారు. ఎల్‌ఐసి కస్టమర్లు మరియు అవకాశాలు ఈ స్టాల్ ద్వారా సేవలను పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎల్.కే. శ్యాం సుందర్ మాట్లాడుతూ, పాలసీదారులకు అత్యుత్తమ సేవలను అందించేందుకు కార్పొరేషన్ చేపట్టిన నూతన కార్యక్రమాలను, ప్రారంభించిన కొత్త ఉత్పత్తులను వివరించారు. ఈ కార్యక్రమంలో థామస్, జి.బి.కె. రామయ్య, రాజీబ్ బిస్వాస్, టి. సుధాకర్, సునందన్, జి. మధు సూధన్ మరియు ఎల్‌ఐసికి చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## 'రెడ్ మీ నోట్' 13 5జీ సీరీస్‌ను ప్రారంభించిన నటి హిమజ




**హైదరాబాద్, జనవరి 10( నినాదం న్యూస్):** తెలంగాణ లో అత్యంత వేగవంతంగా విస్తరిస్తున్న సంస్థ 'సెల్ బే' ఈతమ గచ్చిబౌలి షో రూమ్ లో షావోమీ బ్రాండ్ సరికొత్త 5జీ హ్యాండ్ సెట్ 'రెడ్ మీ నోట్' 13 5జీ సీరీస్ ను టాలీవుడ్ నటి హిమజ చేతులమీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి హిమజ మాట్లాడుతూ (తెలంగాణ లో మొబైల్ ఫోన్ కొనుగోలు కు అత్యంత నమ్మకమైన సంస్థ 'సెల్ బే' అని, వారి షోరూమ్ లో 'రెడ్ మీ నోట్ 13 5జీ' సీరీస్ మొబైల్ ఫోన్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఉత్తమమైన ప్రొడక్ట్ లను సర్వీస్ లను అందిస్తున్న 'సెల్ బే' యాజమాన్యానికి శుభాకాంక్షలు , అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 'సెల్ బే' వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ ఐన సోమా నాగరాజు మాట్లాడుతూ , తమ సంస్థ ఎల్లప్పుడూ తమ కస్టమర్స్ కు సరికొత్త ప్రొడక్ట్స్ ను అందిస్తుందని అందులో భాగంగా రెడ్ మి నోట్ 13 5జీ సీరీస్ లాంచ్ చేశామన్నారు . తమ కస్టమర్స్ అందరికి అడ్వాన్స్ గా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ చేశారు.

కార్యక్రమం లో పాల్గొన్న షావోమీ ఇండియా జోనల్ హెడ్ (ఎంపీ అండ్ తెలంగాణ) సయ్యద్ అన్వర్, నేషనల్ రిటైల్ మార్కెటింగ్ మేనేజర్, మొహమ్మద్ ఇఫ్తెకార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సెల్ బే డైరెక్టర్ స్ట్రాటజీ అండ్ ప్లానింగ్, సుహాస్ నల్లచెరు మాట్లాడుతూ, రెడ్ మి నోట్ 13 5జి సీరీస్ అత్యుత్తమమైన ఫీచర్స్ కలిగి అందుబాటు ధరల్లో లభిస్తుందన్నారు.

వరల్డ్ ఫస్ట్ మీడియా డెమ్సిటీ 7200-అల్ట్రా 5జి ప్రాసెసర్, అల్ట్రా హై రెసుల్యూషన్ 200 మెగాపిక్సెల్ మెయిన్ కెమేరా మరియు 5000ఎంఎహెచ్ బాటరీ కలిగి, కేవలం రు. 29,999/- (8ం256) మరియు రు. 31,999/- (12ం256) మరియు రు. 33999/- (12ం512) ధరలలో ఫైనాన్స్ ఆప్షన్స్ తో కూడా ఉన్నాయని చెప్పారు.

మార్కెటింగ్ డైరెక్టర్ సుదీప్ నల్లచెరు మాట్లాడుతూ నిరంతరం మారుతున్న కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా తమ మార్కెటింగ్ స్ట్రాటజీ లను మలుచుకుంటూ వారికి సరికొత్త షాపింగ్ అనుభూతులు అందిస్తున్నామన్నారు. రెడ్ మీ నోట్13 5జీ సీరీస్ హ్యాండ్ సెట్ తమ సెల్ బే అన్ని స్టోర్ లలో లభిస్తుందని,ఈ సరికొత్త ఫోన్ వేగన్ లెదర్ కవర్ తో పాటు ఐపీ68 ప్రొటెక్షన్ ఉన్నాయని చెప్పారు.

తమ వినియోగదారులందరు దగ్గర్లోని తమ సెల్ బే స్టోర్ కు విచ్చేసి ఈ హ్యాండ్సెట్ ను కొనుగోలు చేసుకొని అద్భుత మైన ఆఫర్లు సొంతం చేసుకోవాలని అని కోరారు. ఈ కార్యక్రమం లో సెల్ బే సిబ్బంది పాల్గొన్నారు. ఈ లాంచ్ ను విజయవంతం చేసినందుకు ఎం.డీ. సోమా నాగరాజు తమ కస్టమర్ లకు, మీడియా మిత్రులకు, సిబ్బంది కి కృత జ్ఞతలు తెలిపారు.

---

నినాదం మార్కెట్

## బిగ్'సి'లో సంక్రాంతి వినూత్న ఆఫర్లు




**హైదరాబాద్, జనవరి 10( నినాదం న్యూస్):** గత 21 సంవత్సరాలుగా మొబైల్స్ రీటైల్ విక్రయంలో చరిత్ర సృష్టిస్తున్న సంస్థ బిగ్ 'సి' ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 250కు పైగా స్టోర్స్తో రీటైల్ మొబైల్ విక్రయాల్లో దూసుకుపోతోంది. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా బిగ్ సి తమ వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తోందని సంస్థ ఫౌండర్ మరియు సి. యం.డి. యం. బాలు చౌదరి వివరించారు. తమ షోరూంలో మొబైల్స్ కొనుగోళ్ళపై రూ.3000/- వరకు ఇన్స్టంట్ డిస్కౌంట్ తో పాటు రూ.4999/- విలువగల స్మార్ట్ వాచ్ ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. దీనితో పాటు స్మార్ట్ ఫోన్ కొనుగోలుపై రూ. 1,10,000/- విలువగల హెల్త్ కేర్ కు సంబంధిత ప్రయోజనాలు ఉచితం, అదేవిధంగా రూ.75.000/- విలువగల పేటీఎం లాభాలు మొబైల్స్ కొనుగోళ్ళపై ఉచితంగా లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అత్యంతగా ఎదురుచూస్తున్నా వివో ఎక్స్ 100 సిరీస్, మొబైల్స్ మార్కెట్ లోకి విడుదల చేశామని ఈ మొబైల్స్ కొనుగోలు పై 10% ఇన్స్టంట్ క్యాష్ బ్యాక్ తో పాటు రూ. 10999 విలువగల ఫైర్ బోల్ట్ స్మార్ట్ వాచ్ ం టి డబ్ల్యూ ఎస్ వాచ్ ఉచితంగా అందిస్తున్నాం అని తెలిపారు. అలాగే రెడ్మీ నోట్ 13 సిరీస్ మొబైల్స్ ను కూడా మార్కెట్లోకి విడుదల చేశామని, మరియు ఈ మొబైల్స్ కొనుగోలు పై రూ. 2000/- వరకు క్యాష్ బ్యాక్ తో పాటు రూ.15,00/- విలువగల డిన్నర్ సెట్ ఉచితంగా అందిస్తున్నాం అని తెలిపారు. ఈ మొబైల్సిని తమ అన్ని బిగ్ సి షోరూంలలో అందుబాటులో ఉంచామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.పై ఆఫర్లతోపాటు క్రింద పేర్కొన్న ఆఫర్లు కూడా మొబైల్స్ కొనుగోలుపై అందిస్తామని పెర్కొన్నారు.

ప్రతి మొబైల్/స్మార్ట్ టీవీ/ ల్యాప్టాప్ కొనుగోలుపై ఒక ఖచ్చితమైన బహుమతి మరియు ఐఫోన్ మొబైల్ కొనుగోలుపై రూ.4,000 వరకు ఇన్స్టాంట్ డిస్కౌంట్.. వివో ,ఒప్పో మొబైల్స్ కొనుగోలుపై 10% వరకు క్యాష్ బ్యాక్.. వన్ ప్లస్,రియల్ మీ మొబైల్స్ కొనుగోలుపై రూ.3,000 వరకు ఇన్స్టాంట్ డిస్కౌంట్...బ్రాండెడ్ అసిసిరీస్, 51% 20% రూ. 9999 విలువగల ఫైర్ బోల్ట్ స్మార్ట్ వాచ్ జోడి ఆఫర్(1+1) కేవలం రూ.1999 మాత్రమే..6.7999 డిఫైర్‌బోల్ట్ స్మార్ట్ వాచ్ + ఇన్ బేస్ టి డబ్ల్యూ ఎస్ బడ్స్ (1+1) 0 . 1799 ఎ.టి.యం ఒ ఐబిటీ ఐఐఎం కార్డుపై ఎలాంటి వడ్డి మరియు డౌన్ పేమెంట్ లేకుండానే మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్టాప్‌లు కొనుగోలు చేసే ఆకర్షణీ యమైన సదుపాయాన్ని కూడా అందజేస్తున్నట్లు తెలిపారు.ప్రతి పండుగను, ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్లు ప్రకటించడం బిగ్'సి' ఆనావాయితీ అని, అలాగే ఈ సంక్రాంతి సందర్భంగా కూడా ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తోందని ఆయన తెలిపారు. ప్రజానీకమంతా ఈ ఆఫర్లను వినియోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# బెల్లంపల్లిలో ఎసిబి దాడుల్లో పంచాయతీ రాజ్ ఎఈ అరెస్ట్

- 15వేల నగదు స్వాధీనం
- బిల్లులు చెల్లించాలంటు వేధించిన అధికారులు
- అవినీతి రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలి
- ఎసిబి డి ఎస్ పి వై రమేష్




**మంచిర్యాల ప్రతినిధి జనవరి 10 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో ఇద్దరు ప్రభుత్వ అధికారులు బుధవారం లంచం తీసుకుంటు ఎసిబి అధికారులకు అడ్డంగా దొరికి పోయారు.ఎసిబి డి ఎస్ పి వై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం పెర్కపల్లి పంచాయతీ కార్యదర్శి వీరబాబు,పిఆర్ ఎఈ పరంజ్యోతి లు ఓ వ్యక్తి వద్ద నుండి15వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నామని ఆయన తెలిపారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం లోని పెరకపల్లి గ్రామపంచాయతీలో క్రీడా ప్రాంగణానికి మట్టి తరలించిన బిల్లులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు పంచాయతి రాజ్ ఎఈ పరంజ్యోతి,కార్యదర్శి వీరబాబు లు బాదితుడు అశోక్ గౌడ్ అనే వ్యక్తిని గత కొన్ని రోజులుగా డబ్బులు చెల్లించాలంటు వేధిస్తున్న తరుణంలో ఆయన ఎసిబి శాఖను ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు.సంబందిత ప్రభుత్వ అధికారులు 15వేల రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నామని డి ఎస్ పి తెలిపారు.ఈ మేరకు సంబంధిత ప్రభుత్వ అధికారులపై కేసు నమోదు చేసి ఎసిబి కోర్టులో హాజరు పర్చనున్నట్లు డి ఎస్ పి తెలిపారు.ప్రభుత్వ శాఖలలో ప్రజల పనులు చేయడానికి ఎవరైనా సంబంధిత ప్రభుత్వ అధికారులు లంచం అడిగినట్లయితే సంబంధిత ఎసిబి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు.1064అనే ఎసిబి టోల్ ఫ్రీ నెంబర్ కు బాధితులు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని,అదేవిధంగా వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని డి ఎస్ పి పేర్కొన్నారు.అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు చేయూతనందించాలని ఆయన కోరారు.ఈ దాడులలో పలువురు ఎసిబి అధికారులు,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ సమాధి వద్ద ఎమ్మెల్యే నివాళులు



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 10 (నినాదం న్యూస్):** పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా,పోరు తెలంగాణమా అంటు ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన ప్రజా యుద్ధనౌక గద్దర్ సమాధి వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు,మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు లు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. సికింద్రాబాదులోని మహాభోది విద్యాలయంలో గద్దర్ మహాసమాధి వద్ద నివాళులు అర్పించిన అనంతరం ఆయన కుటుంబాన్ని పరమర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తీరనిలోటని, అదేవిధంగా ఆయన పాట భూమి మీద మనిషి ఉన్నంతవరకు వీరాజిల్లుతుందని వారు పేర్కొన్నారు.

# అయ్యప్ప ఇరుముడులకు ఎంపీ సోయం బాబురావు హాజరు



**ఖానాపూర్, జనవరి 10 (నినాదం న్యూస్):** ఖానాపూర్ పట్టణంలోని జెకే నగర్లో అయ్యప్ప స్వామి ఆలయంనకు వచ్చిన అదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు అయ్యప్ప స్వామినీ దర్శించుకున్నారు.ఆలయంలో 600మంది 250 చొప్పున అయ్యప్ప విగ్రహం కొరకు చందా జమ చేయడం జరిగింది ఈ లక్కీ డ్రా లో 60 మందికి 10 గ్రాముల వెండి అయ్యప్ప ప్రతిమను లక్కీడ్రాలో గెలుపొందిన వారికి ఎంపీ ఇవ్వడం జరిగింది. అయ్యప్ప స్వాములు ఇరుముడులా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీ గారితో ఆలయ అధ్యక్షులు రాజన్న, మేస్రం బాబురావు, మేస్త్రం హరి, పడాల రాజశేఖర్ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు సురేష్ పాల్గొన్నారు.

# చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బందిని పెంచాలి

## వైద్యశాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే వివేక్



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 10 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని పెంచాలని,అదేవిధంగా వైద్యులను నియమించి ప్రజలకు సరైన వైద్యం అందించడంలో సహకరించాలని తెలంగాణ రాష్ట్ర హెల్త్ అండ్ మెడికల్ మంత్రి దామోదర్ రాజనర్సింహా ను చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ బుధవారం ఆయన చాంబర్ లో కలిసి వివరాలు తెలియజేశారు.అదేవిధంగా తలసేమియా వ్యాధిని ఆరోగ్యశ్రీ లో చేర్చాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు.జిల్లాలో ఎంతోమంది తలసేమియా వ్యాధిగ్రస్తులు రక్తహీనతతో బాధపడుతు మృత్యువాత పడుతున్నారని, అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా కూడా ఎంతోమంది ఈ వ్యాధితో బాధపడుతు ప్రాణాలు వదులుతున్నందున మానవతా దృక్పథంతో ఈ వ్యాధిని ఆరోగ్యశ్రీలో చేర్చాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు.

# గంజాయి కేసులలో నలుగురు బైండోవర్



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 10 (నినాదం న్యూస్):** రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు కమీషనరేట్ పరిధిలోని స్పెషల్ డ్రైవ్ లో భాగంగా టాస్క్ ఫోర్స్ పోలీసులు మందమర్రి,బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో గతంలో గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితులుగా ఉన్న 4 వ్యక్తులను బుధవారం బైండోవర్ చేశారు.మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో మారుతీ నగర్, దుబ్బగూడేం కు చెందిన మక్కల గంగాధర్,గొర్లపల్లి రాజేష్,బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బూడిద గడ్డ బస్తీ,ఆకేనపల్లి గ్రామాలకు చెందిన బాల్మీకి అమర్దీప్,బుడిమె నవీన్ లను పట్టుకొని మందమర్రి,బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ పోలీస్ స్టేషన్ లలో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.గంజాయి కేసుల్లో నిందితులను భవిష్యత్తులో ఎలాంటి తప్పులు చేయకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బైండోవర్ చేస్తున్నామని,మరోసారి గంజాయి అక్రమ రవాణాకు పాల్పడితే జైలుకు పంపించడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ హెచ్చరించారు.

# ఇంటింటికి.. అయోధ్య శ్రీరాముడి అక్షింతలు




**సుల్తానాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్):** మండల కేంద్రం లోని శ్రీ వేణుగోపాలస్వామి దేవా లయం నుండి అయోధ్య శ్రీరాముడి అక్షింతలతో ద్వారకానగర్ పూసలరోడ్డులో ఇంటింటికిఅక్షింతలు ఫోటోఆహ్వాన పత్రికలను వేగోళంసదయ్య గౌడ్ దంపతుల ఆధ్వర్యంలోపంపిణీ చేశారు. పూజారి సామిత్రి శ్రావణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అక్షంతలను మహిళల మంగళహారతులతో డీజే పాటలతో ఊరేగింపుగా పూసాలరోడ్డు ద్వారకనగరంలో గడపగడపకు అక్షింతలు పంపిణీ చేసే కార్య క్రమాన్ని నిర్వహించారు. వేగోళం సదయ్య గౌడ్ మాట్లాడుతూ అయోధ్యలో రామమందిరం నిర్మాణం అనేది హిందువుల చిరకాల స్వప్నం అని,ఇట్టి నిర్మాణం 500 ఏళ్ల పోరాటానికి ఫలితం దక్కిందన్నారు.తేదీ 22న నూ తన విగ్రహ ప్రతిష్ట చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకనగర్లోని మహిళలు అధికంగా పాల్గొన్నారు.

# కన్నుల పండగగా అయోధ్య శ్రీరాముడి అక్షింతలు ఇంటింటికి






**సుల్తానాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్):** మండల కేంద్రం లోని శ్రీ ఆంజనేయస్వామి ఆల యం నుండి అయోధ్య శ్రీరాముడి అక్షింతలతో ఒకటో వార్డు పరిధిలోని సుగ్లాంపల్లి, శ్రీరాముల పల్లి లో ఇంటింటికి అక్షింతలు ఫోటో ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు.పూజారి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ అక్షం తలను మహిళల మంగళహారతులతో డీజే పాటలతో ఊరేగింపుగా మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో గడపగడపకు పంపిణీ చేసే కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం ని ర్మాణం అనేది హిందువుల చిరకాల స్వప్నం అని,ఇట్టి నిర్మాణం 500 ఏళ్ల పోరాటానికి ఫలితం దక్కిందన్నారు.

తేదీ 22న నూతన విగ్రహ ప్రతిష్ట చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఒకటవవార్డు కౌన్సిలర్ పసిడ్ల మమత సంపత్,కాంగ్రెస్ నాయ కుడు దుగ్యాల సంతోష్రావుతోపాటు మహిళలు ప్రజలు అ ధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటిలో బిఆర్ఎస్ షాడో...

- తన మనిషి చైర్మన్గా ఉండాలని మాజీ ఎమ్మెల్యే ఎత్తుగడలు
- పోటాపోటీగా క్యాంపు రాజకీయాలు





**మంచిర్యాల ప్రతినిధి జనవరి 10 (నినాదం న్యూస్)** బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ పదవి దక్కించుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ షాడో కాంగ్రెస్ పార్టీలో చేరి చక్రం తిప్పుతున్నట్లు చర్చలు నడుస్తున్నాయి.మాజి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఎత్తుగడలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోను చైర్మన్ తన మనిషే ఉండాలని,అదేవిధంగా బిఆర్ఎస్ లోను అతను తయారు చేసిన వైస్ చైర్మన్ మాత్రమే ఉండాలని ఈ ఎత్తుగడ వేయగా ట్రాప్ లో పడ్డ కాంగ్రెస్ చిన్నయ్య రాజకీయ ఉచ్చులో పడిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అందుకే ముందుగానే బెల్లంపల్లి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీలోకి జంప్ చేయించారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ చైర్ పర్సన్ పదవి బిఆర్ఎస్ దక్కించుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోను తిరిగి ఎలాగైనా తమ పార్టీకి చెందిన వ్యక్తే చైర్ పర్సన్ గా ఉండాలని మాజీ ఎమ్మెల్యే చక్రం తిప్పుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.అయితే చైర్ పర్సన్ పదవి తమ పార్టీలోనే ఉండాలని పలువురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు రాజకీయ క్యాంపులకు తరలి వెల్లారు.కాగా బిఆర్ఎస్ పార్టీ నుండి చైర్ పర్సన్ పదవి దక్కించుకునేందుకు గోసిక రమేష్,వైస్ చైర్మన్ పదవి కోసం షేక్ అప్సర్ లు తమ మద్దతుదారులైన పలువురు బిఆర్ఎస్ కౌన్సిలర్ లను ప్రత్యేక క్యాంపుకు తరలించారు.కాగా కాంగ్రెస్ పార్టీ నుండి కూడా పలువురు కౌన్సిలర్ లు చైర్ పర్సన్ తో సహా క్యాంపుకు తరలి వెళ్లారు.చైర్ పర్సన్,వైస్ చైర్మన్ పదవులు దక్కించుకునేందుకు పోటాపోటీగా క్యాంపులకు తరలిస్తుండంతో బెల్లంపల్లిలో రాజకీయాలు వేడెక్కాయి.అయితే కాంగ్రెస్ నుండి చైర్ పర్సన్ గా జక్కుల శ్వేత పేరు ఉండగా,వైస్ చైర్మన్ పదవిని ఆశిస్తు బండి ప్రభాకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను క్యాంపుకు తరలించుకు వెళ్ళినట్లు సమాచారం.అతయితే ఈ అవిశ్వాస తీర్మానంలో కచ్చితంగా తామే నెగ్గుతామనే ధీమాతో గోసిక రమేష్,అప్సర్ లు తమ మద్దతుదారులైన పలువురు కౌన్సిలర్ లతో బలంగానే తమ క్యాంపులను నిర్వహిస్తు ముందుకు సాగుతున్నారు.

# అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారుడికి సన్మానం..



**సుల్తానాబాద్,జనవరి 10 (నినాదం న్యూస్):** ఇటీవల ఇండో నేపాల్ ఇంటర్నేషనల్ రూరల్ గేమ్స్ క్రికెట్ ఛాంపియన్షిప్కు నాయకత్వం వహిం చి ఆటలో ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ సాధించిన పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన కవ్వంపల్లి సాయి ప్రశాంత్ ను బుధవా రం ఎలిగేడులో వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్ ఆదేశాల మేరకు ఘనంగాసన్మానించారు.ఈ సందర్భంగా సాయి ప్రశాంత్ అంతర్జాతీయ రూ రల్ క్రికెట్ గేమ్ లోఆడడం మన ఎలిగేడుకు గర్వంగా ఉందని రాబోయేరోజుల్లో ప్రభుత్వం ద్వా రా గాని తన వంతు సహాయ సహకారాలు క్రీడా కారులకు ఉంటాయని వైస్ ఎంపీపీ బుర్ర వీర స్వామి గౌడ్ తెలిపినట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో ఎలిగేడు మాజీ సర్పంచ్ మండిగ రాజ నరసయ్య, మాజీ ఉప సర్పంచ్ గుడుగుల మహేందర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రంగు శ్రీనివాస్ గౌడ్,మాజీ వార్డు సభ్యు లు మామిడాల రమేష్, కవ్వంపల్లి శ్రీనివాస్ (బంగ్లా) తాటిపల్లి సతీష్ బాబు కవ్వంపల్లి నా రాయణ, బత్తిని మహేష్ పురుషోత్తపు అజ య్, జాని తదితరులు పాల్గొన్నారు.

# కరాటే ఆత్మరక్షణకు దోహదపడుతుంది: ఎస్సై శ్రీనివాస్




**సుల్తానాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్):** విద్యార్థులకు కరాటే ఆత్మరక్షణకు దోహదపడుతుందని పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై శ్రీనివాస్ సూచించారు.ఈ మేరకుబిఎన్ఆర్ మార్షల్ ఆర్ట్స్ పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థా యికరాటే కుంగ్ఫు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై శ్రీని వాస్ హాజరై,ప్రతిభ చాటిన విద్యార్థులు నూనెటి అభినయ్, శ్రీ రామోజీ సూర్య తేజ,రామ్ తేజ, నిత్యశ్రీ,తో పాటు ఎల్లో బెల్ట్ సాధించిన లాస్య చైత్ర ,దక్ష, అవినై ,అఖిలేశ్వర్,హర్షవర్ధన్,హర్షిని శ్రీలు బంగారు పతకాలు సాధించారు. వీరికి ఎస్ఐ చేతుల మీదుగా బెల్టులు ప్రధానం చేశారు.ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు వ్యాయామం,ఆత్మ రక్షణ క్రీడల్లో ప్రవేశం ఎంతైనా అవసరం ఉందన్నారు. అలాగే కరాటే ఆత్మ రక్షణకు దోహదప డుతుందని,క్రీడలో సంపాదించుకున్న సర్టిఫికెట్ల ద్వారా విద్యార్థులు ఉన్నత భవిష్యత్తును పొం దగలరన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్ర ధానోపాధ్యాయుడు శ్రీ నసీర్ తోపాటు ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 15 నుంచి ముగ్గుల పోటీలు

## యువ సంకల్ప పౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్



**సుల్తానాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్):** అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సంద ర్భంగా ముగ్గులపోటీలు నిర్వహిస్తున్నామని యువ సంకల్ప పౌండేషన్ అధ్యక్షుడుతుమ్మ రాజ్ కు మార్ పిలుపునిచ్చారు. వారు మాట్లా డుతూ జనవరి 15 సోమవారం మున్సిపల్ పరి ధిలోని మీస్వగృహముముందు వేసినముగ్గు ఫోటో తీసి వాట్స్ అప్ ద్వారా పంపగలరని తెలిపారు. 7093777733 వాట్సఅప్ నెంబర్ ము గ్గుల ఫోటోలు పంపగలరని అన్నారు. అదే విధంగా ముగ్గులపోటీలలో గెలుపొందిన మొదటి బహుమతికి 3వేలు,రెండవ బహుమతి 2వేలు, మూడో బహుమతి వెయ్యి రూపాయలుతోపాటు పదిమందికి కన్సిలేషన్ బహుమతి ఇవ్వగలరని తెలియజేశారు.ఇట్టి ముగ్గులపోటీలకు మీ నివాస ముందు ముగ్గులు వేసి బహుమతులు పొందగలరని తుమ్మ రాజ్ కుమార్ పిలుపు ని చ్చారు.

# మాజి కౌన్సిలర్ తల్లిని పరామర్శించిన కాంగ్రెస్



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 10 (నినాదం న్యూస్)** 23వ వార్డు మాజీ కౌన్సిలర్ వంశీకృష్ణా రెడ్డి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అనారోగ్యంతో గత 3రోజుల క్రితం మరణించారు.బుదవారం ఆయన తల్లి పద్మారెడ్డిని బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓదార్చి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.ఆమె కుమారుడి ఆత్మకు శాంతి కలగాలని,అతని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ అప్జల్,మాజీ జిల్లా సేవాదళ్ చైర్మన్ బండి రాము తదితరులు పాల్గొన్నారు.

# కేజీబివి కళాశాలను ఆకస్మిక తనిఖీ

## అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్




**సుల్తానాబాద్, జనవరి 10 (నినాదం న్యూస్):** కస్తూరీ బా గాంధీ బాలికల విద్యాలయం, జూని యర్ కలశాలను పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యాం ప్రసా ద్లాల్ ఆకస్మిత తనిఖీ నిర్వహించాడు. బుధ వారం మండలంలోని భూపతి పూర్ గ్రామంలోని కస్తూరిబాగాంధీ బాలికలవిద్యాలయంజూనియ ర్ కళాశాలను అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తనిఖీ లో భాగంగా స్టోర్ రూమ్,వంటశాల ప రిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని క్షుణ్ణంగా పరి శీలించారు.అనంతరం విద్యార్థులకు బోజన వస తులు అడిగి తెలుసుకుని,విద్య బోధన పై 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ శ్రద్ధగా చది వి ఎస్ ఎస్ సి పరీక్షల్లో ప్రతిభను చాటి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిప ల్ స్వప్న,తోపాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నా రు.

## గత నిధులకు చెందిన పనులను పూర్తి చేయండి

### సింగరేణి సిఅండ్ ఎండిని కోరిన మాజీ ఎమ్మెల్యే చందర్



**గోదావరిఖని టౌన్ జనవరి 10 (నినాదం న్యూస్):** నియోజకవర్గ పరిధిలో మిగిలిఉన్న పలు అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలని రామగుండం తాజా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సింగరేణి సిఅండ్ఎండి బలరాం ను కోరారు. ఈమేరకు బుధవారం సాయంత్రం ఆయన విడుదల చేసిన లేకలో పలు అంశాలను వివరించారు. హైదరాబాద్‌లోని సింగరేణిభవన్ లో సిఅండ్ ఎండిని చందర్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఇటీవల నూతనంగా సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు చందర్ శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం చందర్ పలు అంశాలపై సిఅండ్ ఎండితో చర్చించారు. గతంలో విడుదలయిన నిధులకు సంబంధించి అనేక పనులు పూర్తిచేయాల్సి ఉందని వివరించినట్లు చెప్పారు. రూ2కోట్లతో డిజిటల్ లైబ్రరీ, జనగాం బ్రిడ్జి,స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఫైవింక్లయిన్ వరకు రోడ్డు తదితర పనులను త్వరతగతిన పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా వాటర్ ప్లాంట్లను సైతం తొందరగా ప్రారంభించాలని కోరినట్లు చందర్ తెలియజేసారు.

## డూప్లికేట్ ఓటర్లపై దృష్టి సారించాలి

- స్పష్టమైన ఓటరు జాబితాను రూపొందించాలి
- 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్):** డూప్లికేట్ ఓటర్ల పై దృష్టి సారించాలని కలెక్టర్ వల్లూరి క్రాంతిపేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమం -2024లో భాగంగా స్పష్టమైన తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందిచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్లతో కలిసి ఈ ఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో ఓటర్ జాబితా రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం వారీగా వచ్చిన ఆయా ఫారాలు, డిస్పోజ్ చేసినవి తదితరాల ను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22 వరకు క్లేమ్స్, ఆబ్జెక్షన్స్ స్వీక రించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయించాలన్నారు. అర్హులందరూ ఓటరు తుది జాబితాలో ఉండాలని, ఎవరూ తప్పిపోరాదని తెలిపారు. ముఖ్యంగా ఫారం-7 ,ఫారం - 8 ల పరిశీలన పూర్తి చేసి ఆన్లైన్ పూర్తి కావాలని ఆమె సూచించారు. ఈఆర్వోలు డూప్లికేట్ ఓటర్ల పై దృష్టి సారించాలని, ఫారం ప్రాసెస్ ప్రధానమైనదని, ఎలాంటి పొరపాట్లు జరగకూడదని, ఎటువంటి ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేశారు. 25 సంవత్సరాలు పైబడిన వారు ఫారం 6 ద్వారా నమోదైనప్పుడు, గతంలో వారు ఓటరుగా నమోదయ్యారా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఫారం - 6 ఓటర్ నమోదు, ఫారం - 7 ద్వారా ఓటరుజాబితా నుండి తొలగింపు, ఫారం -8 ద్వారా మార్పులు, చేర్పులు జరగాలని, ఆయా ఫారాలు పరిష్కరించినవి సరి చూసుకోవాలని, తొలగించిన ఓటర్లకు సంబంధించి సరైన రుజువులు ఉండాలన్నారు.అన్నింటిని నిబంధనలు పాటిస్తూ చేయాలని సూచించారు. వంద సంవత్సరాలకు పైబడి వయస్సు గల వారి తాజా జాబితా తెప్పించుకో వాలన్నారు. ఈ ఆర్ ఓ లు ఆయా కార్యక్రమాలపై దృష్టి పెట్టి రోజు పర్యవేక్షించాలన్నారు. క్షేత్రస్థాయిలో బి ఎల్ ఓ లను ఆక్టివేట్ చేయాలన్నారు.బి ఎల్ ఓ లు,బి ఎల్ ఓ సూపర్వైజర్ల తో సమావేశాలు నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అన్ని వివరాలు అందించాలని తెలిపారు. ఓటర్ జాబితా నుండి తొలగించే వారి వివరాలను పునః పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నోటీసులు జారీ చేసి తొలగింపుకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటు నమోదు, ఓటు హక్కు వినియోగించుకోవడం పై స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఒక కుటుంబంలోని వ్యక్తులందరికీ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటు హక్కుఉండేలా చూడాలన్నారు. ఈనెల 20, 21 తేదీలలో జిల్లా లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహించడం జరుగుతుందని ఆయా పోలింగ్ కేంద్రాలలో బి ఎల్ ఓ లు అందుబాటులో ఉంటారని తెలిపారు.అట్టి విషయాన్ని విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,డి ఆర్ ఓ నగేష్, ఐదు నియోజక వర్గాల ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు, ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం ఆఫీస్ ముట్టడించిన ఫారెస్ట్ అధికారులు

- ఆఫీస్‌లోని పోడుదారుల అరెస్టుకు యత్నం
- అడ్డుకున్న సిపిఎం నాయకులు



**కారేపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్):** కారేపల్లి రేంజ్ పరిధిలో పోడు ప్లాంటేషన్ ధ్వంసం కేసులో పోరుదారులను అరెస్టుకు ఫారెస్ట్ అధికారులు, పోలీసులు బుధవారం సిపిఎం ఆఫీస్ ముట్టడించారు. సీపీఎం ఆఫీసు లో ఉన్న పోడుదారుల అరెస్టుకు ప్రయత్నించగా సిపిఎం నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులకు సిపిఎం నాయకులు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. చర్చల పేరుతో ఫారెస్ట్ ఆఫీస్ కి పిలిచి చర్చించిన అనంతరం సీపీఎం ఆఫీస్ పై దాడి చేయటం ఏమిటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్ర శ్రీకాంత్, భూక్యా వీరభద్రం లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడు సమస్య పై హైలెవెల్ కమిటీ రెండు రోజుల్లో వస్తుందని, అప్పటి వరకు పోడుదారుల పై ఎలాంటి చర్యలకు ఉపక్రమించోద్దని సీపీఎం నాయకులు చర్చలలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిద్ధార్థ రెడ్డిని కోరారు. అనంతరం పార్టీ ఆఫీసులో సమావేశం కాగా పోడుదారుల అరెస్టుకు సిపిఎం ఆఫీస్ పైకి వచ్చి హంగామా సృష్టించారు. సిపిఎం ఆఫీస్ పై ఫారెస్ట్ అధికారులు దాడులకు ప్రయత్నించి భయభ్రాంతులకు గురిచేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు ఆధ్వర్యంలో గిరిజన మహిళలు కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావుకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి చర్య తీసుకుంటానని ఎస్ఐ రామారావు తెలిపారు..

## ఎసిబికి చిక్కిన తహసిల్దార్



**నిర్మల్:** సాగు భూమిని పట్టా చేసేందుకు లంచం తీసుకుం టూ తహసీ ల్దార్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. నిర్మల్ జిల్లా కడెం మండ లంలోని కొత్త మద్దిపడగా గ్రామానికి చెందిన లశెట్టి రాజన్న అనే రైతుకు చెందిన వ్యవసాయ భూమి 35 గుంటలను పట్టా చేసేందుకు తహసీల్దార్ రాజేశ్వరిని కలివారు. పట్టా చేయాలంటే రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. దీంతో చేసేదేమి లేక బాధితడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు ఒప్పందంలో భాగంగా నాయబ్ తహసీల్దార్‌కు రూ.9 వేలు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తహసీల్దార్ రాజేశ్వరి ఆదేశం మేరకు తాను డబ్బులు తీసుకున్నట్టు నాయబ్ తహసీల్దార్ చిన్నయ్య తెలిపారు. అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అప్రెంటీస్ షిప్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**ఇల్లందు,జనవరి 10(నినాదం న్యూస్):** ఈనెల 18న హైదరాబాద్ లో బోర్డు ఆఫ్ అప్రెంటిస్ ట్రైనింగ్,చెన్నై ఆధ్వర్యంలో జరిగే అప్రెంటీస్ షిప్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ కోరారు. బుధవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..నిరుద్యోగ ఇంజి నీరింగ్, నాన్ ఇంజినీరింగ్,డిప్లొమా యువత కోసం అప్రెంటీస్ షిప్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.2019 నుండి 2023 సంవత్సరాలలో పాస్ ఆయిన అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు.ఒకేషనల్ అప్రెంటిస్ షిప్ మేళాలో తగిన అర్హతలు గల ఇల్లందు ఏరియాలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, ప్రాజెక్టు ప్రభావిత,పునరావాస గ్రామాల యువతి యువకులు ఈ నెల 18 న న్యూ మల్లేపల్లి లోని అన్వర్ ఉల్ ఉలుమ్ కాలేజీ,హైదరాబాద్ నందు నిర్వహించబడుతుందని తెలియజేశారు.అప్రెంటీస్ షిప్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు యూజర్ ఐడి,పాస్‌వర్డ్‌ని పొందడానికి తమ పేరును www.nats.education.gov.in వెబ్సైట్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.అదేవిదంగా అప్రెంటిస్ షిప్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు 4కాపీల ఎన్‌ఏటిఎస్ ఎన్రోల్మెంట్ ఫార్మ్ ను,ఒరిజినల్ విద్యార్హతల సర్టిఫికెట్స్ ను,4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు,4 సెట్ల బయో డేటా ఫార్మ్ లను తీసుకువెళ్ళాలని కోరారు.

సబ్మిషన్ కోసం ఎస్సిసిఎల్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవడానికి ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదన్నారు.అభ్యర్థులు ఎస్సిసిఎల్ పోర్టల్ నందు అప్లై చేసుకోవడానికి www.scclmines.com/apprenticeship తెలిపిన అడ్రస్ నందు లాగిన్ అయి అప్లై చేసుకోవాలన్నారు.ఈ అవకాశం ఈనెల 22 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఒక సంవత్సర శిక్షణ కాలంలో నిర్దేశించిన స్టైపెండ్,ఇంజినీరింగ్,నాన్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లకు ప్రతి నెల రూ.9 వేలు,డిప్లొమా హోల్డర్ లకు రూ.8 వేలు స్టైఫెండ్ అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



## కెప్టెన్ సమాధి వద్ద విశాల్ కన్నీరుమున్నీరు



కెప్టెన్ విజయకాంత్ మరణించిన సమయంలో తాను చెన్నైలో లేనని, నిజానికి ఆయన అంత్యక్రియలను దగ్గరుండి పూర్తి చేయాల్సిందని, కానీ ఏమీ చేయలేకపోయానని అందుకే ఆయన్ను క్షమించ మని కోరుతున్నట్టు హీరో విశాల్ చెప్పారు. విజయకాంత్ మృతి చెందిన సమయంలో విశాల్ అమెరి కాలో ఉన్నారు. దీంతో ఆయన అంత్యక్రియల్లో పాల్గొనలేక పోయారు. చెన్నైకి వచ్చిన ఆయన మంగళ వారం ఉదయం కోయంబేడులోని కెప్టెన్ సమాధికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆ తర్వాత ఆయన తన సొంత ఖర్చులతో 500 మందికి అన్నదానం చేశారు. విశాల్ వెంట హీరో ఆర్య కూడా ఉన్నారు. ఆ తర్వాత విశాల్ మాట్లాడుతూ... కేవలం సినిమా ప్రపంచంలోనే కాకుండా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి కెప్టెన్ విజయకాంత్. సాధారణంగా ఒక వ్యక్తి చనిపోయిన తర్వాత దేవుడిగా భావిస్తాం. కానీ, విజయకాంత్ జీవించివున్నపుడే దేవుడయ్యారు. ఆయన చనిపోయిన సమయంలో నేను నగరంలో లేను. అంత్యక్రియల్లో స్వయంగా పాల్గొని అన్ని పనులు చేసి ఉండాల్సింది. కానీ, ఏమీ చేయలేకపోయా. చివరి చూపునకు నోచుకోలేకపోయా. అందుకే నన్ను క్షమించమని వేడుకుంటున్నా. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినప్పటికీ మన మనస్సుల్లో మాత్రం చిరస్థాయిగా నిలిచి ఉంటారు. నడిగర్ సంఘం భవవానికి కెప్టెన్ పేరును పెట్టేందుకు ఏ ఒక్కరూ ఆక్షేపణ తెలపక పోవచ్చు. ఈ విషయంలో కచ్చితంగా భిన్నాభిప్రాయాలు ఉండవని భావిస్తున్నా. దీనిపై త్వరలోనే ఒక ప్రకటన వస్తుంది. అదే సమయంలో విజయకాంత్‌కు 'భారతరత్న' పురస్కారాన్ని ఇస్తారో లేదో తెలియదు.. కానీ భారతదేశంలోని ప్రతి ఒక్కరూ ఆయనకు నివాళి అర్పించారు' అని పేర్కొన్నారు.

## హిందీ నేర్చుకోవద్దని ఎవరూ అనలేదు

### మెర్రీ క్రిస్మస్ చిత్ర ప్రమోషన్‌లో విజయ్ సేతుపతి




రాష్ట్రంలో హిందీని నేర్చుకోవద్దని ఎవరూ చెప్ప లేదని, బలవంతంగా రుద్దవద్దని మాత్రమే అంటున్నారని నటుడు 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి అన్నారు. ఆయన హీరోగా నటించిన 'మెర్రీ క్రిస్మస్' చిత్రం ప్రమోషన్‌లో భాగంగా చెన్నైలో జరిగిన కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన హిందీ లాంగ్వేజ్‌పై జరుగుతున్న కాంట్రవర్సీపై మాట్లాడారు. నాకు కొంతమేర మాత్రమే హిందీలో మాట్లాడటం తెలుసు. ఐదు హిందీ చిత్రాల్లో నటించా. తమిళనాడులో హిందీని నేర్చుకో వద్దని ఎవరూ చెప్పడం లేదు. బలవంతంగా రుద్దవద్దని మాత్రమే చెబుతున్నారు. ఇక్కడ అనేక మంది హిందీని అభ్యసి స్తున్నారు. వీరిపై ఎవరి ఒత్తిడి లేదు. ఈ విషయం గురించి మంత్రి పళనివేల్ త్యాగరాజన్ గతంలో వివరించారు. ఇక్కడ ఈ ప్రశ్న అసందర్భం. ఓటీటీలు అందుబాటులోకి వచ్చిన తర్వాత భాషా సరిహద్దులను అభిమానులు చూడటం లేదు. నా కుమా రుడు సూర్య హీరోగా పరిచయమవుతూ నటిస్తున్న తొలి చిత్రం 'ఫీనిక్స్'. మా గురించి బయట చెప్పుకోవద్దని మేం నిర్ణయం తీసుకున్నాం. అందుకే నా కుమారుడి చిత్ర ప్రారంభోత్సవ పూజకు వెళ్లలేదని విజయ్ సేతుపతి పేర్కొన్నారు. విజయ్ సేతుపతి, బాలీవుడ్ బ్యూటీ కత్రినా కైఫ్ జంటగా నటించిన 'మెర్రీ క్రిస్మస్' చిత్రానికి శ్రీరామ్ రాఘవన్ దర్శకుడు. టీను ఆనంద్, సంజయ్‌కపూర్, వినయ్ పాథక్, ప్రతిమా ఖన్నన్, రాధికా ఆప్టే, అశ్విన్ ఖలేస్కర్ తదితరులు ఇతర పాత్రలను పోషించారు. రమేష్ తారణి, సంజయ్ రౌత్రే, జయ తారణి, కెవల్ గార్గ్ నిర్మాతలు. ఈనెల 12వ తేదీన సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తమిళం, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

## గుంటూరులో మహేశ్ బాబు ఎమోషనల్

మహేష్ బాబు , త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో వస్తున్న 'గుంటూరు కారం' ప్రీ రిలీజ్ వేడుక గుంటూరులో జరిన సందర్భంగా నటుడు మహేశ్ బాబు ఎమోషనల్ అయ్యారు. తన తండ్రి కృష్ణ ఉండివుంటే సినిమా మంచిచెడుతు చెప్పేవారని..ఇప్పుడు ఆయన లేనందున మీరే ఇక అంతా చూసుకోవాలని అంటూ అబిమానులను వేడుకున్నారు. ఈ వేడుకకు వేలాదిమంది మహేష్ బాబు అభిమానులు తరలివచ్చి ఈ వేడుకని జయప్రదం చేశారు. ఇదే వేడుకలో మహేష్ బాబు చాలా భావోద్వేగానికి కూడా గురయ్యారు. ఈ 'గుంటూరు కారం' సినిమా మొదలుపెట్టిన తరువాత మహేష్ బాబు తన తండ్రి అయిన సూపర్ స్టార్ కృష్ణ గారిని పోగొట్టుకున్నారు. అంతకు ముందు తల్లి ఇందిరాదేవిని కూడా పోగొట్టుకున్నారు. ఇలా తల్లిదండ్రులను ఒకే ఏడాది పోగొట్టుకొని వున్న బాధలో ఈ 'గుంటూరు కారం' సినిమా షూటింగ్ చేశారు.మధ్యలో కూడా ఎన్నో అవాంతరాలు, ఈ సినిమా గురించి ఎన్నో వార్తలు వచ్చినా సినిమా షూటింగ్ మాత్రం ఆగకుండా, జనవరి 12న విడుదల చేస్తున్నాం అని ఆ తేదీకే అనుకొని నిరంతరం పని చేశారు. ముందు పూజ హెగ్డే అనుకున్నారు, ఆమె తప్పుకుంది, ఆమెకి బదులుగా శ్రీలీల వచ్చింది, సినిమాటోగ్రఫర్ మధ్యలో తప్పుకున్నాడు, వేరే అతను వచ్చాడు, అయినా సినిమా అనుకున్నట్టుగానే పూర్తి చేసి అనుకున్న తేదీకి విడుదల చేస్తున్నారు. 'గుంటూరు కారం' ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాదులో జరగాల్సి వుండింది, కానీ ఇక్కడ అనుమతి దొరకలేదు, ఏమి చెయ్యాలా అని అలోచించి గుంటూరు పట్టణంలో చేద్దామని అక్కడ అనుమతి తీసుకున్నారు. ఈ వేడుకకి వచ్చిన అభిమానుల సందోహాన్ని చూసి మహేష్ బాబు ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. 'నాన్నగారు ఉంటే అతని ఫోన్ కాల్ కోసం ఎదురు చూసేవాడిని. అతను సినిమా ఎలా వుంది కలెక్షన్స్ అన్నీ చెప్పేవారు, ఇప్పుడు నాన్నగారు లేరు, నాకు అమ్మయినా, నాన్నయినా అన్నీ మీరే! మీరే నాకు సినిమా ఎలా వుందో చెప్పాలి,' అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

## మహేశ్‌తో సినిమా మాజగా ఉంటుంది

### ప్రీరిలీజ్ ఈవెంట్లోఓ త్రివిక్రమ్ శ్రీనివాస్




సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ముచ్చటగా మూడోసారి తెరకెక్కిన చిత్రం 'గుంటూరు కారం' పై భారీగా అంచనాలున్నాయి. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ(చినబాబు) ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. భారీ అంచనాల నడుమ సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మంగళ వారం సాయంత్రం గుంటూరులోని నంబూరు క్రాస్ రోడ్స్‌లో అభిమానుల కోలాహలం నడుమ ప్రీ రిలీజ్ వేడుకను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక నిమిత్తం గుంటూరు రావడానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి ఈ సినిమా పేరు 'గుంటూరు కారం'. రమణగాడు మీ వాడు, మనందరి వాడు. అందుకని మీ అందరి మధ్యలో ఈ ఫంక్షన్ చేయాలని అనుకున్నాం. చాలారోజుల షూటింగ్ తర్వాత విపరీతంగా అలిసిపోయి కూడా మీ అందరినీ కలవడం కోసం గుంటూరుకి వచ్చారు. రెండో కారణం.. సూపర్ స్టార్ కృష్ణ గారు తెలుగు సినిమాలో విడదీయలేని ఒక అంతర్భాగం. అలాంటి ఒక గొప్ప మహానటుడు, ఒక గొప్ప మనిషితో నేను సినిమా చేయలేదు కానీ, ఆయన నటించిన ఒక సినిమాకి పోసానిగారి దగ్గర అసిస్టెంట్ రైటర్‌గా పనిచేశాను. ఆయనతో డైరెక్ట్‌గా పరిచయం కలిగినటువంటి సందర్భం అదొక్కటి మాత్రమే. ఆ తర్వాత నేను 'అతడు, ఖలేజా' సినిమాలు తీసినప్పుడు ఆయనతో మాట్లాడటం, ఆయనతో గడిపిన ప్రతిక్షణం కూడా నాకు చాలా చాలా అపూర్వమైనది, అమూల్యమైనది. అంత గొప్ప మనిషికి పుట్టినటువంటి మహేష్‌గారు ఇంకెంత అదృష్టవంతుడు అని అప్పుడప్పుడు అనిపిస్తూ ఉంటుంది. ఒక్క సినిమాకి వందశాతం పని చేయాలంటే.. రెండొందల శాతం పనిచేసే హీరో ఎవరైనా ఉన్నారా అంటే అది మహేష్ గారు. ఇది చెప్పడంలో మాత్రం తెలుగు ఇండస్ట్రీలో ఎవ్వరూ కూడా వెనక్కి తిరిగి చూడరు. నేను 'అతడు' సినిమాకి పని చేసినప్పుడు ఎలా ఉన్నారో, 'ఖలేజా'కి పని చేసినప్పుడు ఎలా ఉన్నారో ఈరోజు కూడా ఆయన అలాగే ఉన్నారు. పాతిక సంవత్సరాలైంది అంటున్నారు కానీ, నాకు మాత్రం నిన్న మొన్న పరిచయమైన హీరోలాగే కనిపిస్తున్నారు. చూడటానికి అంత యంగ్‌గా ఉన్నారు. మనసులోనూ అంతే యంగ్‌గా ఉన్నారు. పర్ఫామెన్స్‌లో కూడా అంతే నూతనంగా, అంతే యవ్వనంగానే ఉన్నారు. ఆయనకు మరిన్ని వసంతాలు ఉండాలని, కృష్ణగారి తరపున మీరందరూ ఆయన వెనక ఉండాలని, ఆయన్ని ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జనవరి 12న థియేటర్లలో కలుద్దాం. సంక్రాంతిని చాలా గొప్పగా జరుపుకుందాం. ఆనందంగా జరుపుకుందాం. రమణగాడితో కలిసి జరుపుకుందాం..'అని అన్నారు.

**సినిమా నినాదం**

## హాయ్ నాన్నా సినిమా చూసిన జాన్వీ

### మృణాల్ ఠాకూర్ నటనకు ఫిదా



దేవర'తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ తాజాగా.. తన ఇన్‌స్టా వేదికగా 'హాయ్ నాన్న' సిని మాపై స్పందించింది. రీసెంట్‌గా 'హాయ్ నాన్న' చిత్రం ఓటీటీలో విడుదల కాగా,ఈ సినిమాని చూసిన జాన్వీ కపూర్.. ఇన్‌స్టా వేదికగా సినిమాపై పొగడ్తల వర్షం కురిపించింది. మరీ ముఖ్యంగా మృణాల్ ఠాకూర్ నటనకు ప్రేమలో పడిపోయానంటూ ఆమె చెప్పుకొచ్చింది. అలాగే దర్శకుడు, చిత్ర హీరో నేచురల్ స్టార్ నాని గురించి కూడా ఆమె గొప్పగా చెప్పు కొచ్చింది. నాని, మృణాల్ ఠాకూర్ ఉన్న పోస్టర్ షేర్ చేసిన జాన్వీ కపూర్.. మృణాల్ నీ నటనకు ప్రేమలో పడిపోయా. మొదటి ప్రయత్నంలోనే మనుసుని హత్తుకునే చిత్రాన్ని రూపొందించిన శౌర్యువ్‌కు కృతజ్ఞతలు. నాని.. ఎప్పటిలాగే చాలా గొప్పగా నటించారని, తన ఇన్‌స్టా స్టోరీస్‌లో చెప్పుకొచ్చింది. జాన్వీ కపూర్ చేసిన ఈ పోస్ట్‌పై చిత్ర నిర్మాణ సంస్థ వైరా ఎంటర్‌టైన్‌మెంట్ స్పందిస్తూ... 'మీ ప్రశంసలు మాకెంతో విలువైనవి' అని సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం జాన్వీ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవు తోంది. నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న' మ్యాజికల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయమయ్యారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించగా, బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించింది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. డిసెంబర్ 7న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించింది. రీసెంట్‌గానే ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో విడుదలై.. అక్కడ కూడా మంచి ఆదరణను చూరగొంటోంది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741